తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org


RNI NO.TELTEL / 2013 /50370

శుక్రవారం 02.01.2026 | సంపుటి :12 సంచిక : 164 | పేజీలు :12 వెల : రూ. 4/-

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698




## ఫ్యూచర్ సిటీతో మరో కొత్త జిల్లాకు ఛాన్స్

- గ్రేటర్ పరిధిలో జిల్లాల విభజన
- కసరత్తు చేస్తోన్న ప్రభుత్వం

హైదరాబాద్,జనవరి1(జనంసాక్షి): హైదరాబాద్ మహానగర పాలక సంస్థను పునర్విభజించిన తరహాలోనే గ్రేటర్ పరిధిలో జిల్లాలను మార్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్, పునర్విభజించిన హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల హద్దులు.. జిల్లాల సరిహద్దులు ఒకే విధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా కొన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. దీనిని బట్టి మరో కొత్త జిల్లా ఏర్పడే అవకాశం ఉంది. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధికి సమానంగా ఒక కొత్త జిల్లాను ఏర్పాటు చేయనున్నారని తెలిసింది. వీటికి సంబంధించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ కొద్ది రోజుల్లో విడుదల చేయనున్నట్టు సమాచారం. గ్రేటర్ పరిధిలో కొద్దిరోజుల క్రితం వరకు 3 పోలీస్ కమిషనరేట్లు, మూడు జిల్లాలున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధి నాలుగు పోలీస్ కమిషనరేట్లుగా మారిన నేపథ్యంలో మూడు జిల్లాల పరిధిని కూడా మార్చాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించినట్టు తెలిసింది. హైదరాబాద్,

మిగతా 2లో..

# మనుగడ కోసం ఆరాటం..

## బీఆర్ఎస్ జలజగడ పోరాటం



జలవివాదం ద్వారా లబ్ధిపొందేందుకు కేసీఆర్ యత్నం

కృష్ణాజలాలల్లో తెలంగాణకు299 టీఎంసీల చాలని సంతకం చేసి రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారు

- పాలమూరు-రంగారెడ్డి డీపీఆర్ ఏడేళ్ల వరకు సమర్పించలేదు..
- బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ తీర్పు రాకుండా వాయిదా వేయించారు
- గతంలో నీళ్ల విషయంలో ఎన్నో పొరపాట్లు జరిగాయి

- బీఆర్ఎస్ మనుగడ కష్టమని ఆయన గుర్తించారు..
- పాలమూరు ప్రాజెక్టును జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడంలో భారీ స్కామ్
- ప్రధానంగా నీళ్ల హక్కుల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగింది
- నదీ పరివాహకం ప్రకారం చూస్తే కృష్ణా జలాల్లో తెలంగాణకు 71శాతం రావాలి
- నీళ్లు - నిజాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): ఏపీ,తెలంగాణ రాష్ట్రాల మధ్య జలవివాదం సృష్టించి.. తద్వారా లబ్ధి పొందాలని భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. నీటి వాటాలపై చర్చ దృష్ట్యా ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు."ప్రధానంగా నీళ్ల హక్కుల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగింది. కృష్ణా, గోదావరి జలాలను సక్రమంగా వాడుకుంటే ఎంతో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచి ఉండేది. నీళ్ల కోసం ఉమ్మడి రాష్ట్రంలో పీజేఆర్ స్వంత ప్రభుత్వాన్ని నిలదీశారు. గతంలో నీళ్ల విషయంలో ఎన్నో పొరపాట్లు జరిగాయి. ఆ పొరపాట్లను

మిగతా 2లో..

'పాలమూరు - రంగారెడ్డి' పూర్తికి

### రూ.80 వేల కోట్లు అవసరం

ఇప్పటి వరకు రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్(జనంసాక్షి): పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయాలంటే రూ.80 వేల కోట్లు అవసరమని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టుపై రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినట్లు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చెప్పిందన్నారు. నీటి వాటాలపై

మిగతా 2లో..

జీ.ఓ 252పై త్వరలో జర్నలిస్టు సంఘాలతో

## సమావేశమవుతాం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్(జనంసాక్షి): జర్నలిస్టులను విభజించి పాలించాలానే ఆలోచనతో, అక్రెడిటేషన్స్ లో కోత పెడుతూ తీసుకు వచ్చిన జీ.ఓ 252 ను సవరించాలని సమా చార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గురువారం సచివాలయంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చిన నేతలతో మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే కొత్త జీ.ఓ పై అన్ని జర్నలిస్టు సంఘాల నేతలతో సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, పి.యోగనంద్, ఎ.రమణ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి యార నవీన్ కుమార్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్, చిన్నపత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిజిగిరి శ్రీనివాస్ సోమేశ్వర్ తదితరులు ఉన్నారు.



## నుమాయిష్ ప్రపంచ స్థాయికి ఎదగాలి

- అత్యంత సేఫ్ సిటీగా హైదరాబాద్
- ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ ప్రారంభ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు

11లో..

రూ.వెయ్యి కోట్ల

## కిక్కు

నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణలో భారీగా మద్యం అమ్మకాలు



2లో..

స్విట్జర్లాండ్ న్యూఇయర్ వేడుకల్లో

## అపశృతి



### బాణాసంచా పేలి 40 మంది మృతి

బెర్న్(జనంసాక్షి):స్విట్జర్లాండ్ న్యూఇయర్ వేడుకల్లో తీవ్ర విషాదం నెలకొంది. బాణాసంచా పేలి 40మంది మృతి చెందారు. మృతుల సంఖ్య అధికారికంగా ప్రకటించాల్సి ఉండగా..స్థానిక మీడియా కథనాల ప్రకారం.. 40 మంది మరణించారని, 100మంది గాయపడినట్లు తెలుస్తోంది.సియెర్రె క్రాన్స్ మోంటానాలోని స్కై రిసార్ట్‌లోని ఓ బార్‌లో బుధవారం అర్ధరాత్రి దాటాక ఈ ఘటన చోటు చేసుకుంది. న్యూఇయర్ వేడుకల కోసం భారీ సంఖ్యలో గుమిగూడిన సమయంలోనే ఘటన జరిగినట్లు నిర్ధారణ అయ్యింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. అర్ధరాత్రి 1.30గం. సమయంలో లె కాన్‌స్టెలేషన్ బార్‌లో భారీ శబ్ధంతో పేలుడు సంభవించింది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పేలుడు సమయంలో బార్‌లో వంద మంది ఉన్నారని అధికారులు అంటున్నారు. అయితే.. అంతకు మించే జనం గుమిగూడారని స్విస్ మీడియా సంస్థలు కథనాలు ఇస్తున్నాయి.

మిగతా 2లో..



జర్మనీలో అగ్నిప్రమాదం

## జనగామ జిల్లావాసి మృతి

భయంతో భవనంపై నుంచి దూకగా దుర్ఘటన





చిల్పూర్(జనంసాక్షి): జర్మనీలో తెలంగాణ విద్యార్థి మృతిచెందాడు. తెలంగాణలోని జనగామ జిల్లా చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన తోకల హృతిక్‌రెడ్డి.. ఉన్నత చదువుల కోసం జర్మనీ వెళ్లాడు. అక్కడ అతడు ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం జరిగింది. దీంతో భవనం నుంచి కిందికి దూకేయడంతో హృతిక్‌రెడ్డి తలకు తీవ్ర గాయమైంది. ఈ క్రమంలో పరిస్థితి విషమించి మృతిచెందినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

కొత్త సంవత్సరం రోజే

## అబద్దాలతో షురూ

హరీశ్, కేటీఆర్‌లపై ఎంపీ చామల మండిపాటు

హైదరాబాద్(జనంసాక్షి):నూతన సంవత్సరం తొలి రోజునే కేటీఆర్ గోబెల్స్ ప్రచారాన్ని మొదలు పెట్టారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఓవైపు హరీష్ రావు.. మరో వైపు కేటీఆర్ కలిసి కాంగ్రెస ప్రభుత్వం, ప్రజా పాలనపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీష్ రావు.. కృష్ణా, గోదావరి నదీ జలాలు, పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని.. కేటీఆర్ వచ్చి రైతులకు యూరియా సరఫరాపైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై వాస్తవాలు మాట్లాడాలని..

మిగతా 2లో..

అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్

## మేమూ ఇస్తాం

- బీఆర్ఎస్‌కు కూడా అవకాశం కల్పించాలి
- నదీ జలాలపై కనీస అవగాహన లేని ముఖ్యమంత్రి మాకు ఉపన్యాసాలు ఇస్తారా ?
- గెలుపోటములు తాత్కాలికమే..
- కేసీఆర్ మాత్రం ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతారు
- ఆ ప్రగతి సంతకాన్ని ఎవరూ తుడిచిపెట్టలేరు..
- క్యాలెండర్లు మారుతున్నాయే తప్ప.. రెండేళ్లలో తిరోగమనం వైపు రాష్ట్రం : కేటీఆర్




హైదరాబాద్,జనవరి1(జనంసాక్షి): నదీ జలాలపై కనీస అవగాహన లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు ఉపన్యాసాలు ఇస్తారా అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభలో ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలనుకుంటే బీఅర్ఎస్‌కు కూడా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సభలో సమాన హక్కులు ఇవ్వాలని, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. 'మేము మీ దగ్గర నుంచి ఏమి నేర్చుకోవాలి. చెక్‌డ్యాంలు ఎలా ఫెయిల్ చేయాలో నేర్పిస్తారా అన్నారు. మేడిగడ్డ ఎలా పేల్చామో చెబుతారా. సుంకిశాల ఎలా కూల్చామో చూపిస్తారా. వట్టెం పంప్ హౌస్ ఎలా ముంచామో వివరిస్తారా. కృష్ణా జలాలపై తెలంగాణ హక్కులన్నింటినీ కేఆర్ఎంబీకి ఎలా ధారాదత్తం చేశారో చెప్పబోతున్నారా. రెండు సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఎకరానికైనా అదనంగా నీళ్లు అందించిందా' అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క చెరువునూ బాగు చేయలేదని, ఒక్క కాలువనూ మరమ్మత్తు చేయలేదని విమర్శించారు.తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భారత రాష్ట్ర సమితి నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. అనంతరం కేటీఆర్

మిగతా 2లో..

త్వరలోనే వందేభారత్ స్లీపర్

## తొలికూత

- కోల్‌కతా- గువాహటిల మధ్య పరుగులు
- ప్రకటించిన రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ(జనంసాక్షి):సుదూర ప్రయాణాలు చేసే రైలు ప్రయాణికులకు శుభవార్త. త్వరలోనే వందేభారత్ స్లీపర్ రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. దీనికి సంబంధించి రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గురువారం కీలక ప్రకటన చేశారు. తొలి రైలు కోల్‌కతా- గువాహటిల మధ్య అందుబాటులోకి రానుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతులమీదుగా త్వరలో ప్రారంభం కానుందని చెప్పారు. పశ్చిమ బెంగాల్- అస్సాం మధ్య నడిచే ఈ రైల్లోని టికెట్ ధరలు.. విమాన టికెట్ ధరల కంటే తక్కువే ఉంటాయని చెప్పారు. ఈ మేరకు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

మిగతా 2లో..






రష్యా ఆక్రమిత ప్రాంతంలో

## డ్రోన్ దాడి..

### 24 మంది మృతి




కీవ్(జనంసాక్షి):కొత్త సంవత్సరం వేళ రష్యా ఆక్రమిత భూభాగంలో డ్రోన్ దాడి జరిగింది ఖేర్సన్ ప్రాంతంలోని ఖోర్లీ గ్రామంలో ఉన్న హోటల్, కేఫ్‌ను మూడు డ్రోన్లు తాకడంతో 24 మంది ప్రాణాలు కోల్పోయారు. 50 మందికి పైగా గాయపడ్డారు. ఈ వివరాలను రష్యా ప్రభుత్వ అధికారులు వెల్లడించారు. ఉక్రెయిన్ దాడికి పాల్పడిన సమయంలో అక్కడి ప్రజలు న్యూఇయర్ వేడుకల్లో నిమగ్నమై ఉన్నారని చెప్పారు. "బుధవారం రాత్రి సమయంలో శత్రుదేశం ప్రయోగించిన మూడు డ్రోన్లు కేఫ్, హోటల్‌ను తాకాయి. అలాగే పలు ప్రాంతాల్లో ఉక్రెయిన్ ప్రయోగించిన డ్రోన్లను గగనతల రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నాయి. ఈ ఘటనలతో భద్రతాకారణాల దృష్ట్యా విమానాశ్రయాలను తాత్కాలిక మూసివేశాం" అని రష్యా అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉంటే.. తమ అధ్యక్షుడు పుతిన్ వ్యక్తిగత నివాసంపై ఆదివారం రాత్రి, సోమవారం తెల్లవారుజామున డ్రోన్లతో దాడికి ఉక్రెయిన్ ప్రయత్నించిందని రష్యా వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా ఘటన వెలుగుచూసింది.

మిగతా 2లో..

న్యూయార్క్ సిటీ మేయర్‌గా

## మామ్‌దానీ

ఖురాన్ చేతపట్టి ప్రమాణం చేసిన జోహ్రాన్



న్యూయార్క్(జనంసాక్షి):అమెరికాలోని న్యూయార్క్ సిటీ మేయర్‌గా జోహ్రాన్ మామ్‌దానీ బుధవారం రాత్రి ప్రమాణ స్వీకారం చేశారు. చరిత్రాత్మకమైన మన్‌హట్టన్ సబ్‌వే స్టేషన్ వద్ద ప్రమాణ స్వీకారం చేశారు. ఖురాన్ గ్రంథంపై చేయి వేసి ఆయన ప్రమాణం చేశారు. మేయర్‌గా ప్రమాణ స్వీకారం చేపట్టడాన్ని గౌరవంగా, జీవితకాల అవకాశంగా భావిస్తున్నట్లు మామ్‌దానీ తెలిపారు. న్యూయార్క్ అటార్నీ జనరల్ లెటిటా జేమ్స్ ప్రమాణం చేయించారు. న్యూయార్క్ సిటీకి తొలి ముస్లిం మేయర్‌గా మామ్‌దానీ నిలిచారు. ఓల్డ్ సిటీ హాల్ సబ్‌వే స్టేషన్ వద్ద ప్రమాణస్వీకార కార్యక్రమం జరగడం గమనార్హం. భారతీయ మూలాలు ఉన్న మామ్‌దానీ ఆఫ్రికాలో జన్మించారు. న్యూయార్క్ సిటీకి మేయర్‌గా అతిపిన్న వయస్కుడిగా రికార్డు క్రియేట్ చేశారు. మామ్‌దానీ వయసు 34 ఏళ్లు. ఫ్రీ చైల్డ్‌కేర్, ఫ్రీ బస్సులు లాంటి ఎన్నికల హామీలు చేశారాయన.

మిగతా 2లో..

కొత్త శక్తి, సానుకూల మార్పులకు

## ప్రతీక

2026 అందరికీ అద్భుతమైన సంవత్సరం కావాలి

రాష్ట్రపతి, ప్రధాని ఆకాంక్ష



న్యూఢిల్లీ(జనంసాక్షి):పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ.. కొత్త ఆశలతో ప్రపంచం కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని మోదీ దేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 'నూతన సంవత్సరం సందర్భంగా దేశంలో, విదేశాల్లో ఉన్న భారతీయులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ నూతన సంవత్సరం కొత్త శక్తి, సానుకూల మార్పులకు ప్రతీక. ఆత్మపరిశీలనకు, కొత్త సంకల్పాలు తీసుకొనేందుకు మంచి అవకాశం. ఈ సందర్భంగా దేశాభివృద్ధి, సామాజిక సామరస్యం, పర్యావరణ పరిరక్షణపై మన నిబద్ధతను చాటుకుందాం. ఈ 2026 మనందరి జీవితాల్లో శాంతి, సంతోషం

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
02.01.2026

## నెలరోజుల పాటు రోడ్డు భద్రతా మాసోత్సవాలు

**పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి పొన్నం**

**యాదాద్రి భువనగిరి(జనంసాక్షి):**రాష్ట్రంలో నెల రోజుల పాటు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు- 2026 కొనసాగుతాయని రోడ్డు రవాణా శాక మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.యాదగిరి గుట్టలో నేటి నుంచి ప్రారంభం కానున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2026 పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రతి పౌరుడు రోడ్డు భద్రత మాసోత్సవ అవగాహన సదస్సులో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ సమన్వయంతో ప్రతి విద్యార్థి దగ్గర, వారి తల్లిదండ్రుల నుండి రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తామనే హామీ పత్రం తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పాఠశాల రోడ్ సేఫ్టీ క్లబ్‌లో చేరాలని సూచించారు. భవిష్యత్ అంతా రోడ్ సేఫ్టీ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ ప్రయత్నం జరుగుతుందని వివరించారు. నిన్న రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ అధికారులు విడుదల చేసిన నివేదికల్లో అనేక మరణాలు రోడ్డు ప్రమాదాల వల్లే జరుగుతున్నాయని, అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రవాణా శాఖ పక్షాన తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు , రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సందడిగా 'లోక్‌భవన్'

**గవర్నర్‌కు సిఎం, మంత్రుల శుభాకాంక్షలు**

**హైదరాబాద్(జనంసాక్షి):**న్యూ ఇయర్ సందర్భంగా లోక్‌భవన్‌లో వేడుకలు జరిగాయి. గవర్నర్ విష్ణుదేవ్ వర్మను పలువురు కలిసి అభినందనలు తెలిపారు. దీంతో లోక్‌భవన్ సందడిగా మారింది. సిఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు కలిసి పుష్పగుచ్ఛం అందించి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు ,హైకోర్టు చీఫ్ జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్ కు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని , ప్రజలకు న్యాయవ్యవస్థ, ప్రభుత్వ ద్వారా మరింత మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. పలువురు మంత్రులు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిసి విషెస్ చెప్పారు. మంత్రులు వివేక్ వెంకటస్వామి, సీతక్క, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ గవర్నర్ కు పుష్ప గుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా పలువురు కాంగ్రెస్, బీజేపీ నేతలు గవర్నర్ కు విషెస్ చెప్పారు.

## పాక్ జైళ్లలో భారతీయులు.. 257 మంది

**భారత జైళ్లల్లో 424 పాక్ జాతీయులు**



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**భారత్, పాకిస్థాన్‌లు తమ దేశాల్లోని అణుస్థావరాల జాబితాను పరస్పరం పంచుకున్నాయి. ఒకరి అణు కేంద్రాలపై మరొకరు దాడి చేయకూడదనే ఒప్పందంలో భాగంగా ఈమేరకు వివరాల మార్పిడి చేసుకున్నాయి. గత ఏడాది సైనిక ఘర్షణలతో ఇరుదేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా ప్రభావితమైనప్పటికీ.. ఈ ప్రక్రియ కొనసాగింది. అదేవిధంగా తమ కస్టడీలో ఉన్న పౌర ఖైదీలు, మత్స్యకారుల వివరాలూ పంచుకున్నాయి. ఈ విషయాన్ని భారత విదేశాంగశాఖ వెల్లడించింది."భారత్, పాకిస్థాన్‌లు తమ అణు స్థావరాల జాబితాలను పంచుకున్నాయి. దౌత్యమార్గాల ద్వారా ఇరుదేశాలు ఏకకాలంలో ఈ ప్రక్రియ పూర్తి చేశాయి. ఈ జాబితాను ఇలా ఇచ్చిపుచ్చుకోవడం ఇది వరుసగా 35వ సారి" అని విదేశాంగశాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. అణు స్థావరాల విషయంలో 1988 డిసెంబర్ 31న భారత్, పాక్‌లు సంబంధిత ఒప్పందంపై సంతకం చేశాయి. 1991 జనవరి 27న ఇది అమల్లోకి వచ్చింది. 1992 జనవరి 1 నుంచి ఏటా అణు సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకుంటున్నాయి. పౌర ఖైదీలు, మత్స్యకారుల జాబితాల ప్రకారం.. పాకిస్థాన్ చెరలో భారతీయులు, భారతీయులుగా పరిగణిస్తున్నవారు 257 మంది ఉన్నారు. వారిలో 58 మంది పౌర ఖైదీలు కాగా.. మిగతా 199 మంది మత్స్యకారులు. మన కస్టడీలో పాక్ జాతీయులు, పాక్ జాతీయులుగా పరిగణిస్తున్న వారు 424 మంది ఉన్నారు. అందులో 391 మంది పౌర ఖైదీలు కాగా.. 33 మంది జాలరులు. 2008లో చేసుకున్న ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం దౌత్య మార్గాల ద్వారా ఈ వివరాలను పంచుకున్నాయి.

## అది ఉక్రెయిన్ చేసిన దాడి కాదు

- పుతిన్‌కు షాకిచ్చిన అమెరికా..
- డ్రోన్ దాడి చేయలేదంటూ కథనం

వాషింగ్టన్(జనంసాక్షి):రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు అమెరికా షాకిచ్చింది. పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్ దాడికి యత్నించినట్లు రష్యా ఆరోపించిన సంగతి తెలిసిందే ఉక్రెయిన్ దాడికి యత్నించినట్లు ఎలాంటి ఆధారాలు లేవని యూఎస్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ వెల్లడించింది. ఈ మేరకు వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనాన్ని ప్రచురించింది. పుతిన్ వ్యక్తిగత నివాసం ఉన్న ప్రాంతంలోని సైనిక లక్ష్యాలపై దాడి చేయాలని ఉక్రెయిన్ యోచిస్తోందని, అవి ఆయన ఇంటికి అత్యంత సమీపంలో ఏమీ లేవని అమెరికా అధికారి వెల్లడించినట్లు ఆ కథనం పేర్కొంది.నోవ్‌గొరాడ్ ప్రాంతంలో పుతిన్ వ్యక్తిగత నివాసంపై ఆదివారం రాత్రి, సోమవారం తెల్లవారుజామున డ్రోన్లతో దాడికి ఉక్రెయిన్ ప్రయత్నించిందని రష్యా వెల్లడించింది (ఖీబీబబతిజీ). దీనిని ఉగ్రదాడిగా పేర్కొంది. ఉక్రెయిన్ ప్రయోగించిన డ్రోన్లను అన్నింటినీ నిర్వీర్యం చేశామని, నివాసానికి ఎటువంటి నష్టం కలగలేదని పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ మేరకు వీడియో దృశ్యాలను విడుదల చేసింది. అయితే ఈ వ్యాఖ్యలను ఉక్రెయిన్ ఖండించింది. ఇదంతా అవాస్తవమని పేర్కొన్న సంగతి తెలిసిందే. అయితే ఆ దాడిని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఖండించడం గమనార్హం. ఆ ఘటన గురించి పుతిన్ తనతో మాట్లాడినట్లు, ఇలాంటి ఘటనలను తాను ఉపేక్షించబోనని కూడా పేర్కొన్నారు.

## భారత్ సార్వభౌమాదికారాన్ని తక్కువ చేసే యత్నం

**చైనా తీరుపై మండిపడ్డ ఎంపి అసదుద్దీన్**

హైదరాబాద్,జనవరి1(జనంసాక్షి):భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలను తొలగించేందుకు తమ దేశం మధ్యవర్తిత్వం వహించిందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ పేర్కొనడాన్ని ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, లోక్‌సభ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఖండించారు. చైనా చేసిన ఆ వ్యాఖ్యలపై తన సోషల్ మీడియా పోస్టులో స్పందించారు. ఇండోపాక్ ఉద్రిక్తతలను తగ్గించినట్లు చైనా చెప్పడం అవమానకరమని, ఆ వ్యాఖ్యలకు కేంద్ర సర్కారు గట్టి బదులు ఇవ్వాలని అన్నారు. భారతీయ హుందాతనాన్ని, సార్వభౌమత్వాన్ని చైనా తక్కువ చేసి మాట్లాడడం సరికాదు అన్నారు. ఆపరేషన్ సింధూర్ వేళ ఇండోపాక్ మధ్య తీవ్ర సంక్షోభం నెలకొన్నదని, వాణిజ్య బెదిరింపులతో శాంతి నెలకొల్పినట్లు ట్రంప్ చెప్పారని, ఇప్పుడు చైనా మంత్రి కూడా ఇలాంటి ప్రకటన చేయడం భారత్‌ను కించపరచడమే అవుతుందని ఓవైసీ అన్నారు. చైనా వ్యాఖ్యలను భారత్ బలమైన రీతిలో వ్యతిరేకించాలన్నారు. భారత్, పాకిస్థాన్ దేశాలను ఒకే స్థాయిలో పెట్టి, దక్షిణాసియాలో మేటి దేశంగా మార్కులు కొట్టేసేందుకు చైనా ప్రయత్నిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. చైనా పర్యటనకు వెళ్లిన సమయంలో ప్రధాని మోదీ ఈ విషయాన్నే అంగీకరించారా అని నిలదీశారు. ఇండోపాక్ సమరాన్ని మధ్యవర్తిత్వం ద్వారా ఆపినట్లు చైనా చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు.

# మనుగడ కోసం ఆరాటం.. బీఆర్ఎస్ జలజగడ పోరాటం





సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నాం. ఉమ్మడి ఏపీకి కృష్ణా జలాల్లో 811 టీఎంసీలు కేటాయించారు. రాష్ట్రం విడిపోయినప్పుడు కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు అని చెప్పారు. తెలంగాణకు 299 టీఎంసీలు చాలని అంగీకరిస్తూ పదేళ్ల కాలానికి కేసీఆర్ సంతకం చేశారు. కేసీఆర్ పెట్టిన సంతకం ఏపీకి అడ్వాంటేజ్‌గా మారింది. అప్పుడు ఏపీకి 66శాతం, తెలంగాణకు 34 శాతం జలాలకు ఆయన అంగీకరించారు. తదుపరి బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ తీర్పు రాకుండా వాయిదా వేయిస్తున్నారు. నదీపరివాహకం ప్రకారం చూస్తే.. కృష్ణా జలాల్లో తెలంగాణకు 71శాతం రావాలి. నదీ పరివాహకం ప్రకారం జలాలు కావాలని వాదించాల్సి ఉండగా.. కేసీఆర్ అలా అడగలేదు. కృష్ణాలో 299 టీఎంసీలకు కేసీఆర్ అంగీకరించారని ఇవాళ కేఆర్ఎంబీ అంటోంది.

**బీఆర్ఎస్ మనుగడ కష్టమని కేసీఆర్ గుర్తించారు..**

అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో, ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పరాజయం పాలైంది. ఎన్నికల్లో వరుస ఓటములతో భారత రాష్ట్ర సమితి మనుగడ కష్టమవుతోందని కేసీఆర్ గుర్తించారు. మళ్లీ జలవివాదం రేపి, ఇరు రాష్ట్రాల మధ్య వైషమ్యాల సృష్టించి తన పార్టీని బ్రతికించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. దాంట్లో భాగంగా ఒక అబద్ధాల సంఘాన్ని ఏర్పాటుచేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని అపోహలు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. పార్టీని బతికించుకునేందుకు మళ్లీ నీళ్ల సెంటి మెంట్‌ను వాడుకుంటున్నారు. చంద్రబాబు పేరు చెప్పి తెలంగాణలో మళ్లీ పార్టీని బతికించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు" అని సీఎం విమర్శించారు.

**డీపీఆర్ ఏడేళ్ల వరకు సమర్పించలేదు..**

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కేసీఆర్ ఏడేళ్ల వరకు డీపీఆర్ సమర్పించలేదు. డీపీఆర్ రూపొందించకుండానే రూ.27వేల కోట్లు ఖర్చు చేశారు. డీపీఆర్ రూపొందించలేదు కాబట్టి.. పర్యావరణ అనుమతులు కూడా రాలేదు. అనుమతులు లేని ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని పాలమూరు రంగారెడ్డిపై కేసులు వేశారు. సుప్రీంకోర్టులో కేసులు వేయడంతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు సాగునీటి ప్రాజెక్టు కాదని అఫిడవిట్ వేశారు. తాగునీటి కోసం 7.15 టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్టు నిర్మిస్తున్నామని కోర్టుకు చెప్పారు. కమీషన్ల కోసం పంపులు, లిఫ్టుల కంపెనీలకు రూ.27వేల కోట్లు చెల్లింపులు చేశారు. ఎత్తిపోతల ప్రాజెక్టుల ద్వారా అయితేనే కమీషన్లు భారీగా వస్తాయని కేసీఆర్ కుట్ర చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జూరాల నుంచి నీటిని తీసుకునేలా రూపొందించారు. జూరాల నుంచి అయితేనే లిఫ్టులు ఎక్కువ పెట్టలేమని భావించిన కేసీఆర్ దాన్ని శ్రీశైలానికి మార్చారు. తల దగ్గర నుంచి నీరు తీసుకునేది వదిలేసి తోక దగ్గర నీళ్లు తీసుకునేలా డిజైన్ చేశారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి 0.25 టీఎంసీలు మాత్రమే తీసుకునే దుస్థితి ఏర్పడింది. ఏపీ ప్రభుత్వం మాత్రం రోజుకు 13 టీఎంసీలు తరలించేలా ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నది. ఏపీలో పనిచేసిన ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా నియమించుకున్నారని ఆరోపిస్తున్నారు. ఆయనకు తెలంగాణలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై పూర్తి అవగాహన ఉన్నది. కేసీఆర్‌కు ఆహ్వానంపలుకుతున్నా.. శాసనసభలో చర్చ చేద్దాం రండి. సభలో మంచి సంప్రదాయాన్ని నెలకొల్పుదాం" అని సీఎం అన్నారు.

## పాలమూరు - రంగారెడ్డి' పూర్తికి రూ.80 వేల కోట్లు అవసరం



అసెంబ్లీలో శుక్రవారం చర్చ జరగనున్న దృష్ట్యా 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఏపీ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు, ఇతరపథకాలపై ఉత్తమ్ వివరణ ఇచ్చారు. "పాలమూరు ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ. 80 వేల కోట్లకుపైగా కావాలి. రూ.80వేల కోట్ల ప్రాజెక్టుపై రూ.27వేల కోట్లు ఖర్చు చేస్తే 90 శాతం పూర్తయినట్టా? మేం వచ్చాక రూ.7 వేల కోట్లు ఖర్చు చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం తట్టెడు మట్టి తీయలేదని ప్రతిపక్షం దుష్ప్రచారం చేస్తోందన్నారు

## రూ.వెయ్యి కోట్ల కిక్కు

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో నూతన సంవత్సరం సందర్భంగా భారీగా మద్యం విక్రయాలు జరిగాయి. మూడు రోజుల్లో దాదాపు రూ.వెయ్యి కోట్లు విలువైన మద్యం విక్రయాలు జరిగినట్టు ఆబ్కారీ శాఖ అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. 2024 డిసెంబర్ నెల చివరి మూడు రోజుల్లో రూ.736 కోట్లు విలువైన మద్యం విక్రయాలు జరగ్గా.... 2025 డిసెంబర్ చివరి మూడు రోజుల్లో రూ.980 కోట్లకుపైగా విలువైన మద్యం అమ్మకాలు జరిగినట్లు ఆబ్కారీ శాఖ చెబుతోంది. నూతన మద్యం విధానంలో భాగంగా కొత్తగా లైసెన్స్‌లు పొందిన దుకాణదారులు డిసెంబర్ నుంచి మద్యం దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు.రాష్ట్రంలోని మొత్తం 3,620 మద్యం దుకాణాలు, దాదాపు 1,100 బార్‌లు, పబ్‌లు, క్లబ్‌లు కలిసి డిసెంబర్ నెలలో రూ.4,920 కోట్ల విలువైన మద్యాన్ని డిపోల నుంచి కొనుగోలు చేశారు. డిసెంబరు 25 నుంచి నిన్నటి వరకు మద్యం విక్రయాలు విలువ రూ.1,350 కోట్లకుపైగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. డిసెంబరు 29న రూ.280 కోట్లు, 30న రూ.380 కోట్లు, 31న రూ.315 కోట్లకుపైగా విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. ఈ మూడు రోజుల్లోనే దాదాపు రూ.1000 కోట్లు విలువైన మద్యం విక్రయాలు జరగడం గమనార్హం. మొత్తం 8.30 లక్షల కేసుల లిక్కర్, 7.78 లక్షల కేసుల బీరు అమ్మకాలు జరిగాయి.

## న్యూయార్క్ సిటీ మేయర్‌గా మామ్‌దానీ

ఉగాండా రాజధాని కంపాలాలో మామ్‌దానీ జన్మించారు. ఫిల్మ్‌మేకర్ మీరా నాయర్, మహమూబ్ మామ్‌దానీ దంపతులకు ఆయన పుట్టారు. జోహ్రాన్ ఏడేళ్ల వయసు ఉన్నప్పుడు కుటుంబం న్యూయార్క్‌కు వలస వెళ్లింది. 2018లో అమెరికా పౌరుడిగా ఆయనకు గుర్తింపు వచ్చింది. డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థుల తరపున రాజకీయ ప్రచారం నిర్వహించారు. జోహ్రాన్ భార్య రమా దువానీ.

## కొత్త శక్తి, సానుకూల మార్పులకు ప్రతీక

తీసుకురావాలని.. మరింత బలైమన, సుసంపన్నమైన భారత నిర్మాణానికి కొత్త శక్తిని నింపాలని ఆకాంక్షిస్తున్నా'అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. '2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈ ఏడాది అందరికీ శాంతి, ఆరోగ్యం, ఆనందం శ్రేయస్సు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నా. బలమైన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే మన సమష్టి సంకల్పాన్ని బలోపేతం చేయాలని కోరుకుంటున్నా' అని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు.'ఈ ఏడాది అందరికీ అద్భుతమైన సంవత్సరం కావాలని కోరుకుంటున్నాను. 2026లో మీ అన్ని ప్రయత్నాలు విజయవంతం కావాలని.. మంచి ఆరోగ్యం, శ్రేయస్సు ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నా. సమాజం శాంతి, ఆనందంతో ఉండాలని కోరుకుంటున్నా' -ప్రధాని మోదీ

## త్వరలోనే వందేభారత్ స్లీపర్ తొలికూత

- కోల్‌కతా- గువాహటిల మధ్య పరుగులు
- ప్రకటించిన రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్

రాబోయే 15-20 రోజుల్లో ఈ రైలు అందుబాటులోకి రానుందని అశ్విని వైష్ణవ్ చెప్పారు. జనవరి 18-19 తేదీల్లో ఈ ప్రారంభోత్సవం ఉండొచ్చని పేర్కొన్నారు. రైలు ప్రారంభోత్సవం గురించి ప్రధాని మోదీకి తెలియజేశామని చెప్పారు. రాబోయే 2-3 రోజుల్లో ప్రారంభోత్సవ తేదీ వివరాలను ప్రకటిస్తానని తెలిపారు. ప్రస్తుతం ఈ రెండు నగరాల మధ్య విమాన ప్రయాణానికి రూ.6 వేలు నుంచి 8 వేలు ఖర్చవుతోందని వైష్ణవ్ అన్నారు. వందేభారత్ స్లీపర్‌లో 3 ఏసీలో టికెట్ ధర (ఆహారంతో కలిపి) సుమారు రూ.2,300, 2ఏసీ ధర సుమారు రూ.3 వేలు, 1ఏసీ ధర సుమారు రూ.3,600 ఉండొచ్చని తెలిపారు. మధ్యతరగతిని దృష్టిలోపెట్టుకొని టికెట్ ధరలు నిర్ణయించినట్లు చెప్పారు. ఈ ఏడాదిలో అస్సాం, పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలు జరగనున్నాయి.మరోవైపు వందేభారత్ స్లీపర్ రైలు గంటకు 180 కి.మీ. గరిష్ఠ వేగాన్ని సాధించగలిగింది. రైల్వే భద్రత కమిషనర్ (సీఆర్ఎస్) సమక్షంలో కోటా (రాజస్థాన్) నుంచి నాగ్దా (మధ్యప్రదేశ్) మధ్య తుది పరీక్షలను నిర్వహించగా ఈ వేగాన్ని చేరుకుంది. గాజు గ్లాసుల్లో నీళ్లు నింపి ఒకదానిపై ఒకటిగా ఈ రైలింజిన్లో ఉంచినా.. గరిష్ఠ వేగాన్ని చేరుకున్నప్పుడు కూడా ఏమాత్రం తొణకకపోవడాన్ని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ఈ రైల్లో 16 పెట్టెలు ఉన్నాయి. వీటిలో ఆకర్షణీయమైన (ఏసీ) స్లీపర్ బెర్తులు, అధునాతన సస్పెన్షన్ వ్యవస్థ, ఆధునిక మరుగుదొడ్లు, నిప్పును గుర్తించే వ్యవస్థలు, సీసీటీవీ నిఘా వంటివి ఉంటాయి.

**వందేభారత్ స్లీపర్.. 180 కి.మీ.**

దేశీయంగా రూపొందించిన వందేభారత్ స్లీపర్ రైలు గంటకు 180 కి.మీ. గరిష్ఠ వేగాన్ని సాధించగలిగింది. రైల్వే భద్రత కమిషనర్ (సీఆర్ఎస్) సమక్షంలో దీనికి సంబంధించిన తుది పరీక్షలను బుధవారం నిర్వహించారు. కోటా (రాజస్థాన్) నుంచి నాగ్దా (మధ్యప్రదేశ్) మధ్య ఈ వేగాన్ని చేరుకోవడం ద్వారా మరో మైలురాయిని అధిగమించినట్లయిందని రైల్వే మంత్రిత్వశాఖ పేర్కొంది. గాజుగ్లాసుల్లో నీళ్లు నింపి ఒకదానిపై ఒకటిగా ఈ రైలింజిన్లో ఉంచినా.. గరిష్ఠ వేగాన్ని చేరుకున్నప్పుడు కూడా ఏమాత్రం తొణక్కపోవడాన్ని వీడియో తీశారు. దీనిని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. రైలు గమనంలో స్థిరత్వం, కుదుపులు, ప్రకంపనలు, బ్రేకుల పనితీరు, భద్రత ప్రమాణాలు వంటివన్నీ పరీక్షించారు. రైలు పనితీరు సంతృప్తికరంగా ఉందని, ప్రయోగపరీక్ష విజయవంతమైనట్లు సీఆర్ఎస్ ప్రకటించారని రైల్వేశాఖ తెలిపింది. రైల్లో 16 పెట్టెలు ఉన్నాయి. వీటిలో ఆకర్షణీయమైన (ఏసీ) స్లీపర్ బెర్తులు, అధునాతన సస్పెన్షన్ వ్యవస్థ, ఆధునిక మరుగుదొడ్లు, నిప్పును గుర్తించే వ్యవస్థలు, సీసీటీవీ నిఘా వంటివి ఉంటాయి. ప్రయాణికులు ఆత్రుతగా ఎదురుచూస్తున్న ఈ రైళ్లను ఎప్పటినుంచి ప్రవేశపెట్టబోయేదీ ప్రకటించలేదు. సీఆర్ఎస్ అనుమతితో దీనికి మార్గం సుగమం అయిందని మాత్రం రైల్వేశాఖ పేర్కొంది.

# ఫ్యూచర్ సిటీతో కొత్త జిల్లాకు ఛాన్స్

మల్కాజిగిరి జిల్లాల సరిహద్దులను మార్చేందుకు రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు వివరాలు సేకరిస్తున్నారని సమాచారం. హైదరాబాద్ జిల్లాలో మార్పులు.. చేర్పులు చోటుచేసుకోనున్నాయి. జిల్లాలో 16 మండలాలున్నాయి. ఇందులో తిరుమలగిరి, మారేడ్‌పల్లి మండలాలను మల్కాజిగిరి జిల్లాలోకి మార్చనున్నారు. అమీర్‌పేట మండలంలోని బేగంపేట ప్రాంతాన్ని కూడా మల్కాజిగిరి జిల్లాలో భాగం చేయనున్నారు. హైదరాబాద్ జిల్లాల సరిహద్దు మండలాలుగా బండ్లగూడ, బహదూర్‌పురలుండగా... ఇకపై రాజేంద్రనగర్, శంషాబాద్ మండలాలకు విస్తరించనుంది. ఈ మండలాల్లో జీహెచ్‌ఎంసీ పరిధి ఎంత వరకు ఉంటుందో.. అంతవరకు మాత్రమే హైదరాబాద్ జిల్లా పరిధిలోకి రానుంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రస్తుతం సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల పరిధిలో ఉంది. పునర్విభజన అనంతరం మల్కాజిగిరి కమిషనరేట్ పరిధి ఎంతవరకు ఉందో... జిల్లా అంతవరకు విస్తరించనుంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్, హయత్‌నగర్ మండలాలు విలీనం కానున్నాయి. మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఎల్బీనగర్(రంగారెడ్డి జిల్లా), కంటోన్మెంట్(హైదరాబాద్ జిల్లా) శాసనసభ నియోజకవర్గాలు మేడ్చల్ జిల్లా పరిధిలోకి రానున్నాయి. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఉండగా... అది జీహెచ్‌ఎంసీ పరిధి దాటి ఉండడంతో ఈ మండలంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. రంగారెడ్డి జిల్లా పరిధి విస్తృతంగా ఉండడం, జిల్లా పరిధిలో ఐటీ సంస్థలు, పరిశ్రమలు, గేటెడ్ కమ్యూనిటీలుండడంతో అర్బన్, రూరల్ జిల్లాలుగా విభజించనున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషరేట్ పరిధి మొత్తాన్ని అర్బన్ జిల్లాగా, ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిని రూరల్ జిల్లాగా విభజించనున్నారు. షాద్‌నగర్, శంషాబాద్ రూరల్ మండలం, చేవెళ్ల, ఆమనగల్లు, కేశంపేట, తలకొండపల్లి, మాడ్గుల, యాచారం, మంచాల, కందుకూరు, మహేశ్వరం మండలాలను రూరల్ జిల్లాగా ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది.

# అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ మేమూ ఇస్తాం

తెలంగాణ ప్రజలకు, భారతదేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ 2026 నూతన సంవత్సర సందర్భంగా భావోద్వేగభరిత ప్రసంగం చేశారు. క్యాలెండర్లు మారుతున్నాయే తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలతో ఓటేసిన ప్రజల జీవితాల్లో మాత్రం ఎలాంటి సానుకూల మార్పు రాలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రం అభివృద్ధి వైపు కాదు, తిరోగమనం వైపు ప్రయాణిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పరిస్థితులు, కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టకముందు ఉన్న దుస్థితి మళ్లీ రాష్ట్రానికి తిరిగి వస్తోందని కేటీఆర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా నేడు పండుగ వాతావరణంలో ఉన్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కోసం అవస్థలు పడుతున్నారని, చలి కాలంలో కూడా గంటల తరబడి, దినాల తరబడి లైన్లలో నిలబడాల్సిన దయనీయ పరిస్థితి కాంగ్రెస్ పాలనలో మళ్లీ వచ్చిందని విమర్శించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమాన్ని గుర్తు చేస్తూ, కేంద్రంతోనూ సమైక్యవాదులతోనూ 14 ఏళ్లు కేసీఆర్ నాయకత్వంలో సాగిన పోరాటాన్ని కేటీఆర్ స్మరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 ఏళ్ల పాటు కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం చరిత్రలో చెరగని ముద్రగా నిలిచిందని, ఆ ప్రగతి సంతకాన్ని ఎవరూ తుడిచిపెట్టలేరని స్పష్టం చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారని కేటీఆర్ కొనియాడారు.జెండాను చేతబట్టి నడిపించే నాయకుల కంటే, ఆ జెండాను భూమిలో నిటారుగా పాతి "ఇది నా జెండా"అని గర్వంగా చెప్పే కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని కేటీఆర్ పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ప్రతి పోరాటం వరకు లగచర్లలో గిరిజనులపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా, రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిన తీరుకు వ్యతిరేకంగా, రైతుబంధును రెండు సార్లు ఎగ్గొట్టిన అన్యాయంపై, 'ఆరు గ్యారంటీలు 420 హామీలు'పై ప్రజా తిరుగుబాటుకు నాయకత్వం వహించిన కార్యకర్తలను కేటీఆర్ అభినందించారు. మూసీ నది పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న దాష్టీకానికి వ్యతిరేకంగా గళమెత్తిన సోదరులను, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల ఆక్రమణకు నిరసనగా నిలిచిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అన్యాయానికి ఎదురు నిలుస్తున్న తెలంగాణ తమ్ముళ్లను, ఆడబిడ్డలను ఆయన ప్రత్యేకంగా స్మరించారు.2026వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ఈ శుభసందర్భంలో ఒకటే విషయం గుర్తుంచుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. గెలుపులు, ఓటములు శాశ్వతం కావని, అవి తాత్కాలికమని, అప్పుడప్పుడు ఎదురుదెబ్బలు తగులుతాయని, కానీ తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం, గులాబీ జెండా స్థానం మాత్రం శాశ్వతమని స్పష్టం చేశారు.ఇతర పార్టీలకు తెలంగాణ రాజకీయాలు ఒక ఆటలా ఉంటే, తెలంగాణ సాధించిన బీఆర్ఎస్‌కు రాజకీయాలు ప్రజల సంక్షేమానికి సంబంధించిన ధర్మమని, ఒక విధి అని కేటీఆర్ తెలిపారు. గెలుపు-ఓటములతో సంబంధం లేకుండా పార్టీ ప్రయాణం నిరంతరం కొనసాగాలని అన్నారు.ఈ ఏడాది ఒక వైపు పోరాటాన్ని కొనసాగిస్తూనే, మరో వైపు పటిష్టమైన సంస్థాగత నిర్మాణం కూడా అవసరమని కేటీఆర్ స్పష్టం చేశారు. పోరాటం, నిర్మాణం రెండింటినీ ఆధారంగా చేసుకుని ముందుకు సాగాలని, ధర్మం, న్యాయం, నిజాయితీ తమవైపే ఉన్నాయని, అందుకే విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.కేంద్రం, రాష్ట్రం కలిసి రెండు పార్టీలు ఒకటై బీఆర్ఎస్‌పై దాడి చేస్తున్న పరిస్థితి కనిపిస్తున్నప్పటికీ, ప్రజల ఆశీర్వాదం, దైవ ఆశీర్వాదం ఉన్నంతకాలం ఎవరూ ఏమీ చేయలేరని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు జరిగినా బీఆర్ఎస్‌ను అణచివేయడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. ఎవరికీ సాధ్యం కాదన్నారు. చివరగా 2028లో తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడటమే బీఆర్ఎస్ లక్ష్యమని, అదే తమ ధ్యేయమని స్పష్టం చేస్తూ, చిన్నచిన్న ఎదురుదెబ్బలను పెద్దగా పట్టించుకోకుండా జాగ్రత్తగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## కొత్త సంవత్సరం రోజే అబద్ధాలతో షురూ

తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజలు భూస్థాపితం చేశారన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అవయవదానం చేసి బీజేపీని 8 సీట్లలో గెలిపించి గుండు సున్నా తెచ్చుకుందని ఎద్దేవా చేశారు ఎంపీ చామల. రైతులకు యూరియా కోసం ధర్నాలు చేశామని.. కేంద్ర మంత్రి నడ్డాతో మాట్లాడి యూరియా తెప్పించామన్నారు ఎంపీ చామల. 2024-2025 సంవత్సరానికి వానాకాలం పంటకు 9.66 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను తెలంగాణ రాష్ట్రానికి తెప్పించామన్నారు. యాసంగికి 10.41 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను తీసుకువచ్చామని తెలిపారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఈ స్థాయిలో ఎప్పుడూ యూరియా తేలేదన్నారు. 2025-2026 వానాకాలం పంటకు 9.79 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా తెచ్చామని.. యూరియాను తీసుకురావడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా ఫెయిల్ కాలేదన్నారు ఎంపీ. లెక్కలు ప్రజలు తెలుసుకోలేరని కేటీఆర్ జనవరి 1వ తేదీ నుంచే అసత్య ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేటీఆర్ తప్పుడు సమాచారంతో, తప్పుడు మాటలతో తెలంగాణ ప్రజలను రెచ్చగొట్టొద్దన్నారు.

## రాజస్థాన్‌లో ఉగ్రకుట్ర భగ్నం

**జయపుర(జనంసాక్షి):**రాజస్థాన్‌లో ఉగ్రవాదులు భారీ ఉగ్రకుట్రకు పన్నాగం పన్నారు. పెద్ద స్థాయిలో బాంబు పేలుళ్లకు ప్లాన్ చేశారు. అయితే, పోలీసులు అప్రమత్తం అవ్వటంతో ఉగ్రకుట్ర భగ్నం అయింది. టోంకోలో ఓ మారుతీ కారులో తరలిస్తున్న 150 కేజీల అమ్మోనియం నైట్రేట్‌ను పోలీసులు సీజ్ చేశారు. నిందితులు ఎంతో తెలివిగా ఎవ్వరికీ అనుమానం రాకుండా ఉండేందుకు యూరియా బస్తాల్లో అమ్మోనియం నైట్రేట్‌ను తరలించడానికి ప్రయత్నించారు. అమ్మోనియం నైట్రేట్‌తో పాటు 200 దాకా ఎక్స్‌ఎ÷-లోజివ్ బ్యాటరీలు, 1100 మీటర్ల పొడువైన వైర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు అనుమానితులను అరెస్ట్ చేశారు. వారిని సురేంద్ర, సురేంద్ర మోచీగా గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

శుక్రవారం
2 జనవరి 2026
జనంసాక్షి
www.janamsakshi.org
JANAMSAKSHI DAILY





## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డీజీపీ

**హైదరాబాద్, జనవరి 1 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ, పోలీస్ విభాగంలోని సిబ్బందికి రాష్ట్ర డీజీపీ బి.శివధర్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 'గడిచిన 2025వ సంవత్సరంలో మాదకద్రవ్యాల రవాణాను కట్టడి చేయడంలో, సైబర్ క్రైమ్, ఇతర నేరాలను అరికట్టడంలో మనం విశేషమైన విజయం సాధించాం. అదే పట్టుదలతో 2026లోనూ మరింత పకడ్బందీ కార్యాచరణతో నేరరహిత సమాజం కోసం కృషి చేయాలి. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసులు ఎల్లప్పుడూ ముందుండాలి" అని ఆకాంక్షించారు. మాసబ్ ట్యాంక్ లోని పోలీస్ ఆఫీసర్స్ మెస్ లో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న డిజిపి బి. శివధర్ రెడ్డి ఉన్నతాధికారుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈగల్ , డైరెక్టర్ సందీప్ శాండిల్య, ఆర్.బి.వి.ఆర్.ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, టి.జి.సి.ఎస్.బి డైరెక్టర్ శిఖా గోయల్, శాంతి భద్రతల విభాగం అడిషనల్ డిజిపి మహేష్ ఎం. భగవత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్, ఫ్యూచర్ సిటీ సిపి సుధీర్ బాబు, మల్కాజ్ గిరి సిపి అవినాష్ మహంతి, సైబరాబాద్ సిపి ఎం. రమేష్ సహా పలువురు ఐపిఎస్ అధికారులు నూతన సంవత్సర వేడుకల్లో పాలుపంచుకున్నారు. అడిషనల్ డిజిపిలు సంజయ్ కుమార్ జైన్, అనిల్ కుమార్, చారుసిన్హా తో పాటు ఐజిపీలు చంద్రశేఖర్ రెడ్డి, రమేష్ నాయుడు తదితర సీనియర్ అధికారులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ ఆఫీసర్స్ మెస్ లో ఏర్పాటు చేసిన నూతన జిమ్ కు డిజిపి ప్రారంభోత్సవం చేశారు.

# రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యం

- విద్యార్థుల తల్లిదండ్రులు రోడ్డు నిబంధనలు తెలియపరచాలి
- జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్



ఖైరతాబాద్ (జనంసాక్షి) : రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నివారించి మరణాల రేటు తగ్గించడమే లక్ష్యంగా జనవరి 1 గురువారం నుండి 31 జనవరి వరకు జరిగే రోడ్డు భద్రతా మాసోత్సవాలను ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 26 వేల రోడ్డు ప్రమాదాలు ,8 వేల మరణాలు సంభవిస్తుండగా ప్రతి రోజు 22 మంది ప్రాణాలు కోల్పోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రారంభ కార్యక్రమంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా అధికారుల తలకు హెల్మెట్ తొడిగారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలు పోస్టర్ ను, వాహనాల స్టికర్ ను , విద్యార్థులకు రోడ్ సేఫ్టీ అవగాహన బుక్స్ రిలీజ్ చేశారు. రోడ్ సేఫ్టీ అవేర్నెస్ పై ఆటో లకు పోస్టర్ అతికించారు. విద్యార్థుల తో రోడ్ సేఫ్టీ పై ప్లకార్డులు పట్టుకొని అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అతి వేగం ,డ్రంక్ అండ్ డ్రైవ్,రాంగ్ రూట్ లో రావడం , మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని రవాణా శాఖ అధికారులు ప్రతి పాఠశాల వెళ్ళి రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నుండి ఒక్క ప్రాణాన్ని కాపాడిన జీవితం సార్థకమవుతుందన్నారు. ఈ సంవత్సరం సడక్ - సురక్ష జీవన్ సురక్షా నినాదంతో కార్యక్రమాన్ని 4 ఈ ద్వారా ముందుకు తీసుకుపోతున్నామని వెల్లడించారు. ఎడ్యుకేషన్, ఇంజినీరింగ్, ఎన్ఫోర్స్మెంట్, ఎమర్జెన్సీ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగే బాక్స్ స్పాట్స్ తొలగించి ప్రమాదాలను నివారించాలని అధికారులకు తెలిపారు. ఇది కేవలం రవాణా శాఖ,ఆర్టీసీ మాత్రమే కాకుండా ప్రతి జిల్లాలో జిల్లా కలెక్టర్, పోలీస్ అధికారులు, ఆర్ అండ్ బి,విద్యా శాఖ ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకొని నెల రోజుల కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు.రవాణా శాఖ అధికారులు ప్రతి పాఠశాలకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులతో రోడ్డు నిబంధనలు పాటిస్తామని హామీ పత్రం తీసుకోవాలనీ ఆదేశించారు. రాష్ట్రంలో వెయ్యి మంది రవాణా శాఖ అధికారులు ఉంటే కోటి 80 లక్షల వాహనాలు ఉన్నాయని ప్రతి ఒక్కరు స్వీయ నిర్వహణ పాటించాలని సూచించారు. నిబంధనలు పాటించని వాహనాలపై లైసెన్స్ సస్పెండ్ చేస్తున్నామని తెలిపారు. రవాణా శాఖ అధికారులు ట్రాఫిక్ చిల్డ్రన్ అవేర్నెస్ పార్క్ ఏర్పాటు పై నిరక్ష్యాన్ని వీడాలని హెచ్చరించారు.ఆర్టీసీ కళా భవన్ లో రోడ్ సేఫ్టీ మంత్ కార్యక్రమాన్ని ప్రారంభించి గత 30 సంవత్సరాలుగా డ్రైవింగ్ చేస్తున్న ఒక్క ప్రమాదం కూడా జరగని డ్రైవర్లను అభినందించి సత్కరించారు. ఆర్టీసీ లో 20 వేల మంది డ్రైవర్లు ,10 వేల బస్సులు ప్రతి రోజు 60 లక్షల మంది ప్రయాణికులు ,39 లక్షల కిలోమీటర్లు లైఫ్ లైన్ అని కొనియాడారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆర్టీసీ 2026 లో పాత బకాయిలు పోయి మరింత లాభాల్లోకి వచ్చేలా అందరం కృషి చేద్దామని వెల్లడించారు.ఆర్టీసీ ప్రమాదాలను జీరో కి తగ్గించడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి,ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, జెటిసి లు చంద్రశేఖర్ గౌడ్, రమేష్ , శివలింగయ్య, డీటీసీ లు , స్టేట్ ఆర్టీఏ మెంబర్ నవీన్ ,జిల్లా ఆర్టీఏ సురేష్ లాల్ పాల్గొన్నారు

## సౌత్ ఆఫ్రికాలో అనాథాశ్రమాన్ని సందర్శించిన గుర్రాల నాగరాజు కుటుంబం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** 2026 నూతన సంవత్సరాన్ని మానవతా విలువలతో ప్రారంభిస్తూ యూప్లిఫ్ట్ ఏ చైల్డ్ సౌతాఫ్రికా డైరెక్టర్ గుర్రాల నాగరాజు కుటుంబం సేవా కార్యక్రమంలో పాల్గొంది. ఈ సందర్భంగా వారు హోటల్ హోమ్స్ అనాథాశ్రమంను సందర్శించి, అక్కడి చిన్నారులకు అవసరమైన కిరాణా సరుకులు, ఆహార పదార్థాలు మరియు ఇతర నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సేవా కార్యక్రమంలో గుర్రాల నాగరాజు గారితో పాటు ఆయన భార్య, పిల్లలు, సన్నిహిత మిత్రులు పాల్గొని చిన్నారులతో సమయం గడిపారు. పిల్లల ముఖాల్లో చిరునవ్వులు తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగరాజు గారు మాట్లాడుతూ,"కొత్త సంవత్సరాన్ని సేవతో ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉంది. చిన్న సహాయం అయినా వారి జీవితాల్లో ఆశను నింపగలదు. సమాజానికి తిరిగి ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత," అని తెలిపారు.ప్రేమ, దయ, ఐక్యతతో నూతన సంవత్సరాన్ని స్వాగతించిన ఈ కార్యక్రమం స్థానికంగా మంచి స్పందనను పొందింది. ఈ సేవా కార్యక్రమం మరెందరికో ప్రేరణగా నిలుస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్ ప్రెస్ క్లబ్ నూతన డైరీ ఆవిష్కరణ



**హైదరాబాద్, జనవరి 1(జనంసాక్షి) :** హైదరాబాద్ ప్రెస్ క్లబ్ 2026 సంవత్సరానికి రూపొందించిన నూతన డైరీని ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. సచివాలయంలోని ఆయన కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, వారి సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తుందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా చెప్పారు. జర్నలిస్టులను అన్ని విధాల ఆదుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎస్. విజయకుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల, ఉపాధ్యక్షులు ఏ .రాజేష్, అరుణ అత్తలూరి, జాయింట్ సెక్రెటరీలు చిలుకూరి హరిప్రసాద్, వర్దేల్లిబాపూరావు, ఈసీ సభ్యులు ఎన్ .ఉమాదేవి, మర్యాద రమాదేవి, రాజేశ్వరి కళ్యాణం, శంకర్ సిగ, ముత్యాల సత్తిబాబు, నాగరాజు వనం, ఎన్. శ్రీనివాసరెడ్డి ,అశోక్ దయ్యాల, అమిత్ బట్టు సహా హైదరాబాద్ ప్రెస్ క్లబ్ పూర్వ ప్రధాన కార్యదర్శి ఆర్. రవి కాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఇదే సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రెస్ క్లబ్ పక్షాన ఒక వినతి పత్రాన్ని పాలకమండలి సమర్పించింది. ముఖ్యమంత్రి దీనిపై సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు విజయ కుమార్ రెడ్డి, రమేష్ వరికుప్పల మొక్కను అందజేసి శాలువాతో ఈ సందర్భంగా సత్కరించారు.

## అర్ధరాత్రి నుంచి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

### కమిషనరేట్ పరిధిలో 1198 మందిపై కేసు

**హైదరాబాద్, జనవరి 1 (జనంసాక్షి) :** న్యూఇయర్ వేడుకలు నగరంలో అంబరాన్నాంటాయి. చిన్నా ,పెద్ద అనే తాడాలేకుండా పటాకులు కాల్చి, స్వీట్లు పంచి 2026 సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. ఆట, పాటలతో హోరెత్తించారు. ఇళ్లు, కాలనీ అంతాటా సందడి చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా నగరంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా చేపట్టారు. బుధవారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు తనిఖీలు చేపట్టారు. కాగా, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 1198 మందిపై కేసు నమోదు చేశారు.నిరంతర నిఘా, క్షేత్రస్థాయి సమన్వయంతో అమలు చేసిన భద్రతా చర్యల ఫలితంగా నూతన సవత్సర వేడుకలు సజావుగా సాగాయి.

## బర్సదేవ సహా 15 మంది నాయకులను కోర్టులో హాజరుపరచాలి

- తెలంగాణ పౌరహక్కుల సంఘం డిమాండ్

**హైదరాబాద్ (జనంసాక్షి) :** పోలీసులు అరెస్ట్ చేసిన మావోయిస్ట్ పార్టీ నాయకులు బర్సా దేవా, 15 మంది నాయకులను వెంటనే కోర్టులో హాజరు పర్చాలని తెలంగాణ పౌర హక్కుల సంఘం డిమాండ్ చేసింది.అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, నారాయణరావు మాట్లాడుతూ 'కేంద్రప్రభుత్వం 1 జనవరి నుండి2024 కగార్ ఆపరేషన్ పేరుతో ఇప్పటి వరకు 90 ఎన్కౌంటర్ల పేరున 800 మంది పైన మావోయిస్ట్ పార్టీ నాయకులను ఆదివాసీలను ఏకపక్షంగా అత్యంత క్రూరంగా హత్యాకాండ చేయించింది..ఇవన్నీ రాజ్యాంగం లోని ఆర్టికల్ జీవించే హక్కును హరించివేసేదే.ఒక వైపు లొంగిపొండ ని చెపుతూ లేదా మరణానికి సిద్దంకండని అని కేంద్ర ప్రభుత్వం వ్యవరించడం అంతర్జాతీయ న్యాయసూత్రాలకు, రాజ్యాంగ ప్రజాస్వామిక పాలనకు విరుద్ధం. నవంబర్18,2025 న హిడ్మాను సజీవంగా పట్టుకొని ఎన్కౌంటర్ గా కట్టుకథ అల్లిన నేపథ్యం,25 డిసెంబర్2025,పాక హనుమంతు మావోయిస్ట్ కేంద్ర కమిటి సభ్యులు మరణాల పరరంపరకొనసాగుతుంది..మావోయిస్ట్‌బెటాలియన్-1 కమాండర్ బర్సా దేవా మరియు 15 మంది మావోయిస్టు పార్టీ నాయకులు రెండురోజుల క్రితం నుండి తెలంగాణ -ఛత్తీస్గఢ్ సరిహద్దులో త పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం,వారికి ఎలాంటి ప్రాణహాని తలపెట్టకుండా వెంటనే కోర్టులో హాజరు పర్చాలి' అని డిమాండ్ చేశారు.

## పలువురు పోలీస్ సిబ్బంది పదవీవిరమణ

### ఉద్యోగులను సత్కరించి అభినందించిన కమిషనర్

**హైదరాబాద్, జనవరి1 (జనంసాక్షి) :** గచ్చిబౌలి లోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో గురువారం జరిగిన పదవీ విరమణ చేసిన పోలీసు సిబ్బందిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ యం. రమేష్, జాయింట్ సీపీ డాక్టర్ గజరావు భూపాల్,పూలమాలవేసి శాలువతో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు తెలిపారు. అనంతరం పదవీ విరమణ చేసిన సిబ్బందికి పెన్షన్ పత్రాలను అందజేశారు. పదవీ విరమణ చేసిన వారిలో.. శంషాబాద్ జోన్ ఏడీసీపీ కె. పూర్ణ చందర్, మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్ కె సత్యా కుమార్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏఆర్ఎస్ఐ జి. వెంకటేశ్వర్లు ఉన్నారు. పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, సహచరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఆత్మీయ వేడుకలా మార్చారు. రెటైర్ అయిన సిబ్బంది డిపార్ట్‌మెంట్ తో తమ అమూల్యమైన అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పోలీస్ ఉద్యోగ నిర్వహణలో సుదీర్ఘకాలంగా అంకిత భావంతో పనిచేసి పదవీ విరమణ చేస్తున్న సిబ్బందికి అభినందనలు తెలిపారు. జీవితంలో ముఖ్యంగా ప్రతి మనిషి కృతజ్ఞతా భావం కలిగి ఉండాలన్నారు. పోలీసులు విధుల్లో తీరిక లేకుండా ఉన్నప్పటికీ, కుటుంబ బాధ్యతలను నిర్వర్తించే మహిళలను అభినందిస్తూ సీపీ భావోద్వేగానికి లోనయ్యారు. సమాజంలో ఆన్‌లైన్ బెట్టింగ్ పెద్ద వ్యసనంగా తయారయ్యిందన్నారు. బెట్టింగ్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. కొత్తగా వచ్చిన బిఎన్ఎస్- ఎస్ చట్టలపై పోలీస్ సిబ్బంది అవగాహన పెంచుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు బదిలీ లు జరిగినప్పుడు వారు కో-ఆపరేటివ్ సొసైటీలో జమ చేసుకున్న డబ్బు తీసుకోవడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని తమ దృష్టికి వచ్చిందన్నారు. త్వరలోనే సంబంధిత ఇతర కమిషనరేట్ కో-ఆపరేటివ్ సొసైటీలతో అవగాహనా ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకుని సమస్య పరిష్కరిస్తామన్నారు. అనంతరం జాయింట్ సీపీ డాక్టర్ గజరావు భూపాల్, ఐపిఎస్ మాట్లాడుతూ... మన నడవడిక ను బట్టే మన పిల్లలు అనుసరిస్తారన్నారు. ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ.. తమ అనుభవాన్ని సమాజ సేవకు వినియోగించాలని సూచించారు. రిటైర్ మెంట్ డబ్బును భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆచితూచి ఖర్చు చేయాలన్నారు. రిటైర్మెంట్ అనేది కేవలం ఉద్యోగానికే, కానీ పదవీ విరమణ చేసిన వారు సైతం పోలీస్ డెపార్ట్ మెంట్ కు అనుబంధంగా పని చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ డీసీపీ బి. రాజేశ్, ఎస్ బీ డిసిపి వైవీఎస్ సుధీంద్ర, విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం, అడ్మిన్ ఏడీసీపీ ఎండీ ఎఫ్. రెహ్మాన్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, ఎస్బీ ఏసీపీ ప్రకాష్, సీటీసీ ఏసీపీ గంగారం, సీఏఓ (అడ్మిన్) గీత, సీఏఓ (అకౌంట్స్) వెంకట్ రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమాకర్, సైబరాబాద్ పోలీస్ సహకార సంఘం ఇన్ చార్జ్ జి. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

### మెదక్ ఎంపి రఘునందన్ డిమాండ్



**సిద్దిపేట, జనవరి 1 (జనంసాక్షి) :** పెండింగ్‌లో ఉన్న సర్పంచుల బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. కొత్త సర్పంచులకు నిధులను కేటాయించాలని విన్నవించారు. గురువారం అక్బర్‌పేట, భూంపల్లి మండలంలోని బొప్పాపూర్‌లో ఎంపీ రఘునందన్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఓపెన్ జిమ్, బాలవికాస వాటర్ ఎ÷-లాంట్, సోలార్ స్ట్రీట్ లైట్లను సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్, పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడారు. మహాత్మాగాంధీ కళలు కన్నా గ్రామస్వరాజ్యం సాధించాలని పాలకవర్గానికి సూచించారు. తన పార్లమెంట్ పరిధిలో ఎప్పుడు, ఏ సమస్య వచ్చిన 24 గంటలు తాను అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. వ్యక్తిగత రీత్యా కూడా గ్రామపంచాయతీల ఏర్పాటుకు కృషి చేస్తానని మాటిచ్చారు. బొప్పాపూర్ గ్రామ పంచాయతీ, ఐకేపీ సెంటర్లో లైట్లు, రోడ్ల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటిపై సోలార్‌ను ఏర్పాటు చేసుకుని కరెంట్ ఆదా చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు ఎంపీ రఘునందన్ రావు. మూడున్నరేళ్లలో సోలార్ నుంచి కరెంట్ తయారీ చేసేలా చూడాలని నిర్దేశిరచారు. ఎనగుర్తి నుంచి శిలాజీ నగర్ వరకు డబుల్ రోడ్డు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద 'మన ఊరు - మన బడి' నిధుల్లేవని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో సర్పంచులు పనిచేసిన బిల్లులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలు చేసే ప్రతి పథకాన్ని ఇక్కడ కూడా అమలు చేసేలా పాలకవర్గం చర్యలు తీసుకోవాలని ఎంపీ రఘునందన్ రావు సూచించారు.

# డిజిపి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు




**హైదరాబాద్, జనవరి 1 (జనంసాక్షి) :** డిజిపి కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలు టీఎన్జీవోస్ యూనియన్ , డిజిపి ఆఫీస్ యూనిట్ కార్యవర్గం ఆధ్వర్యంలో గురువారం నాడు ఆసక్తికరంగా జరిగాయి. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ బి .శివధర్ రెడ్డి ఇతర ఉన్నత పోలీస్ అధికారులు పాల్గొన్న కార్యక్రమ ప్రారంభంలో డిజిపి కార్యాలయ మహిళా ఉద్యోగిని ఒకరు కవితను వినిపించడంతో డిజిపి ఆమె కవితకు పదివేల రూపాయల బహుమతి ప్రకటించారు. వెనువెంటనే మరొక ఉద్యోగి కవిత చదివేందుకు ముందుకు రావడం కార్యక్రమంలో నవ్వులు పూయించింది. అదేవిధంగా, యూనిఫామ్ ధరించిన పోలీసులను నాలుగో సింహంగా కొందరు వర్ణిస్తే వారికి వెన్నెముకగా మినిస్టీరియల్ సిబ్బంది సేవలందిస్తున్నారని డిజిపి కొనియాడారు. కానీ వ్యాఖ్యాతగా వ్యవహరించిన , మహిళా ఉద్యోగిని మినిస్టీరియల్ సిబ్బందిని డిజిపి నాలుగో సింహం గా ప్రశంసించారని పేర్కొనడంతో మరోసారి కార్యక్రమంలో నవ్వుల జల్లు కురిసింది.ఈ సందర్భంగా కార్యాలయ ఉద్యోగులను ఉద్దేశించి డిజిపి మాట్లాడుతూ.... డిజిపి ఆఫీస్‌లో ఆరున్నర సంవత్సరాల పాటు పర్సనల్, రోడ్ సేఫ్టీ, రైల్వేస్ తదితర విభాగాల్లో విధులు నిర్వహించడం వల్ల మినిస్టీరియల్ సిబ్బంది పనితీరుపై పూర్తి అవగాహన ఉందన్నారు.తెలంగాణ పోలీస్‌కు దేశంలోనే అగ్రభాగాన నిలబెట్టడంలో డిజిపి కార్యాలయ మినిస్టీరియల్ సిబ్బంది పాత్ర మరువలేనిదన్నారు.వారి పనితీరు ను గుర్తుచేసుకుంటూ....పోలీస్ సిబ్బంది అంటే యూనిఫామ్ తో కూడుకున్న గ్లామర్ ఉంటుందని వారికి వెన్నెముకగా మినిస్టీరియల్ సిబ్బంది కృషి ఉందని అభిప్రాయపడ్డారు. పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నప్పుడు ప్రమోషన్లు, ఫైల్ పరిశీలన, కోర్టు కేసుల వ్యవహారాలు, పరిపాలనా విధానాలను ఎంతో నిగ్రహంతో, ఓపికతో నిర్వహిస్తున్న మినిస్టీరియల్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఉద్యోగులలో 30 నుంచి 40 శాతం మహిళా సిబ్బంది సేవలు అందించడం అభినందనీయమని, అలాగే గత కొంతకాలంగా యువత చేరికతో పని సామర్థ్యం, ఫలితాలు మరింత మెరుగైన సమాచారం తనకు ఉందని తెలియజేశారు.నూతన సంవత్సరంలో మరింత ఉత్సాహంతో పనిచేసి ఇప్పటికే దేశంలో అగ్రభాగాన ఉన్న తెలంగాణ పోలీస్ శాఖకు మరింత పేరు తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని, తద్వారా రాష్ట్ర ప్రజల అభీష్టం మేరకు పోలీసు శాఖ పని చేయాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ ,డిజిపి కార్యాలయ యూనిట్ క్యాలెండర్ ను, డైరీ ని డిజిపి ఆవిష్కరించారు.శాంతి భద్రతల అడిషనల్ డిజిపి శ్రీ మహేష్ ఎం భగవత్, సిఐడి విభాగపు అడిషనల్ డిజిపి చారుసిన్హా, టీజీఎస్పి అడిషనల్ డిజిపి శ్రీ సంజయ్ కుమార్ జైన్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ ఎం రమేష్, ఐ జి పి రమేష్ నాయుడు , టీఎన్జీవోస్ యూనియన్ , డిజిపి ఆఫీస్ యూనిట్ అధ్యక్షులు ఆర్. ఉపేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి టి. శివరంజని, ఉపాధ్యక్షులు యండి .హాఫీజుద్దీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కే శివకుమార్ , పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు గోపిరెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, BUDAGAJANGAM ASHANNA, R/O H.NO.1-68, ERUPUMALLA GP(POST), BOMRASPET (MANDAL), VIKARABAD(DIST), TELANGANA(STATE), PIN:509338, CHENGED MY NAME AS FOR BANK ACCOUNT BOOK PASTHAM ASHANNA S/O LALAPPA.

## పెట్టుబడిదారి సమాజంలో కాలం కూడా

# లోబడి పనిచేస్తుంది!

కొత్త సంవత్సరం అనేది సహజ కాలచక్రంలో జరిగే ఒక సాధారణ మార్పు మాత్రమే కాదు. పెట్టుబడిదారి సమాజంలో అది ఒక ఆలోచనా సంఘటన. కాలాన్ని సంవత్సరాలుగా విభజించడం, ఆ మార్పును ఉత్సవంగా మలచడం సహజ ఆనందం వల్ల మాత్రమే జరగదు. దాని వెనుక వ్యవస్థాత్మక ప్రయోజనాలు పనిచేస్తాయి. పెట్టుబడిదారి వ్యవస్థలో కాలం తటస్థంగా ఉండదు. అది మూలధన అవసరాలకు లోబడి మలచబడుతుంది.

భౌతిక కాలం అందరికీ సమానమే. పగలు?రాత్రి, ఋతువులు, సంవత్సరాల మార్పు ఎవరికీ ప్రత్యేకంగా ఉండవు. కానీ సామాజిక కాలం మాత్రం సమానంగా ఉండదు. అది వర్గాల ఆధారంగా విభజితమై ఉంటుంది. పెట్టుబడిదారుడికి కాలం లాభాన్ని పెంచే సాధనంగా మారుతుంది. కార్మికుడికి అదే కాలం శ్రమగా మారి అతని జీవనాన్ని కుదించేది అవుతుంది. ఇదే కాలానికి ఉన్న వర్గ స్వభావం. పెట్టుబడిదారి సమాజంలో కాలం ఒక సామాజిక వనరు. ఆ వనరుపై నియంత్రణ ఎవరి చేతిలో ఉందన్నదే అసలు రాజకీయ ప్రశ్న. పని గంటలు మాత్రమే కాదు, విశ్రాంతి గంటలు కూడా మూలధనం చేత నియంత్రించబడతాయి. ఈ ప్రక్రియలో కాలం ఒక వస్తువుగా మారుతుంది. కాలం వస్తువీకరణే పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థకు ప్రాణం.




ఈ వాస్తవాన్ని తెలుగు సాహిత్యంలో తొలిసారిగా స్పష్టంగా గుర్తించి ప్రశ్నించిన కవి శ్రీశ్రీ. ఆయన కాలాన్ని రొమాంటిక్‌గా చూడలేదు. కాలాన్ని ఒక చరిత్రాత్మక ప్రక్రియగా చూశాడు. మారుతున్న ఉత్పత్తి విధానాల ప్రభావాన్ని, శ్రమ దోపిడీని, కార్మికుడి సంక్షోభాన్ని తన కవిత్వంలో నమోదు చేశాడు. అందుకే ఆయన కవిత్వం కేవలం సాహిత్య ప్రయోగం కాదు; అది ఒక సామాజిక చైతన్య ప్రకటన.

శ్రీశ్రీ తరువాత వచ్చిన విప్లవ కవులు ఈ కాల విశ్లేషణను మరింత రాజకీయంగా ముందుకు తీసుకెళ్లారు. గద్దర్ పాటల్లో కాలం ప్రతిఘటనగా మారింది. వరవరరావు కవితల్లో కాలం రాష్ట్ర హింసకు సాక్ష్యంగా నిలిచింది. చెరబండరాజు రచనల్లో కాలం ఒక నిరంతర ప్రశ్నగా మారింది. వీరందరి రచనల్లో ఒకే సందేశం స్పష్టంగా వినిపిస్తుంది?వ్యవస్థ మారకుండా కాలం మారినా ప్రయోజనం లేదు.

పెట్టుబడిదారి సమాజంలో కాలం ఎలా క్రమంగా మూలధనానికి లోబడి మారిందో అర్థం చేసుకోవడానికి ఇటీవలి దశాబ్దాల గణాంక ధోరణులను పరిశీలించాల్సి వస్తుంది. మార్క్సిస్టు రాజకీయ ఆర్థిక దృష్టిలో సంఖ్యలు కేవలం గణాంకాలు కావు; అవి వర్గ సంబంధాల ప్రతిబింబాలు.

1991 తరువాతి ఆర్థిక స్వేచ్ఛాకరణ దశలో ఉత్పత్తి పెరుగుదల శాతం పెరిగినప్పటికీ కార్మికుల వాస్తవ పని గంటలు తగ్గలేదు. 1990ల ప్రారంభంలో ఒక సగటు పట్టణ కార్మికుడు రోజుకు 8 గంటలు పని చేస్తే, 2010 నాటికి అది 9 నుంచి 10 గంటలకు పెరిగింది. ఇది 15 నుంచి 20 శాతం అదనపు శ్రమ. అదే కాలంలో వాస్తవ వేతనాల పెరుగుదల శాతం 5 నుంచి 7 శాతం మధ్యే నిలిచింది.

ఇదే సమయంలో సంస్థల లాభాల్లో సగటు పెరుగుదల 25 నుంచి 30 శాతం వరకు నమోదైంది. అంటే కాలం పెరిగింది కార్మికుడి కోసం కాదు; మూలధన సేకరణ కోసం. ఇది కాలం వర్గీకరణకు స్పష్టమైన ఉదాహరణ.

విశ్రాంతి కాలం విషయంలోనూ ఇదే ధోరణి కనిపిస్తుంది. 2000 నాటికి ఒక పట్టణ కార్మికుడికి వారానికి సగటు విశ్రాంతి సమయం 12 నుంచి 14 గంటలుగా ఉంటే, 2020 నాటికి అది 8 నుంచి 9 గంటలకు కుదించింది. ఇది సుమారు 30 శాతం తగ్గుదల. విశ్రాంతి కూడా పెట్టుబడిదారి సమాజంలో అనవసర ఖర్చుగా మారిందన్నదే దీని అర్థం.

నిరుద్యోగం విషయంలో కాలం పాత్ర మరింత స్పష్టంగా కనిపిస్తుంది. 2008 తరువాత, 2020 తరువాత వచ్చిన ఆర్థిక సంక్షోభ దశల్లో యువతలో నిరుద్యోగ శాతం వేగంగా పెరిగింది. కొన్ని దశల్లో ఇది 20 శాతం దాటింది. యువత కాలం వేచిచూడు కాలంగా మారింది. ఈ వేచిచూపు కాలం కూడా మూలధనానికి ఉపయోగపడుతుంది. ఎందుకంటే నిరుద్యోగ భయం పనిచేసే వారిపై అదనపు శ్రమ ఒత్తిడిని పెంచుతుంది.మార్క్సిస్టు దృష్టిలో ఇది సాపేక్ష అదనపు శ్రమ కాలం పెరుగుదల. పని గంటలు మాత్రమే కాదు?మనసు, ఆలోచన, భవిష్యత్తు కూడా మూలధన ఆధీనంలోకి వెళ్తాయి. కాలం కేవలం గడియారంలో కొలిచే అంశం కాదు; అది జీవన నాణ్యతను నిర్ణయించే రాజకీయ అంశం.కొత్త సంవత్సరం పేరుతో పెట్టుబడిదారి వ్యవస్థ వినియోగోత్సవాన్ని నిర్మిస్తుంది. కొనుగోలు చేయడాన్ని ఆనందంగా చూపిస్తుంది. వ్యక్తిగత విజయాలనే సమాజ విజయాలుగా ప్రచారం చేస్తుంది. కానీ కార్మికుడి జీవితం మారుతుందా? రైతు అప్పుల భారం తగ్గుతుందా? నిరుద్యోగ యువతకు ఉపాధి దొరుకుతుందా? ఈ ప్రశ్నలకు సమాధానం లేకపోతే కొత్త సంవత్సరం ఒక ఆలోచనా మాయగా మిగులుతుంది.

శ్రీశ్రీ చెప్పిన “మనుషులే మహోన్నతం” అన్న వాక్యం భావోద్వేగ నినాదం కాదు. అది మనిషిని కేంద్రంగా పెట్టిన భౌతిక దృష్టి. మనిషి పరిస్థితుల ఫలితం. పరిస్థితులు మారితేనే మనిషి మారతాడు. ఈ మార్పు సహజంగా రాదు; అది సంఘటిత పోరాటం ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది.

2.పెట్టుబడిదారి సమాజంలో కాలం మీద మూలధన ఆధిపత్యం పని గంటల వరకే పరిమితం కాదు. చదువు పూర్తయ్యే వయసు నుంచి ఉపాధిలో స్థిరపడే దశ వరకు యువత గడిపే కాలం అనిశ్చితితో నిండిపోయింది. 1990లలో యువత సగటున 22 నుంచి 24 ఏళ్లలో ఉపాధిలో ప్రవేశిస్తే, 2020 తరువాత అది 27 నుంచి 30 ఏళ్లకు చేరింది. ఈ మధ్యకాలం మొత్తం నిరీక్షణ కాలంగా మారింది.

గ్రామీణ రంగంలోనూ ఇదే పరిస్థితి. 2000 తరువాత వ్యవసాయ రంగంలో పని దినాలు తగ్గినా, ఆదాయ భద్రత మాత్రం పెరగలేదు. ఫలితంగా ఒక రైతు కుటుంబంలో వ్యక్తి సంవత్సరానికి 220 నుంచి 240 రోజులు పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది సుమారు 20 నుంచి 25 శాతం అదనపు శ్రమ.

మహిళల విషయంలో కాల దోపిడీ మరింత తీవ్రమైంది. ఉద్యోగం చేసే మహిళ రోజుకు 8 నుంచి 9 గంటలు బయట పని చేస్తూనే, ఇంటి పనులకు మరో 4 నుంచి 5 గంటలు వెచ్చిస్తోంది. అంటే రోజుకు 12 నుంచి 14 గంటల శ్రమ. ఈ అదనపు శ్రమకు ఎటువంటి ఆర్థిక విలువ ఇవ్వబడడం లేదు.సాంకేతిక అభివృద్ధి కాలాన్ని విముక్తం చేయాల్సిన చోట, అది కాల నియంత్రణను మరింత కఠినం చేసింది. పని వేగం పెరిగింది. లక్ష్యాలు పెరిగాయి. విశ్రాంతి తగ్గింది. ఫలితంగా కాలం మనిషికి కాదు?మనిషి కాలానికి లోబడే పరిస్థితి ఏర్పడింది.

అందుకే కొత్త సంవత్సరం అనేది శుభాకాంక్షల సందర్భం కాదు. అది లెక్క వేసే సందర్భం. మన జీవితంలో రోజుకు ఎన్ని గంటలు మనవి? ఎన్ని గంటలు మూలధనానికి పోతున్నాయి? మన కాలంపై మనకు ఎంత శాతం నియంత్రణ ఉంది? ఈ ప్రశ్నలకు సమాధానం మారనంత వరకు సంవత్సరాలు మారినా కాలం మారదు.

నిజమైన కొత్త సంవత్సరం ఉత్పత్తి సంబంధాల్లో మార్పుతో వస్తుంది. శ్రమకు గౌరవం వచ్చినప్పుడు వస్తుంది. కాలం మీద మూలధన ఆధిపత్యం కూలినప్పుడు వస్తుంది.

కాలపురుషుడి కొత్త సంతకం క్యాలెండర్ మీద కాదు.
సామాజిక నిర్మాణాల మీద పడాలి.
ఉత్పత్తి సంబంధాల మీద పడాలి.
మనిషి జీవన నాణ్యత మీద పడాలి.
లేకపోతే సంవత్సరాలు మారుతాయి.
సంఖ్యలు మారుతాయి.
కాని కాలం మాత్రం మూలధనానికే పని చేస్తూనే ఉంటుంది.ఇదే పెట్టుబడిదారి సమాజంలో కాలానికి ఉన్న అత్యంత స్పష్టమైన రాజకీయ సత్యం.



**డాక్టర్. లక్కిరెడ్డి ఆదిరెడ్డి**
**కాకతీయ విశ్వవిద్యాలయం**

## డా.గుంజి వెంకటరత్నం.. సరస్వతీ పుత్రుడు

# విజ్ఞాన ప్రతిభా సంపన్నుడు



అజో-విభొ-కందాళం ఫౌండేషన్ 1993వ సంవత్సరంలో ఆవిర్భవించింది. గత 32 సంవత్సరాలుగా ‘ప్రతిభా మూర్తి జీవితకాల సాధన’ సత్కారోత్సవాలను ఆంధ్రదేశలో వివిధ నగరాలలో నిర్వహిస్తుంది. సాహిత్య- కళ- సంస్కృతిక- సాంఘిక సేవ రంగాలలో ప్రతిఫలం కానీ, ప్రయోజనం కానీ ఆశించక స్వీయ ప్రజ్ఞా సమున్మేషంతో ఒక జీవితకాలం తమ సృజనాత్మక ప్రతిభను వెలార్చిన వారిని ‘ప్రతిభా మూర్తిగా’ సత్కరించడం ఈ పురస్కారం లక్ష్యం - ఆశయం. ఈ పురస్కార గ్రహీతకు ప్రశంసా పత్రము- జ్ఞాపిక - లక్ష రూపాయల నగదు అజో- విభొ- కందాళం సంస్థ అందజేస్తుంది. ఈ సంవత్సరం ‘ప్రతిభామూర్తి పురస్కార’ గ్రహీత గా డాక్టర్. గుంజి వెంకటరత్నం గారిని ఎంపిక చేసింది.

**డాక్టర్.గుంజి వెంకటరత్నం గారి గురించి చిరు పరిచయం:**

రత్నం గారు 16 -5 -1937 కలిచేడు (నెల్లూరు జిల్లాలో ) వెంకట లక్ష్మమ్మ ,వెంకటేశ్వర్లు గార్లకు జన్మించారు. ప్రాథమిక విద్య స్వగ్రామం లోనూ, హైస్కూల్ విద్య సైదాపురంలోనూ జరిగింది. నెల్లూరు వి.ఆర్. కళాశాలలో బి.ఏ. పూర్తి చేశారు. 1965లో వరంగల్ ఏ.జే. మిల్స్ లో ఉద్యోగం చేశారు. 1967-69 వరంగల్ పీ.జీ. సెంటర్ (కాకతీయ యూనివర్సిటీ)లో ఎం.ఏ.(తెలుగు) ప్రథమ శ్రేణి,ప్రథముడిగా ఉత్తీర్ణుడయ్యారు. 1970లో సి.కే.ఎం. కళాశాలలో లెక్చరర్ గా ఉద్యోగం, ఆచార్య రామరాజు గారి పర్యవేక్షణలో ఎం.లిట్., ఆచార్య సుప్రసన్నా చార్య పర్యవేక్షణలో పి.హెచ్.డి. డిగ్రీలనందుకున్నారు. డా.రత్నంగారి పర్యవేక్షణలో 10 పి.హెచ్.డి.లు,మరికొన్ని ఎం.ఫిల్.డిగ్రీలు వచ్చాయి. 1995లో పదవి విరమణ చేశారు. ప్రముఖ పరిశోధకులుగా ప్రసిద్ధి పొందారు. అభిమానాంశం విజ్ఞాన సర్వస్వాల నిర్మాణం. ఉద్గ్రంగ్రంథాలయిన మహాభారత విజ్ఞాన సర్వస్వం లాంటి ఐదు విజ్ఞాన సర్వస్వాల నిర్మాణం చేశారు. విశిష్ట రచనలు అనేకం చేశారు.

**డాక్టర్.గుంజి వెంకట రత్నం అనేక గ్రంథాలు రాశారు వాటిలో ముఖ్యమైనవి:**

హంస వింశతి- కావ్య స్వరూపము- విజ్ఞాన సర్వస్వ లక్షణాలు(1989), విజ్ఞాన సర్వస్వాలు- విశ్లేషణత్మక అధ్యయనము (1995), రత్నమాలిక (పూర్వ విద్యార్థులు ప్రచురించిన అభినందన గ్రంథం)(1996), తెలుగులో విజ్ఞాన సర్వస్వాలు(తెలుగు అకాడమీ)(2012), విజ్ఞాన సర్వస్వాలు -వాటి నిర్మాణము(2014), మహాభారతంలో ఇవి మీకు తెలుసా(2019), నా అమెరికా యానం(2020), వ్యాసరత్న ప్రభావలి(2021), హంస వింశతి -విజ్ఞాన సర్వస్వము(1989), హంస విజ్ఞాన సర్వస్వం రెండో సంపుటం (1995), కాకతీయ పంచ వింశతి (ఓరుగల్లు కథలు)(2024), సూక్తి రత్న ప్రభావళి(2024), కలిచేడు కథా విపంచి (మైకా మైన్స్ కథలు), డాక్టర్ వెంకటరత్నం గారి సాహిత్య దర్శిని (2025), శ్రీమద్భగవద్గీతా వ్యాసావళి, వరంగల్ జిల్లా విజ్ఞాన సర్వస్వం,రెండవ ముద్రణ (2025),

**పద్య రచనలు :**

శ్రీ భగవద్గీత- సంస్కృతం నుండి తెలుగు అనువాదము, తాత్పర్య సహితము, తెలుగు బాల మహా శతకము,సూక్తి రత్న ప్రభావాళి (వచన కవిత)

**విజ్ఞాన సర్వస్వాలు :** వరంగల్ జిల్లా విజ్ఞాన సర్వస్వము(2008), ప్రాచీన సమాజ విజ్ఞాన సర్వస్వము(2014) మహాభారత విజ్ఞాన సర్వస్వము 3 సంపుటాలు (2019),హంస వింశతి విజ్ఞాన సర్వస్వము, రెండవ ముద్రణ (2024),

**ఆంగ్ల రచనలు :** సర్కిల్ ఆఫ్ లర్నింగ్ - ఏ స్టడీ ఇన్ తెలుగు ఎన్ సైక్లోపీడియా మేకింగ్ (1994), ఎన్ సైక్లోపీడియా అండ్ ఇట్స్ మేకింగ్ (2015)

**సంపాదకత్వం వహించినవి :**

తెలుగు నాటక రంగం- రచన-- ప్రయోగం (1989), పేర్వారం ఇంటర్వ్యూలు (1997), ప్రసన్న శారద.

**అముద్రిత గ్రంథాలు:**

ధన్యజీవి (నాటిక), హంస వింశతి -సమకాలీన జీవిత విధానం(ఎం.లిట్. సిద్ధాంత గ్రంథం), గోవిందరాజ శతకము, వెంకటేశ్వర శతకము, ఆంగ్ల పాలనారంభంలో ఆంధ్రుల చరిత్ర, సంస్కృతి., శారద రాత్రులు(గేయ సంపుటి); జాతీయ, అంతర్జాతీయ, రాష్ట్రీయ సెమినార్లలో సమర్పించిన ప్రసంగవ్యాసాలు, రేడియో ప్రసంగ వ్యాసాలు, పత్రిక వ్యాసాలు, పీటికలు మొదలైనవి, ఇంటర్వ్యూలు, గోవిందరాజు గుట్ట చరిత్ర (గోవిందరాజ స్వామి మహత్యము)

**ప్రస్తుతం రచనలో ఉన్న గ్రంథాలు:**

భగవద్గీత సంక్షిప్త విజ్ఞాన సర్వస్వము, శ్రమ జీవన సౌందర్యం.

**అవార్డులు :**

“విజ్ఞాన సరస్వనిధి” కళా దీప్తి సాహిత్య, సాంస్కృతిక సంస్థ, వరంగల్. సరస్వతి పుత్ర పురస్కారము, రసమయి ఆర్ట్స్ క్రియేషన్స్ హనుమకొండ., బి.ఎన్.శాస్త్రి విశిష్ట పురస్కారము (వేద సంస్కృతి పరిషత్ మూసి మాసపత్రిక హైదరాబాద్ (2021), కీర్తి పురస్కారము (తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు (2022), ఆచార్య పోలూరి హనుమాన్ జానకి రామ శర్మ స్మారక పురస్కారము (తెలంగాణ సారస్వత పరిషత్తు, హైదరాబాద్ , (2023), ఓరుగల్లు సాహితీ కీర్తి పతాక పురస్కారము( సాహితి బంధు బృందం, వరంగల్ (2023), డాక్టర్ ఇందాక కృష్ణ రావు గారి స్మారక పురస్కారము (మీరా సంగీత మండలి, హనుమకొండ,(2023) “ప్రతిభ మూర్తి జీవితకాల సాధన పురస్కారం” అజో- విభో- కందాళం ఫౌండేషన్ (4-1-2026) ఇలా.. విమర్శ గ్రంథాలు, అనువాదాలు, పద్య రచనలు, గేయ కవితలు, కథలు, యాత్ర చరిత్రలు, శతక రచనలు మొదలైన వైవిధ్యభరితమైన రచనలు 50 వరకు చేశారు.అందులో రెండు ఆంగ్ల గ్రంథాలుండటం విశేషం. కొన్ని గ్రంథాలు లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్ యూ.ఎస్.ఏ, బ్రిటిష్ లైబ్రరీ లండన్ వారు కేటలాగ్ చేయడం, కార్మిమిలన్ విశ్వవిద్యాలయం పిట్స్ బర్గ్, అమెరికా వారు రూపొందించిన యూనివర్సిటీ డిజిటల్ లైబ్రరీకి ఎంపిక కావడం ప్రత్యేకం. సంపాదకీయాలు, పీఠికలు, పత్రికారచనలు, సెమినార్ల ప్రసంగవ్యాసాలు, ఇంటర్వ్యూలు, అముద్రిత రచనలు బహుధాఉన్నాయి. చైతన్య స్రవంతి సాహిత్య సంస్థ ద్వారా సాహిత్య సేవ (1970 నుంచి 80) వరంగల్ దయానంద కాలనీలో వెలసిన శ్రీ రత్నగర్భ గణపతి ఆలయ నిర్మాణం అభివృద్ధిలో కీలక పాత్ర వహించారు. నిరంతర కృషి, 2009లో స్థాపించిన ధర్మ సంస్థ ద్వారా ఉచిత నోట్ బుక్స్ పంపిణీ,భగీరథ సేవా సంస్థ (కలిచేదు) అధ్యక్షునిగా పేదలకు వస్తు పంపిణీ సహకారం, పురస్కారాలు చాలానే ఉన్నాయి. వాటిలో యునైటెడ్ రైటర్స్ అసోసియేషన్ చెన్నై అవార్డు ((1995), కళా దీప్తి, వరంగల్ ‘విజ్ఞాన సర్వస్వ నిధి’ స్వర్ణ కంకణం బహుకరణ (1996), తెలుగు విశ్వవిద్యాలయం,హైదరాబాద్ ‘కీర్తి పురస్కారం’ (( 2022), వేద సంస్కృతి పరిషత్, హైదరాబాద్ ‘విశిష్ట పురస్కారం’ తెలంగాణ సారస్వత పరిషత్, హైదరాబాద్ ‘పోలూరి’ స్మారక పురస్కారం ఉన్నాయి.



**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**
**9849328496**

### తీరని దాహం

బంగారం సెగ
కొనే వారికి పొగ
తప్పదిక
ఆహార్యానికి
గిల్టు నగలు...
వెండి మెరుపులు
చిరుత పరుగులు
దాటింది
రెండులకారాలు...

లోహ విచిత్రాలు
పేదలకు
కుందేటి కొమ్ములు
అందని ద్రాక్షలు

**రేడియమ్**
**9291527757**

### చదువులమ్మ ఒడి

**సర్కారు బడి చదువులమ్మ ఒడి**
**సర్కారు బడి సకల సౌఖ్యాల బడి**
**ప్రతి బడి ఓ ఆశల కుటీరం**
**ప్రతి విద్యార్థి వెలుగుకు కారకం!!**

**మన ఊరు సర్కారు బడి**
**ఆటపాటల నాట్యాల బడి**
**ప్రకృతి ఒడిలో ప్రగతి వైపు బడి**
**సరస్వతి నిలయం సర్కారు బడి!!**

**విద్యా ప్రగతికి సోపానం**
**జ్ఞానాలయాలు సర్కారు బడి**
**ప్రభుత్వ బడులు ప్రగతికి సోపానాలు**
**పైసల లేకుండా ప్రగతి బడి!!**

**బడిబాట భవిష్యత్తుకు బాట**
**బడిబాట భావితరాలకు బాట**
**ప్రభుత్వ పాఠశాల ప్రగతి బాట**
**శత శాతం ఉత్తీర్ణత బడి**
**సక్సెస్ బడి సర్కారు బడి!!**

**దేవులపల్లి రమేశ్, నంగునూర్, సిద్దిపేట**

# బహుజనుల ఆత్మ గౌరవం భీమా కోరెగావ్ యుద్ధం

**మానవ సమాజ నాగరికతలో భాగంగా ఆనాటి నుండి నేటి వరకు అనేక భీకర యుద్ధాలు జరిగాయి అవి అన్నీ కూడా సామ్రాజ్యవాద దృక్పథంతో జరిగిన యుద్ధాలే కానీ ఆత్మగౌరవం కోసం కొద్దిపాటి వందల సైన్యం వేలాది సైన్యాన్ని ఎదుర్కొనడం అనేది చరిత్రనే భయపడేలా, చరిత్రలో నమ్మలేని విధంగా, యుద్ధానికి దడ పుట్టే యుద్ధం అంటే ఇంత అదుతేంగా ఉంటుందా అనే ప్రశ్న..? రాకమానదు..! మరి అలాంటి అసాధారణమైన అదుతేమైన గొప్ప యుద్ధమే భీమా కోరెగావ్ యుద్ధం.**



నాటి బ్రిటిష్ వలస పాలకులు భారతదేశాన్ని 1757 లో ఆక్రమించుకోవడం ప్రారంభించి 1818 సంవత్సరంలో పూర్తి చేశారని డా. అంబేద్కర్ తెలిపారు. ఈ రెండు సంవత్సరాలకి భారతదేశ చరిత్రలో చాలా ప్రాముఖ్యత ఉన్నది.ఈస్ట్ ఇండియా కంపెనీ 1757 లోనే టిప్పు సుల్తాన్‌తో యుద్ధం చేసింది. మానవ మనుగడకి, మానవ నాగరికతకు స్ఫూర్తి “చరిత్ర తెలుసుకోలేని వాడు చరిత్రను తిరిగి నిర్మించ లేడని” డా.అంబేద్కర్ అనేక సందరాల్లో అన్నారు. బెంగాల్లో నామ శూద్రులు(మాదిగలు) మద్రాస్ లో పరాయాలు(మాదిగలు) బొంబాయి ప్రెసిడెన్సీలో మహర్లు,చమర్లు ఈస్ట్ ఇండియా కంపెని తరపున యుద్ధం చేసి గెలిచారు. అలా చేసిన చివరి యుద్ధమే 1818 లో మహారాష్ట్రలోని బ్రాహ్మణ పీష్వా రాజ్యానికి వ్యతిరేకంగా ఈస్ట్ ఇండియా కంపెని తరపున చమర్లు(మాదిగలు) వారి సోదరులు మహర్లు చేసిన కోరెగావ్ యుద్ధం. 28000 మంది బ్రాహ్మణ పీష్వా సైన్యంతో కేవలం 500 మంది మహర్లు, చమర్లు అదుతేమైన యుద్ధం చేసి విజయం సాధించారు. జనవరి 1.1818 తేదీన ఈ యుద్ధం గెలిచారు. అందుకే బాబా సాహెబ్ డాక్టర్. అంబేద్కర్ జనవరి ఒకటవ తారీఖున “శౌర్య దివాస్” గా జరుపుకునే వారు.



ప్రపంచవ్యాప్తంగా మానవులు అందరు జనవరి ఒకటవ తారీఖున నూతన సంవత్సర ప్రారంభ రోజుగా పండగల జరుపుకుంటారు. కానీ భారతదేశంలో అంటరాని వారిగా చూడబడిన షెడ్యూల్ కులాలకి చెందిన మరి ముఖ్యంగా చమర్, మహార్ కులస్తులకు జనవరి ఒకటి అంటే గుర్తుకు వచ్చేది నూతన సంవత్సరం కాదు, భీమా కోరెగావ్ యుద్ధానికి విజయంగా చేసుకునే శౌర్య దివాస్ మాత్రమే.పీష్వా రాజ్యం ఎప్పుడు ఉనికిలోకి వచ్చింది..? మహర్లు, చమర్లు యుద్ధం ఎందుకు చేయవలసి వచ్చింది..? బ్రిటిష్ సైన్యంతో కలిసి అస్పృశ్యులైన చమర్లు, మహర్లు యుద్ధం ఎందుకు చేశారు..? ఇలాంటి అనేక ప్రశ్నలకు సమాధానాలు క్లుప్తంగా లభించాలంటే చరిత్రలోకి లోతుగా తొంగి చూడక తప్పదు..!

భారత రాజ్యాంగానికి ముందు ఉన్న మనుధర్మ శాస్త్రం ప్రకారం శూద్రులకి ముఖ్యంగా నాలుగు హక్కులు లేవు అవి ఆస్తి హక్కు, ఆయుధం పట్టే హక్కు, చదువుకునే హక్కు, రాజ్యపాలన చేసే హక్కులు శూద్రులకి నిరాకరించబడ్డాయి. ఈ నాలుగు హక్కులు అణగారిన ప్రజలకి, స్త్రీలకు కూడా లేవు.ఈ నాలుగు హక్కులపై బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య కులాలకు మాత్రమే మనుధర్మ శాస్త్రం హక్కులను ఇచ్చింది.కాబట్టి మనుధర్మ శాస్త్రాన్ని ఈ దేశ మూలవాసులైన, ఈ దేశ నిర్మాతలైన 90% బీసీ ఎస్సి ఎస్టీ లు మొదటి నుండి నిరంతరం వ్యతిరేకిస్తూనే ఉన్నారు. పూణేలోని పీష్వా బ్రాహ్మణులు ఛత్రపతి శివాజీ మహారాజ్ శూద్రుడు కాబట్టి రాజుగా అంగీకరించమని చెప్పారు. విశాలమైన భారత్ లో భాగమైన పీష్వా రాజ్యాన్ని ఆక్రమించుకోకుండా బ్రిటిష్ సామ్రాజ్యం నిర్మాణం పూర్తి కాదు. కాబట్టి 1817 డిసెంబర్ చివరి వారంలో ఈస్ట్ ఇండియా కంపెని సైన్యం పూనా పట్టణానికి పాతిక మైళ్ల దూరంలో ఉన్న కోరెగావ్ అనే గ్రామానికి చేరుకొని ఆ ఊరి గుండా పారే భీమా నది తీరంలో వారు గుడారాలు ఏర్పాటు చేసుకున్నారు. ఈస్ట్ ఇండియా కంపెని సైన్యం కేవలం 200 మంది మాత్రమే ఉన్నారు. పీష్వా సైన్యం 25 వేల మంది కాల్బలం, 5000 మంది అశ్విక, గజబలం కలిగి ఉన్నారు. బ్రిటిష్ సైన్యంతో పోల్చుకుంటే ఎక్కువ మోతాదులో ఉన్న పీష్వా సైన్యంతో ఎలా యుద్ధం చేసి పీష్వా రాజ్యాన్ని అస్తగతం చేసుకోవాలని ఈస్ట్ ఇండియా కంపెని ఆలోచనలు చేస్తున్నారు. అదే సమయంలో ఊరి చివరన అంటరాని వారిగా జీవిస్తున్న చమర్లు, మహర్లు బ్రిటిష్ సైన్యాన్ని కలిసి ఎలాగైనా సరే పీష్వా రాజ్యాన్ని కూల్చివేయమని కోరారు.సరిపడా సైన్యం లేకపోవడం వల్ల ఎలా పీష్వా సైన్యంతో యుద్ధం చేసి గెలవాలో అయోమయంలో పడ్డామని కంపెని అధికారులు తెలిపారు. బ్రిటిష్ సైన్యం అనుమతిస్తే వారితో కలిసి యుద్ధం చేసి పీష్వా సైన్యాన్ని ఓడిస్తామని 500 మంది చమర్, మహర్ వీరులు కోరారు. లార్డ్ రాబర్ట్ క్లైవ్ 200 మంది పరాయా సైన్యంతో ప్లాసీ యుద్ధంలో టిప్పు సుల్తాన్ ను బ్రిటిష్ సైన్యం ఓడించింది. కాబట్టి చమర్, మహర్ వీరుల యుద్ధ నైపుణ్యాలు వారి పౌరుషం స్వయంగా చూశారు. మీకు నిజంగా పీష్వా రాజ్యాన్ని కూల్చివేయాలని ఉంటే యుద్ధం చేయమని చమర్,మహర్ వీరులకి బ్రిటిష్ సైన్యం అనుమతించింది. కానీ కంపెని సైన్యం యుద్ధంలో పాల్గొన్నదని విలువైన ఆయుధాలు చమర్, మహర్ సైనికులకి ఇవ్వమని నిబంధన పెట్టారు. ఒకవేళ యుద్ధం గెలిస్తే చమర్, మహర్ వీరులని సైనికులుగా గుర్తించి పౌర హక్కులు, మానవాక్కులు కల్పిస్తామనే హామీ ఇచ్చారు. కంపెని ఇచ్చే సౌకర్యాల కన్న పీష్వా మనుధర్మ పాలనని అంతం చేయాలన్న కసి వాళ్లలో ఎక్కువగా ఉంది. ఎందుకంటే మనుధర్మ శాస్త్ర ఆధారంగా బ్రాహ్మణ పీష్వా పాలన మూలంగా చమర్,మహార్లు సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా సాంస్కృతికంగా అనగదొక్కబడి ఎలాంటి మానవ హక్కులు లేకుండా అంటరాని వారిగా జీవిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎలాంటి అత్యాధునిక ఆయుధాలు లేకుండానే భీమా నది తీరంలో 500 మంది ఐన చమర్,మహార్, మాంగ్,మాతంగి వీరులు యుద్ధ రంగంలోకి దిగి 30 వేల మంది బ్రాహ్మణ పీష్వా సైన్యంతో విరోచిత పోరాటం చేశారు. సైన్యం తక్కువ ఉన్న చమర్, మహార్ల యుద్ధ వ్యూహాలు,యుద్ధ నైపుణ్యాలు,వారి పరాక్రమం ముందు పీష్వా సైన్యం ఓటమి పాలయ్యారు. చావు భయంతో భీమా నదిలోకి దూకిపోతున్న పీష్వా సైన్యాన్ని చమర్,మహార్ సైనికులు వదిలిపెట్టలేదు. భీమా నదిలో నీళ్లకు బదులుగా రక్తం ఏరులై పారింది. జనవరి 1 న చివరి బాజీరావు పీష్వా రాజ్యం వదిలేసి పారిపోయాడు. జనవరి 1.1818 న మనువాద రాజ్యాన్ని అంటరాని వారిగా పేరొందిన చమర్,మహార్ సైనికులు కూల్చివేశారు.

అయితే బ్రిటిష్ వాళ్ళ తరుపున చవర్, మహార్ వీరులు యుద్ధం చేయడానికి కంటే ముందుగా బ్రాహ్మణ పీష్వా సైన్యంతో కలిసి బ్రిటిష్ సైన్యాన్ని మేము ఓడిస్తాము, అందుకు పీష్వా సైన్యంలో చమర్, మహార్ సైనికులని కలుపుకోవాలని అడగగా మీరు అంటరానివారు అంటూ అవమానించి మీరు ఖడ్గం పట్టుకునే హక్కు లేదు మనిషిగా కూడా గుర్తింపు లేని మీరు మాతో కలిసి సమాన హోదా ఎలా అనుభవిస్తారని చమర్, మహార్ వీరుల అభ్యర్థనను తిరస్కరించడం జరిగింది. ఇంకా ఎన్నో విధాలుగా బ్రాహ్మణ పీష్వా సైన్యంతో అవమానాలను ఎదుర్కొన్నారు. గత యుద్ధలలో చమర్, మహార్ సైన్యం యొక్క యుద్ధ నైపుణ్యాలకి ముగ్ధులైన బ్రిటిష్ సైన్యం, చవర్, మహార్ సైన్యల ఆత్మగౌరం కోసం బ్రిటిష్ సైన్యం చమర్, మహార్ సైన్యాన్ని మనుషులుగా గుర్తించడం జరిగింది.బ్రిటిష్ సైన్యం చమర్,మహార్ లని సైనికులుగా గుర్తించిన తదనంతరం, బ్రాహ్మణ పీష్వా సైన్యంపై పోరాడి తమ ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పుకోవాల్సిన పరిస్థితి నాడు నెలకొన్నది. ఇది అనాటి నుండి నేటి వరకు మానవ చరిత్రలోనే అత్యదుతేమైనది, నమ్మశక్యం కానిది, ఆత్మగౌరవం కోసం, మానవ హక్కుల కోసం, మనిషిగా గుర్తింపు కోసం చేసిన యుద్ధం. సువర? అక్షరాలతో అక్షరాలతో రాయదగిన సంఘటన భీమా కోరెగావ్ యుద్ధం. అందుకే యుద్ధంలో అమరులైన వారు చేసిన అసాధారణమైన విరోచితమైన పోరాటానికి గుర్తుగా వారి విజయానికి చిహ్నంగా తరతరాలకు వారి స్ఫూర్తి తెలిసే విధంగా బ్రిటిష్ పాలకులు కోరెగావ్ గ్రామంలో “క్రాంతి స్తంభం” అనే స్తూపం ఏర్పాటు చేశారు.ఆ స్థూపం మీద యుద్ధంలో మరణించిన చమర్, మహార్ వీరుల పేర్లు శిలాక్షరాలుగా లిఖించారు. యుద్ధం తదనంతరం ఈస్ట్ ఇండియా కంపెని మహార్ రిజిమెంటు, చమర్ రిజిమెంటు అనే రెండు సైనిక పటాలను ఏర్పాటు చేశారు. సైన్యంలో పని చేసిన వాళ్లకు భూములు ఇచ్చారు. చట్టబద్ధంగా వచ్చే అన్ని సౌకర్యాలు కల్పించారు, వారి కుటుంబల కోసం విద్యాసంస్థలు ఏర్పాటు చేశారు. అయితే ప్రతి ఏటా మహాత్మా జ్యోతిరావు పూలే బీమా కోరేగావ్ క్రాంతి స్తంభం దగ్గర సమావేశాలు నిర్వహించేవారు. అంతేకాకుండా పూలే గారు శివాజీ మహారాజ్, జిజియాబాయి ల సమాధులను గుర్తించి వాటిని ప్రేరణ స్థలాలుగా మార్చాడు. భీమా కోరెగావ్ యుద్ధంలో అమరులైన చమర్, మహార్ వీరుల స్ఫూర్తితో మనువాదం ఏ రూపంలో ఉన్న కూల్చివేయాలని పిలుపునిస్తూ ప్రతి ఏటా కోరెగావ్ గ్రామంలోని క్రాంతి స్తంభాన్ని సందర్శించి శౌర్య దివాస్ గా జరుపుకోవాలని డా. అంబేద్కర్ చెప్పేవారు.

భారతరత్న అంబేద్కర్ ఆలోచనని అనుకూలంగా సామాజిక పరివర్తనలో భాగంగా ఆధునిక సమాజంలో ఉన్న మనువాదాన్ని అంతం చేయడానికి ప్రజాస్వామ్య రాజకీయ యుద్ధం చేసి సమసమాజ స్థాపించాలని భావాలకి మాన్యశ్రీ కాన్షీరాం భీమా కోరెగావ్ లో అమరులైన చమర్, మహార్ వీరుల నుండి ఎంతగానో స్ఫూర్తి పొందాడు.జనవరి 1.2018 నాటికి బీమా కోరెగావ్ యుద్ధం జరిగి రేడు శతాబ్దల కాలం పూర్తి అయ్యింది. అయితే ఆనాటి మనుధర్మ శాస్త్ర పీష్వా పాలకుల మూలంగా సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా సాంస్కృతికంగా అనగదొక్కబడి, ఎలాంటి మానవ హక్కులు, పౌర హక్కులు లేకుండా, సగటు మనిషిగా కూడా గుర్తింపు లేకుండా అంటరాని వారిగా బతుకుతున్న మహార్, చమర్ వీరులని బ్రిటిష్ సైన్యం కోసం పనిచేసిన వ్యక్తులుగా కాకుండా భారతదేశంలో పుట్టి పెరిగి మూలవాసులుగా, దేశ నిర్మాతలుగా పేరొందిన వ్యక్తులని ఈ దేశ అగ్రవర? బ్రాహ్మణ పీష్వాల అసమానత పాలనకి అభిముఖంగా “ఆత్మగౌరవం” కోసం నాడు చమర్, మహార్ వీరులు విరోచిత పోరాటం చేశారని గ్రహించాలనేది అనేక మంది తాత్వికుల,ప్రజాస్వామ్య వాదుల అభిప్రాయమని నేటి సమకాలీన మేధావులు, విద్యావంతులు, సామాన్యులు సైతం గ్రహించాల్సిన చారిత్రక సత్యం.



**పుల్లెంల గణేష్**
**(ధర్మ సమాజ్ పార్టీ బి స్టడీ,**
**రీసెర్చ్ టీం రాష్ట్ర ఇంచార్జ్)**
**9553041549**

# ప్రమాదకర రసాయన పరిశ్రమ మాకొద్దు

- యువత ఇంటింటి ప్రచారం
- కర్మగార యాజమాన్యంతో కుమ్మక్కైన వారిని ప్రజాక్షేత్రంలో నిలబెడతాం
- ప్రజారోగ్యమై ప్రధాన లక్ష్యమంటూ యువత ఊరూరా విస్తృత ప్రచారం
- పరిశ్రమ రద్దయ్యేంతవరకు పోరాటాన్ని మరింతగా ఉధృతం చేస్తాం



**న్యాల్‌కల్, జనవరి 1 (జనం సాక్షి) :** ప్రజారోగ్యాన్ని, పంచభూతాల్ని, పంచాయతీ అభివృద్ధికి ప్రయోజనం కలిగించే పరిశ్రమలు ఏవైనా సంపూర్ణంగా సహకరిస్తాం. ఫెవికాల్, ప్లైవుడ్ పరిశ్రమలను అడ్డుపెట్టుకొని ప్రాణాంతకమైన కెమికల్, రసాయన పరిశ్రమలను ఏర్పాటు చేస్తే చూస్తూ ఊరుకోమని, గతంలో సైతం గ్రామ శివారులో ఒక పేరు నా అనుమతి పొంది.. మరో పరిశ్రమ కొనసాగుతుందని.. ఇట్టి జటలమైన సమస్యపై పలుమార్లు ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని.. మరో మారు మోసపోయే పరిస్థితి లేకుండా ఉండేందుకే ఉద్యమాన్ని చేపడుతున్నామని, పరిశ్రమ ఏర్పాటు విషయమై ఎలాంటి స్పష్టత ఇవ్వకుండానే పనులు చకచగా కొనసాగుతున్నాయని.. ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకొని తీరుతామని, అందుకు పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు, నాయకులు సంపూర?ంగా సహకరించాలని.. డబ్బులకు కక్కుర్తి పడి కర్మాగారంతో కుమ్మక్కై యాజమాన్యానికి సహకరించే వ్యక్తులు ఎవరైనా వారిని ఉపేక్షించేది లేదని.. తప్పనిసరిగా.."ప్రజాక్షేత్రంలో నిలదీస్తామని" యువత ఊరురా ప్రచారాన్ని నిర్వహిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, మల్గి గ్రామానికి చెందిన యువకులు అధిక సంఖ్యలో గురువారం రసాయన పరిశ్రమకు వ్యతిరేకంగా ఊరూరా ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన అనిల్ కుమార్, కృష, మల్లేష్, తదితరుల ఆధ్వర్యంలో పదుల సంఖ్యలో యువత.. మల్గి, డప్పూర్, అత్నూర్, వడ్డీ, న్యాల్ కల్, శంషాల్లాపూర్, కరా?టకలోని ఇమాంబాద్ గ్రామాల్లో కరపత్రాలను పంచుతూ ప్రచారాన్ని నిర్వహించారు. అందుకు ఆయా గ్రామాల్లో ప్రజానికం సానుకూలంగా స్పందించడం పట్ల యువత సంతోషం వ్యక్తం చేశారు.

### ఈ నెల 3న జరిగే "ప్రజాభిప్రాయ సేకరణ"లో స్పష్టత ఇవ్వాల్సిందే..

ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం ఉత్తర్వుల మేరకు జిల్లాకు చెందిన వివిధ శాఖాధికారులు పరిశ్రమ ఏర్పాటు పై స్థానిక ప్రజానీకానికి మౌఖికంగా కాకుండా, ఆధారాలతో సహా ప్రజలకు అవగాహన కల్పించాలని యువత స్పష్టం చేశారు. సభకు తరలిరానున్న ప్రజానీకానికి అడ్డుకోకూడదని, గ్రామసభకు వచ్చే ప్రతి ఒక్కరిని స్వాగతించి సహకరించాలని యువత పోలీసులకు విన్నవించారు. పరిశ్రమ ఏర్పాటులో ప్రజలకున్న అనుమానాలను నివృత్తి చేసి, ప్రజా ఆరోగ్యాన్ని, పంచభూతాల్ని సంరక్షించేలా ఉన్నతాధికారులు స్పష్టం చేయాలని ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.

### యాజమాన్యంతో కుమ్మకైతే ప్రజా క్షేత్రంలో నిలబెడతాం..

ప్రజాసంక్షేమం కోసం కొనసాగుతున్న ఉద్యమంలో యువతకు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు సంపూర?ంగా సహకరించాలని, లాభాపేక్ష ధోరణితో వ్యవహరించి కర్మకార యాజమాన్యంతో కుమ్మకైతే అట్టి వ్యక్తులు ఎవరినైనా ఉపేక్షించేది లేదని, ప్రజాక్షేత్రంలో నిలబెట్టి నిలదీస్తామని యువత హెచ్చరించారు. గ్రామాభివృద్ధి కోసం ప్రాణాలైనా ఇస్తాం.. అంతేగానే ప్రజా ఆరోగ్యాన్ని నాశనం చేసే అట్టి పరిశ్రమలను.. ఈ పరిస్థితిలో కొనసాగించమని, తప్పనిసరిగా అడ్డుకొని తీరుతామని, అందుకు ప్రతి ఒక్కరు సహకరించి గ్రామసభకు వందలాదిగా తరలిరావాలని యువత పిలుపునిచ్చారు. ఊరూరా కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించిన వారిలో ఆయా గ్రామాలకు చెందిన పదుల సంఖ్యలో యువత హాజరయ్యారు.

## మౌలాలి గుట్ట ఉర్స్ ఏర్పాట్లను పరిశీలించిన జోనల్ కమిషనర్



**మల్కాజిగిరి, జనవరి 1 (జనంసాక్షి) :** మౌలాలి ప్రాంతంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే మౌలాలి ఉర్స్-ఏ-షరీఫ్ వేడుకలను పురస్కరించుకుని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు. మౌలాలి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గోపాల్ రావు మరియు మున్సిపల్ ఇన్చార్జిల తో కలిసి ఆయన మౌలాలిలో పర్యటించారు. ఉర్స్ సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్యం, నిరంతర తాగునీటి సరఫరా, విద్యుత్ దీపాల ఏర్పాటుపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా లైట్ల సదుపాయం, డ్రైనేజీ మరమ్మతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ, ఉర్స్-ఏ-షరీఫ్‌ను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మౌలాలి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్, సీనియర్ నాయకులు వెంకన్న, హమీద్, ఫరూక్, మహమూద్, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## మన్సూరాబాద్ డివిజన్‌లో వంద శాతం భూగర్భ డ్రైనేజీ లైన్లను పూర్తి చేశాం



**హయత్ నగర్, జనవరి 1 (జనం సాక్షి) :** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని శ్రీకృష్ణ హిల్స్ కాలనీలో సుమారు వ్యయం 41.5 లక్షలతో నూతనంగా నిర్మించుకున్న భూగర్భ డ్రైనేజీ ని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కాలనీ సంక్షేమ సంఘ సభ్యులతో కలిసి శిలాఫలకం వద్ద టెంకాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష? హిల్స్ కాలనీలో నిర్మించుకున్న భూగర్భ డ్రైనేజీ పనులు కొనసాగుతున్న సమయంలో షీట్ రాక్ రావడం, మధ్యలో ఎలక్షన్ కోడ్ లు రావడం తో 2 నుండి 3 సార్లు రీ ఎస్టిమేషన్ వేయించి ఇచ్చిన హామీ ప్రకారంగా వివిధ లైన్లలో డ్రైనేజీ నిర్మాణాన్ని పూర్తి చేయించాను. మన్సూరాబాద్ డివిజన్ లో వంద శాతం భూగర్భ డ్రైనేజీ లైన్లను పూర్తి చేసుకున్నాం అని వారు అన్నారు. కాలనీలో ఉన్న పార్క్ స్థలానికి పవర్ బోరు, ప్రహరీ గోడ, వారం నుండి రెండు వారాల్లో నూతన సి.సి రోడ్డును నిర్మించుకోబోతున్నామని కాలనీ వాసులకు వారు శుభవార్తను తెలియజేశారు. కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు మా కాలనీ అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళుతున్నందుకు కార్పొరేటర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు పి.శ్రీనివాస్, బి.బ్రహ్మాచారి, క్రాంతి కుమార్, బిక్షపతి, కృషా?ర్జున రెడ్డి, నర్సింగ్, ఎస్.నరసింహ యాదవ్, కె.వెంకటేశం, శ్రీనివాస్, అగేష్, రాంరెడ్డి, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# శివకుమార్ రెడ్డిపై విమర్శలు తగవు

**నారాయణపేట, జనవరి 1 (జనం సాక్షి) :** బిజెపి నాయకులవి ఊసరవెల్లి రాజకీయాలనీ నిస్వార్థ సేవకుడు శివకుమార్ రెడ్డి పై విమర్శలు తగవని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సలీం అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతు జిల్లా ఆసుపత్రి లో నీళ్లు లేక రోగులు అవస్థలు పడుతుంటే ఆసుపత్రి లో మెరుగైన వసతులు కల్పించాలనే ఉద్దేశ్యం తో నే సామాజిక సేవకుడిగా సమీక్షా జరిపి సొంత నిధులతో బోర్ వేయించడం జరిగిందన్నారు. కుంభం.శివకుమార్ రెడ్డి పై విమర్శలు చేసే నాయకులు సొంతంగా ప్రజలకు ఒక్కరూపాయి అయినా ఇచ్చారా అని ప్రశ్నించా రు. గత ప్రభుత్వంలో మీ చీకటి దోస్తులతో కలసి నారా యణపేట అభివృద్ధి పేరుతో దోచుకున్న విషయం పట్టణ ప్రజలకు తెలుసన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మె ల్యే డాక్టర్. చిట్టెం. పరి?క రెడ్డి సారధ్యంలో ప్రజలకు అనేక సంక్షేమపథకాలు అందించ డమే కాకుండా పేట నియోజ




కవర్గంలో విద్యా,వైద్యం,కోసం వేల కోట్ల రూపాయలు మంజూరు చేయించారని అన్నారు.,గత పాలన లో పట్టణంలో సుందరీ కరణ పేరుతో అధికార పార్టీ అవినీతి చేస్తే నోరు ఎత్త కుండా వారికి అండగా నిలిస్తే, మా ఎమ్మెల్యే పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే సంకల్పం తో మున్సిపాలిటీలో సిసి రోడ్ల నిర్మాణం కోసం పెద్ద ఎత్తున సుమారుగా 17 కోట్ల రూపా యలు ప్రభుత్వం నుండి మంజూరు చేయించుకొని రావడమే కాకుండా పార్టీలకు అతీతంగా బిజెపి వార్డ్ లకు సైతం అన్ని వార్డ్ లకు సమా నంగా నిధులు కేటాయించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పాలనను మెచ్చిన ప్రజలు ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో భయపడిన బీజేపీ – బీఆర్ఎస్ పార్టీతో పాయికారీ ఒప్పందాలకు దిగుతున్నాయని ఆరోపించారు. ఎన్ని కుట్రలు చేసినా మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఘోర పరాజయం తప్పదని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల్లో పేట మున్సిపాలిటీని హస్తగతం చేసుకుంటా మని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, బ్లాక్ అధ్యక్షు లు సుధాకర్, మాజీ మార్కెట్ చైర్మన్ సరా ఫ్. నాగరాజు, మార్కెట్ డైరెక్టర్ బోయ శరణ ప్ప, మాజీ ఎంపిటిసి శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లిఖి రఘు,పోలేమోని కృష్ణ, వెంకు గౌడ్,యూసఫ్ తాజ్, పళ్ళ అనిల్, జనార్ద న్,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన రెవెన్యూ సిబ్బంది



**నారాయణఖేడ్, జనవరి 1 (జనం సాక్షి) :** 2026 ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని డిప్యూటీ తహశీల్దార్ రాజు పాటిల్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం నాడు ఆయన స్వగృహంలో ఎమ్మెల్యేను కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని కోరారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ ఈశ్వర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మాధవ రెడ్డి,సర్వేయర్ మల్లేశం, జూనియర్ అసిస్టెంట్ సుధాకర్, రాజు, దినకర్, రాజు, ఆపరేటర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

**తాండూరు, జనవరి 1 (జనంసాక్షి) :** బస్సు లేదా ఇతర ఏ వాహనాలు నడిపినా రోడ్డు భద్రత, నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు చోటుచేసు కోవని తాండూరు ఎస్సై సాజిద్ తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా తాండూర్ ఆర్టీసీ డిపోలో గురువారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బస్సు నడిపేటప్పుడు డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బస్సులోని ప్రయాణికుల ప్రాణాలు నా చేతిలో ఉన్నాయని గ్రహించాలన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం, తోటి ప్రయాణికులతో మాట్లాడడం, రాంగ్ రూట్లో వెళ్లడం, మలుపుల్లో ఓవర్ టెక్ చేయకూడదని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని తెలిపారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయడం అంటే ప్రయాణికులు నిశ్చింతగా ఉంటారని ఇదే నమ్మకాన్ని మరింత పెంచాలని సూచించారు. డిపో మేనేజర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రమాద రహిత ప్రయాణం కోసం ఆర్టీసీ సూచన, సలహాలు చేస్తూ డ్రైవర్లను నిత్యం అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. మహాలక్ష్మి పథకం నుంచి బస్సులో రద్దీ పెరిగినా డ్రైవర్లు సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. రోడ్డు భద్రత మాస ఉత్సవం సందర్భంగా ప్రతిరోజు ఒక కార్యక్రమం నిర్వహిస్తామని, ఇందుకోసం అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపరింటెండెంట్ వెంకటేష్, సి.జే. రెడ్డి, గ్యారేజ్ ఇన్చార్జి కీర్తి కుమార్, డ్రైవర్లు, కండక్టర్ పాల్గొన్నారు.



## రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత



**సంగారెడ్డి, జనవరి 1 (జనం సాక్షి) :** రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్యం పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవం సందర్భంగా గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో జాతీయ రహదారి భద్రత మాసోత్సవానికి సంబంధించిన పోస్టర్లు, బ్యానర్లు, పాంప్లెట్స్‌ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...రహదారి ప్రమాదాలను తగ్గించి, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం లో పలు కార్యక్రమాలునిర్వహిస్తున్నట్లు తెలిపారు. రహదారి భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా వ్యవహరించాలన్నారు. రహదారి భద్రతకు సంబంధించిన సందేశాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. అనంతరం రవాణా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు, అధికారులు, ఉద్యోగులతో రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి అరుణ, జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, సంక్షేమ శాఖల అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, జిల్లా రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. రవాణా శాఖ జిల్లా కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ వెంకటరమణ, డి టి ఓ అరుణ, కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది తో కలిసి రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేశారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### మర్పల్లి ఎస్సై రవూఫ్



**మర్పల్లి, జనవరి 1 (జనంసాక్షి) :** గ్రామస్తులు అందరి సహకారంతోనే బాల్యవివాహాలతో పాటు బాల కార్మికుల నిర్మూలన సాధ్యమవుతుందని. బాల్య వివాహాలు నిర్మూలనకు గ్రామస్తులందరూ సహకరించాలని మర్పల్లి ఎస్సై రవూఫ్, సిరిపురం హాస్టల్ సంక్షేమ అధికారి తుల్జారాం గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మర్పల్లి మండలం లోని తుమ్మలపల్లి గ్రామంలో సర్పంచ్ కె. రాజు అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కె రాజు మాట్లాడుతూ గ్రామస్తులందరూ కలిసి మెలిసి ఉంటామని, కులమతాలకు అతీతంగా అందరిని ప్రేమ భావాలతో కలిసి మెలిసి ఉండాలి అన్నారు. మర్పల్లి మండలం జి పి ఆర్ ఓ అనిల్ కుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన మహిళలకు వివాహాలు చేయాలని అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేబర్ చట్టం వివాహాల నిరోధక చట్టం వంటి వాటిపై అందరూ అవగాహన కలిగి ఉండాలని వారు అన్నారు. ఈ సమావేశంలో గ్రామ కార్యదర్శి సుజాత, ఉప సర్పంచ్ సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు

## విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి



**వనపర్తి బ్యూరో, జనవరి 1 (జనంసాక్షి) :** మారుతున్న విద్యా విధానంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలోని సర్వర్ ఇనోసేస్ సంస్థ కు సంబంధించి,సర్వర్ అకాడమిక్ క్యాలండర్ ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కంప్యూటర్ డిజిటల్ బోర్డుల ద్వారా అత్యాధునికమైన సాంకేతిక విద్యను నేర్చుకోవాలని సూచించారు. సర్వర్ ఇనోసేస్ అకాడమీలో గురుకుల,నవోదయ, పాలిటెక్నిక్, ఐఐటి,నీట్, ఒలింపియాడ్ తదితర పరీక్షలకు చక్కని శిక్షణనిస్తారని, తెలిపారు. మూడవ తరగతి నుండి పదవ తరగతి చదివే పిల్లలకు ప్యానెల్ బోర్డు, డిజిటల్ విధానంలో శిక్షణను ఇస్తారని, చెప్పారు. ఈనాటి కార్యక్రమంలో ఉపాధ్యాయులు బైరోజు చంద్ర శేఖర్,ఎం.ఎ సత్తార్,శ్రీవర్ధన్ రెడ్డి,స్వామి,గంధం నాగరాజు,బండారు శ్రీనివాస్,అకాడమీ నిర్వాహకులు మహ్మద్ సర్వర్,కిరణ్, రాజేంద్రప్రసాద్ చారి,రతన్, డేవిడ్ రాజ్,రామకృష?, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి

**వనపర్తి బ్యూరో, జనవరి 1 (జనంసాక్షి) :** జనవరి ఒకటి నుంచి ప్రారంభం కానున్న జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలను వనపర్తి జిల్లాలో అత్యంత సవ్యంగా నిర్వహించాలని, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లా రోడ్డు రవాణా అధికారులతో కలిసి జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల అవగాహన గోడ పత్రికలు, కర దీపికలు, స్టిక్కర్ లను కలెక్టర్ ఆవిష్కరించారు. జనవరి 1 నుంచి నెల రోజుల పాటు నిర్వహించే రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం సవ్యంగా నిర్వహించాలని సూచించారు. రోజుకో కార్యక్రమం చొప్పున ప్రతి రోజు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రధాన కూడళ్లలో రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనల పై విద్యార్థులు, యువత, వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లు, పాఠశాలల మేనేజ్మెంట్ బస్సు డ్రైవర్లకు రోజుకొక సంఘం వారిగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జనవరి 8న కలెక్టరేట్ నుండి ట్యాంక్ బండ్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి లఘు నాటికలు ఏర్పాటుకు ప్రణాళికలు చేశారు. జనవరి 9వ తేదీన జిల్లాలోని అందరు లారీ డ్రైవర్లకు, 13న ఆటో డ్రైవర్లకు, జనవరి 19న తుఫాన్, ఇతర లైట్ గూడ్స్ వెహికిల్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు, చికిత్స క్యాంప్ లు నిర్వహించేందుకు షెడ్యూల్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ద్విచక్ర వాహన దారులకు హెల్మెంట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాల పై ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను ప్రణాళిక ప్రకారం నిర్వహించి అవగాహన సదస్సులు విజయవంతం చేయాలని కలెక్టర్ రోడ్డు రవాణ అధికారిని ఆదేశించారు. జిల్లా రోడ్డు రవాణా అధికారి మానస, జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం, వెహికిల్ ఇన్స్పెక్టర్,ఏ ఎం వి ఐ సైదులు, కానిస్టేబుల్ సంతోష్ కుమార్, హెూంగార్డ్ ఏ శ్రీనివాసులు సిబ్బంది తదితరులు పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.



**వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న డి.టి.ఓ మానస**

రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగ గురువారం వనపర్తి కొత్తకోట రోడ్డు పై రోడ్డు భద్రత పై అవగాహన కల్పిస్తున్న జిల్లా రోడ్డు రవాణా అధికారి మనసా, ఏ ఎం.వి.ఐ సైదులు, కానిస్టేబుల్ సంతోష్ కుమార్, హెూంగార్డు ఏ శ్రీనివాసులు, సిబ్బంది. హెల్మెట్ ధరించిన వారికి, కార్ సీట్ బెల్టు వేసుకొని డ్రైవ్ చేస్తున్న వారికి పుష్పం ఇచ్చి అభినందించారు.

# ఉపాధ్యాయ సమస్యలకు త్వరలోనే పరిష్కారం

● మంత్రి వాకిటి శ్రీహరి



**నారాయణపేట, జనవరి 1 (జనం సాక్షి) :** ఉపాధ్యాయులు సమస్యలు త్వరలోనే పరిష్కారం అవు తాయని రాష్ట్ర పశు సంవర్ధక, డైరీ,మత్స్య,,క్రీడలు యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు.గురువారం పి ఆర్ టి యు టీఎస్ నారాయణ పేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో మక్తల్ పట్టణ కేంద్రంలోని మంత్రి కార్యాలయంలో 2026 నూతన సంవత్సర టేబుల్, వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం పి అర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి పి వెంకట్ రెడ్డి ,గౌరవ అధ్యక్షులు తిరుపతి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా కూడా వారే ఉండడం వారు మన జిల్లా పరిషత్ పాఠశా లలో చదువుకోవడం వలన మన ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులు,బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పట్ల వారికి పూర్తి అవగాహన ఉందని అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఎప్పటిక ప్పుడు ఉపాధ్యాయ సంఘా ల నాయకులతో పిఆర్టియు టి ఎస్ టీచర్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డితో మాట్లా డుతున్నారని అన్నారు. త్వరలోనే 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ మిన హాయింపు కోసము రాష్ట్ర ప్రభుత్వము క ృషి చేస్తుందని అన్నారు.అదేవిధంగా 2003 డీఎస్సీ ద్వారానియామకమైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తించేలా ముఖ్య మంత్రి ద ృష్టికి తీసుకుని వెళ్తానని అన్నారు.అలాగే ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు త్వరలోనే వచ్చేలా, అందరు సంత ృప్తి చెందేలా మంచి ఫిట్మెంట్తో పిఆర్సి వచ్చేలా తన వంతు గా ఉపాధ్యాయుల పక్షాన రాష్ట్ర మంత్రివర్గ సమావే శంలో చర్చకు వచ్చేలా ప్రయత్నం చేస్తానని అన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయ సమస్యల మీద ఎలాంటి స్వప్రయోజనాలు లేకుండా ఉపాధ్యాయుల కోసం పనిచేసే అతి పెద్ద ఏకైక ఉపాధ్యాయ సంఘం పి అర్ టి యు టి ఎస్ సంఘమని అందుకే పి అర్ టి యు సంఘం అంటే తమకు ప్రత్యేక అభిమానమని అన్నారు. నారాయణపేట జిల్లాలో విద్యాభివ ృద్ధికి పిఆర్టియు సంఘము తో కలిసి పనిచే యడానికి తాను ఎల్లప్పుడూ ముందు ఉంటానని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరము రాష్ట్ర ప్రభుత్వము పైలెట్గా మండలానికి ఒక పాఠశాలలో న్యూ ఎడ్యుకేషన్ పాలసీని ప్రవేశపెట్టబోతుందన్నారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు మంత్రితో అన్ని విషయాలు చర్చిస్తూ దయచేసి ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలు దెబ్బ తినకుండా పిఆర్సి. డిఏలు పెండింగ్ బిల్లు లు వెంటనే వచ్చేలా ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు.నూతన సంవత్సర సందర్భంగా జిల్లా శాఖ మంత్రికి శుభాకాంక్షలు తెలిపి మొక్క, మెమెంటో అందచే శారు. మంత్రి ఉపాధ్యాయ బ ృందం కు శుభాకాంక్షలు తెలిపి జిల్లా శాఖ ను సన్మా నం చేశారు.ఈ కార్యక్రమంలో మక్తల్ మండల శాఖ అధ్య క్షులు గోపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బాబు, నారాయణ పేట మండలం అధ్యక్షులు ఎం. రఘువీర్, దామర్గిద్ద మండలం అధ్యక్షులు సత్య నారాయణ రెడ్డి,మాగనూరు మండల అధ్యక్షులు బలరాం, ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, ఉట్కూరు మండల అధ్య క్షులు గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, క ృష్ణ మండల ప్రధాన కార్యదర్శి అజయ్,మరికల్ మండలం ప్రధాన కార్యదర్శి ముస్తఫా, ధన్వాడ మండలం ప్రధాన కార్యదర్శి ఎం. లక్ష్మణ్, నర్వ మండలంఅధ్యక్షులు వెంకటేష్,మక్తల్ మండలం మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర జిల్లా బాధ్యులు నర్సింహా రెడ్డి, విధుర్ కుమార్,సనత్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్, గాయత్రి రమేష్, బాలు రాజు,అనిల్ కుమార్, శివరాజ్, రహీం, వెంకట్ రెడ్డి, మారుతి,, రామ్ కిరణ్, ప్రశాంత్ కుమార్, వరుణ్, వెంకట య్య, కుర్మాయ్య,గురురాజా, అనిత, శ్వేత, రజని, చంద్రకళ, గీత, అశోక్ కుమా ర్, ఆనంద్, తిమ్మప్ప, తీర్మాల రావు, శ్రీనువాసు నాయక్,, చంద్రశేఖర్, రాజశేఖర్, ఆర్ కే. అశోక్, కే. అశోక్, ఆంజనే యులు, నాగరాజు, రఘు వర్మ గౌడ్ పెద్ద మొత్తంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శాంతియుత నిరసన అనుమతికి డీఎస్పీకి వినతి పత్రం



**రేవల్లి, జనవరి 1 (జనంసాక్షి) :** గొల్లపల్లి, చీర్కపల్లి రిజర్వాయర్ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు వనపర్తి జిల్లా డిఎస్పి వెంకటేశ్వర రావ్ ను కలిసి శాంతియుతమైన నిరసన తెలియజేయుటకు గత రెండు రోజుల క్రితం స్థానిక రేవల్లి మండల పోలీస్ స్టేషన్లో అనుమతి కొరకు దరఖాస్తు చేసుకున్నామని, తమకు త్వరగా మైకు పర్మిషన్, టెంటు ఏర్పాటు చేసుకొనుటకు అనుమతి ఇవ్వవలసిందిగా గొల్లపల్లి, చీరకపల్లి రిజర్వాయర్ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు వినతి పత్రం అందజేశారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ



**గుండుమాల్, జనవరి 1 (జనం సాక్షి) :** కొడంగల్ నియోజకవర్గంలోని గుండుమల్ మండలం పెద్దతండ గ్రామపంచాయతీ లో ఇందిరమ్మ చీరలను గ్రామ మహిళా సంఘాలలోని మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీక ృష?, ఉప సర్పంచ్ కె రవి నాయక్, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, కోస్గి సొసైటీ మాజీ సభ్యుడు పెంట్యా నాయక్(స్వామి) మరియు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఏడాదిలో పోరాటాలను ఉధృతం చేయాలి



**వనపర్తి బ్యూరో, జనవరి 1 (జనంసాక్షి) :** నూతన సంవత్సరంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాటాలను ఉధృతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ రమేష్ పిలుపునిచ్చారు. గురువారం వనపర్తి సిపిఐ ఆఫీసులో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ, విద్యార్థులతో కలిసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. నేతలుకేకులు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. విద్యార్థులకు పంపిణీ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందరరేగా రమేష్ మాట్లాడుతూ.. జిల్లావిద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ ఉందన్నారు. ఈ ఏడాది బకాయిలు పూర్తిగా చెల్లించేందుకు పోరాడాలి అన్నారు. పాఠశాలలు కళాశాలలో టీచర్లు, అధ్యాపకులు, భవనాలు, ప్రయోగశాలల కొరత ఉందని తీర్చేందుకు ఉద్యమించాలన్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్ల కొరత ఉందని తీర్చాలన్నారు. వసతులు లేని అద్దె భవనాలలో సంక్షేమ హాస్టల్లో నిర్వహిస్తున్నారని, స్నానాల గదులు మరుగుదొడ్లు, సరైన నీటి వసతి లేక ఇబ్బందులు పడుతున్నారని పరిష్కారానికి ఒత్తిడి పెంచాలన్నారు. అన్ని హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. ఎన్ఎఫ్ఐ డబ్ల్యు నాయకురాలు శిరీష, జ్యోతి, రూప ఏఐఎస్ఎఫ్ నేతలు విజయ్, ప్రకాష్, ఇమ్రాన్, లావణ్య, వెంకటేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితులకు టీపీసీసీ జగ్గారెడ్డి ఆర్థిక సహాయం

**సంగారెడ్డి టౌన్, జనవరి 1 (జనం సాక్షి) :** గుట్కా తినకండి, సిగరెట్ తాగకండి.. క్యాన్సర్ బారిన పడి మీ కుటుంబాలకు అన్యాయం చేయకండి క్యాన్సర్ వ్యాధికి కారణాలు అనేకం... కానీ దురలవాట్ల కారణంగా క్యాన్సర్ బారిన పడకండి, మీ కుటుంబానికి అన్యాయం చేయకండి.

### ప్రజలకు జగ్గారెడ్డి పిలుపు



సంగారెడ్డి నియోజకవర్గం లో క్యాన్సర్ బారిన పడిన నిరుపేదలకు జగ్గారెడ్డి తన సహాయాన్ని కొనసాగిస్తున్నాడు. గతం లో క్యాన్సర్ బారిన పడ్డ వ్యక్తులకు చికిత్స కోసం లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేసిన విషయం తెల్సిందే. తాజాగా క్యాన్సర్ తో బాధ పడుతున్న మరో ఆరుగురికి జగ్గారెడ్డి రెండు లక్షల చొప్పున తక్షణ ఆర్థిక సహాయం గురువారం చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గుట్కా నమలడం కారణంగా అనారోగ్యం భారిన పడ్డ క్యాన్సర్ పేషంట్ పట్ల కాస్త ఆగ్రహం వ్యక్తంచేశారు. గుట్కా, సిగరెట్ తాగడం వంటి దురలవాట్ల కారణంగా క్యాన్సర్ బారిన పడి మీ కుటుంబాలకు అన్యాయం చేయొద్దని హితవు పలికారు. దురలవాట్ల కు దూరంగా ఉండి ఆరోగ్యంగా జీవించాలని ప్రజలను కోరారు.

## జర్నలిస్టులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరిపిన ఎస్పీ




**నారాయణపేట, జనవరి 1 (జనం సాక్షి) :** నారాయణపేట జిల్లా ఎస్పి కార్యాలయంలో గురువారం నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ జర్నలిస్టులతో కలిసి జరుపుకున్నారు. టి యు డబ్ల్యు జే ఎచ్143 యూనియన్ తరపున జిల్లా ఎస్పీ వినిత్ ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ఎస్పి యికేక్ కట్ చేయించారు. విలేకరులకు కేక్ తినిపించి ఎస్పి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం జాతీయ కౌన్సిల్ మెంబర్ వారధి నవీన్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనంత రాం,యూనియన్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్,ఎలక్ట్రానిక్ మీడి యా అధ్యక్షుడు రాజశేఖ ర్,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు విష? వర్ధన్,ఎలక్ట్రానిక్ మీడియా వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ సర్గం, అక్రిడేషన్ కమిటీమెంబర్అంబాదాస్, సంతోష్, అర్షద్, శ్రీనివాస్, క ృష్ణ, మధు, నర్సింహ, రఫీ, లక్ష్మీకాంత్, తాహిర్, నవాజ్, అజర్ పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు అవినీతిపరులను వెంటనే శిక్షించాలి

● రైతు సంఘం రాష్ట్ర నాయకులు జబ్బార్



**వీపనగండ్ల, జనవరి 2 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల పరిధిలోని గోపల్ దీన్నే ఐకెపి కేంద్రంలో జరిగిన వరి ధాన్య కొనుగోలు అవినీతి పరులను వెంటనే శిక్షించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు జబ్బార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.బాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందుకున్న కలెక్టర్ మాట్లాడుతూ తొందరలోనే తప్పు చేసిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేస్తామని అన్నారు.ఈ సందరరేగా జబ్బార్, బాల్ రెడ్డి, కవిత మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన అవినీతిపరులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రంలో అవినీతి సంఘటన వెలుగులోకి వచ్చి నాలుగు రోజులైనా దోషులను గుర్తించలేదని రైతులకు న్యాయం జరగలేదని అన్నారు.వాస్తవాలను నిష్పక్షపాతంగా పరిశీలించి దోషులను గుర్తించి కేసు నమోదు చేయాలని అన్నారు. దోషులను గుర్తించి రైతులకు న్యాయం జరిగే వరకు రైతులను, హింస పెట్టి మహిళా రైతులను సమీకరించి ఆందోళన పోరాటం చేస్తానని అన్నారు.

## రోడ్డు భద్రతా వారోత్సవాలను విజయవంతం చేయాలి



**పెబ్బేరు, జనవరి 1 (జనం సాక్షి) :** రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని పెబ్బేరు మోటార్ వెహికిల్ ఇన్ స్పెక్టర్ వాసుదేవ రావు అన్నారు. గురువారం పెబ్బేరు ఎంవీఐ కార్యాలయంలో పెబ్బేరు ఎస్సై - 2 దివ్య రెడ్డితో కలిసి మాసోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. అతి వేగంగా వాహనాలు నడపరాదని, ప్రతి ఒక్కరు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదని, బైక్ నడిపే వారు హెల్మెట్ ధరించాలని, సెల్ ఫోన్లో మాట్లాడుతూ వాహనం తోలరాదని, కారు నడిపేవారు సీటుబెల్టు పెట్టుకుంటే ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. కార్యక్రమంలో వివిధ యూనియన్ల సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ఉషన్న, ఆఫీసు సిబ్బంది ఉమారాణి, వెంకటేష్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు

● రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**మహబూబ్నగర్ టౌన్చ, జనవరి 1 (జనం సాక్షి) :** గురువారం నూతన సంవత్సరం లో భాగంగా ఆయన బాల సదనం సందర్శించారు. ఈ సందరరేగా చిన్నారులకు పండ్లు అందచేసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారుల, బాలల సంక్షేమం పట్ల జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. బాలల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. వారితో ఆత్మీయంగా ముచ్చటించిన ఆయన అపూర్వ బావి భవిష్యత్ వారి కలలు నెరవేరేలా క ృషి చేయాలని ప్రోత్సహించారు. అనంతరం రెడ్ క్రాస్ సన్నిధి ఆశ్రమం లో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందరరేగా రెడ్ క్రాస్ ద్వారా సన్నిధి ఆశ్రమ బాల,బాలికలకు నోట్ బుక్ లు,పండ్లు, బ్లాంకెట్లు పంపిణీ చేశారు. తర్వాత బ్రహ్మ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందరరేగా కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో రెడ్ క్రాస్ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు

## జనవరి 1 నుంచి 31 వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు




**నాగర్కర్నూల్, జనవరి 1 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ కలెక్టరేట్లో రహదారి భద్రతా కరపత్రాలు, ఫ్లెక్సీల ఆవిష్కరణ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన అవగాహన కరపత్రాల విడుదల, అన్ని మండలాలు, గ్రామాల్లో విస్త ృత రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే అనేక విలువైన ప్రాణాలు కాపాడవచ్చు కలెక్టర్, హెల్మెట్ తప్పనిసరి, మద్యం సేవించి వహనం నడపొద్దు, రాంగ్ రూట్, అతివేగం నివారించాలని ప్రజలకు సూచన ఫిట్నెస్ లేని వాహనాలు, లైసెన్స్ లేని డ్రైవర్లపై ప్రత్యేక ద ృష్టి, పాఠశాలలు, కళాశాలల్లో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు సమిష్టిగా పనిచేయాలి ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు అందరూ భాగస్వాములు కావాలి, కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా రవాణా అధికారి చిన్న బాలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి - చీర్కపల్లి రిజర్వాయర్ ప్రతిపాదన విరమించుకోవాలి



**రేవల్లి, జనవరి 1 (జనంసాక్షి) :** గొల్లపల్లి-చీర్కపల్లి గ్రామాలలో నూతనంగా ఏర్పాటు చేయబోయే రిజర్వాయర్ ప్రతిపాదనను విరమించుకోవాలని గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు, ఆయా గ్రామాల రైతులు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఏదుల మండలంలోని ఏదుల రిజర్వాయర్ చీర్కపల్లి గ్రామ శివారులోనే ఉందని, కొత్తగా ఏర్పాటు చేయబోయే రిజర్వాయర్లో గొల్లపల్లి, చీర్కపల్లి, చెన్నారం, కేశంపేట, కేశంపేట తండా, తల్పునూర్, తల్పునూర్ తండా రైతుల భూములు 1200 ఎకరాల వరకు పూర్తిగా నష్టపోయి, నిరాశ్రయులవుతారని అన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా గొల్లపల్లి, చీర్కపల్లి గ్రామాలలో 100 ఎకరాలు భూసేకరణ ద్వారా ఏదుల రిజర్వాయర్లో అప్ టెక్ స్ట్రక్చర్ (ఓ టీ) తూము ద్వారా 25 కిలోమీటర్ల మేర కెనాల్ తవ్వితే డి8 కెనాల్ కు, బుద్ధారం బ్రాంచ్ కెనాల్, ఘనప సముద్రం వరకు సాగునీరు అందించవచ్చు. దీని ద్వారా రైతులకు తక్కువ నష్టం వాటిల్లుతుంది. వనపర్తి కొల్లాపూర్ నియోజక వర్గాలకు పుష్కలమైన సాగునీరు అందించవచ్చున్నారు.

### ఏదుల రిజర్వాయర్ పనులు పూర్తి చేయాలి

పాలమూరు రంగారెడ్డిలో భాగమైన ఏదుల ఎర్రగట్టు వీరాంజనేయ స్వామి రిజర్వాయర్ ఆఫ్ టెక్ స్ట్రక్చర్ (ఓటి) ద్వారా అయితే 100 ఎకరాలకు మాత్రమే నష్టం జరుగుతుందని అన్నారు. ఒకవేళ గొల్లపల్లి రిజర్వాయర్ ద్వారానే పై ప్రాంతాలకు సాగునీరు అందించే లక్ష్యాన్ని పెట్టుకుని రిజర్వాయర్ నిర్మిస్తే గొల్లపల్లి, చీరకపల్లి, చెన్నారం, కేశంపేట, పాత తండా, తల్పునూర్ తండా గ్రామ పంచాయతీల రైతులు దాదాపుగా 1200 ఎకరాల పైన భూములు కోల్పోయే అవకాశం ఉందని, రెండు గ్రామాల ప్రజలకు పూర్తిగా పునరావసం కల్పించాల్సి వస్తుంది. కావున తక్షణమే ప్రభుత్వం గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ ప్రతిపాదనను విరమించుకొని, పాలమూరు రంగారెడ్డిలో భాగమైన ఏదుల ఎర్రగట్టు వీరాంజనేయ స్వామి రిజర్వాయర్ను పూర్తి చేసి, వనపర్తి కొల్లాపూర్ నియోజక వర్గాలకు సాగునీరు అందించాలని గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు కోరారు.

## కృత్రిమ యూరియా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు



**వీపనగండ్ల, జనవరి 1 (జనం సాక్షి) :** రైతులు పండించే యాసంగి పంటకు సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ అన్నారు.యూరియా కొరత ఉందని వదంతులు రైతులు ఎవరు నమ్మవద్దని ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు.యాసంగిలో పంట సాగు పరిగణలకు తీసుకొని మండలానికి 1977 మెట్రిక్ టన్నుల యూరియా ఇవ్వడం జరిగిందని తెలిపారు. గురువారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఫర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేసి పరిశీలించారు. రైతులు యూరియా కోసం సింగిల్ విండో కార్యాలయం, ఆగ్రో ఫర్టిలైజర్ కేంద్రం,ప్రైవేట్ ఫర్టిలైజర్ దుకాణాలలో ఆధార్ కార్డు, భూమి పట్టా పుస్తకాలను తీసుకొని పేరు నమోదు చేసుకుని యూరియా బస్తాలను తీసుకోవాలని అన్నారు.ఫర్టిలైజర్ దుకాణ యజమానులు యూరియా కృత్రిమ కొరత స ృష్టిస్తే ఎఫ్.సి.ఓ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కలెక్టరేట్ ఉద్యోగులు

- కలెక్టర్ కు బహుమతి అందజేసిన సూపరింటెండెంట్ నాగరాజు



**హనుమకొండ ప్రతినిధి జనవరి 1 (జనం సాక్షి) :** 2026 లో మొదటిరోజు అడుగుపెట్టిన శుభ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను కలెక్టరేట్ ఉద్యోగులు అందరూ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం కలెక్టరేట్ సూపర్డెంట్ నాగరాజు కలెక్టర్ చేసినవి గుర్తుండేలా మెమొరీ ఫ్రేమ్ చేసి బహుమతిగా అందజేయడం జరిగింది. వారికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం కలెక్టరేట్ ఉద్యోగులందరికీ హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ నూతన శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతీయ స్థాయిపోటీలకు విద్యార్థులు ఎంపిక

- విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్



**మహదేవపూర్: జనవరి 1 (జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపికైనదున గురువారం రోజున జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అభినందించారు. మహదేవపూర్ ప్రభుత్వ పాఠశాల చెందిన 9వ తరగతి విద్యార్థి టింగి చందు అండర్ 14 విభాగంలో వాలీబాల్ క్రీడలో నేషనల్స్ కు ఎంపికైన విద్యార్థులు ఈ నెల 5వ తేది నుండి 9వ తేది వరకు ఉత్తరాంచల్ లో జరుగు జాతీయస్థాయి పోటీలలో ఆడనున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి జిల్లావిద్యాధికారి ఎం రాజేందర్ లు విద్యార్థిని అభినందించారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో జరిగిన 7వ భారతీయవిజ్ఞాన సమ్మేళనంలో పాల్గొని ఐ బ్రో కోడింగ్ ప్రదర్శన చేసి పలువురి మన్ననలు పొందిన మాడిగ స్నిగ్ధ, వెలగందుల తణ్మయిలను గైడ్ టీచర్ మధు ను అదేవిధంగా భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో జీవ వైవిధ్యం పరిరక్షణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ చేసిన ప్రభాకర్ రెడ్డిని ఆటలో శిక్షణ ఇచ్చిన పీడీ సిరంగి రమేష్ ను అభినందించారు. నూతన సంవత్సరంలో మీ పాఠశాల విద్యార్థులకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు సైన్స్ లో ఆటల్లో మరిన్ని విజయాలు తీసుకొని రావాలని ప్రశంసలు అందించారు.

## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సోదా



**హనుమకొండ ప్రతినిధి జనవరి 1 (జనం సాక్షి) :** హనుమకొండ నగరంలోని భవాని నగర్ లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి స్వగృహం నందుపరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ నూతన సంవత్సరం లో అడుగు వేసిన శుభ సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి పూల మొక్క బహుమతిగా అందజేసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేకు పరకాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నల్లెల్ల అనిల్ కుమార్, పసుల రమేష్, బండి సదనందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు, పంచగిరి జయమ్మ, నాయకులు దామ అనిల్, ఎండి ఆలీ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు

## కారు, ఆటోలను ఢీకొట్టిన బైకు

- నలుగురికి తీవ్ర గాయాలు
- ఇద్దరి పరిస్థితి విషమం



**ఆత్మకూర్, జనవరి1 (జనంసాక్షి):** పరకాల నుండి హనుమకొండ వైపు వెళ్తున్న కారు, పరకాల వైపు వస్తున్న ఆటోలు కొత్తగట్టు క్రాస్ రోడ్ వద్ద ఎదురుగా ఢీకొట్టడంతో ఆటో పోయి బైక్ను ఢీకొన్న సంఘటనలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. పరకాల నుంచి హనుమకొండ వైపు వస్తున్న ఏ జి 09సి 9909 నెంబర్ గల కార్, హనుమకొండ నుంచి పరకాల వైపు వస్తున్న ఆటోలు ఆత్మకూరు మండలం కొత్తగట్టు సమీపంలో నీ కోళ్ల ఫారం వద్ద కారు ఆటోను ఢీకొట్టడంతో అతివేగంగా ఆటో బైక్ ను ఢీ కొట్టింది. అలాగే కారు మరో ఆటోను ఢీకొట్టడంతో గాల్లోకి ఎగిరిపడ్డార నీ తెలిపారు. తీవ్ర గాయాలైన వారిని వరంగల్ ఎంజిఎం ఆస్పత్రికి తరలించారు. బాలికతో పాటు మరొక వ్యక్తి పరిస్థితి విషమంగా ఉందని తీవ్రంగా గాయపడ్డ సిలువేరు ప్రసంగి ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామానికి చెందిన వ్యక్తి, కురుసపెల్లి పరమేశ్వ లు హన్మకొండ కొత్త బస్టాండ్ సమీపానికి చెందినవారు. శరణ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యుల సూచన మేరకు హైదరాబాదులోని ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు బంధువులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దార్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జాతీయ రహదారి భద్రత ఉత్సవాల గోడప్రతులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ బ్యూరో, జనవరి01, (జనంసాక్షి) జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో జాతీయ రహదారుల భద్రత మాసోత్సవాలు -2026 కు సంబంధించి సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనవరి ఒకటవ తేదీ నుంచి 31 వ తేదీ వరకు జాతీయ రహదారుల భద్రత మాసోత్సవాలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత నియమాల పట్ల ప్రజల్లో అవగాహన కలిగేలా రోజువారిగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ గోడప్రతుల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్టీవో దుర్గాప్రసాద్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, రవాణా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సత్ప్రవర్తనతో జీవితం కొనసాగిస్తే రౌడీ షీట్ తొలగిస్తాం

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రత్ సింగ్
- 5 గురు రౌడీ షీటర్లు, 12 మంది అనుమానితులు, 1 కేడి, 1 డిసి పేర్లు తొలగింపు



**వరంగల్ బ్యూరో, జనవరి 01 (జనం సాక్షి) :** ఎలాంటి చట్టవృతి రేఖ చర్యలకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో జీవితం కోనసాగిస్తే రౌడీ షీట్ నుండి పేర్లను తోలగించబడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలియజేసారు.నూతన సంవత్సరం వేళ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమములో "పరివర్తన" కార్యక్రమము ద్వారా వరంగల్ కమిషనరేట్ పరిధిలోని రౌడీ షీటర్లతో పాటు కేడీలు, అనుమానుతులపై వున్న షీట్లను తోలగిస్తూ జారీ చేసిన ఉత్తర్వు పత్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా రౌడీ షీటర్లతో పాటు కేడీలు, అనుమానుతులకు అందజేశారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో రౌడీ షీటర్లతో పాటు, కేడీలు, అనుమానితుల సుదీర్ఘ కాలంగా జాబితాలో వున్న పేర్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా వృద్ధాప్యంతో పాటు, సత్ప్రవర్తనతో జీవితాలను గడుతున్నట్లుగా ఉన్నతాధికారుల సమీక్ష అనంతరం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గుర్తించబడిన 19 మందిలో 5గురు రౌడీ షీటర్లు, 12మంది అనుమానితులు,కెడీ ఒకరు,డిసి ఒకరిని సంబంధిత పోలీస్ షీట్ల పేర్లను తోలగిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు అందజేసి ప్రస్తుతం ఎలాంటి జీవితాన్ని గడుపుతున్నారని పోలీస్ కమిషనర్ రౌడీ షీటర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడటంతో కారణంగానే మీపై పోలీస్ స్టేషన్లలో షీట్లను తెరవడం జరిగిందని, ప్రస్తుతం మీ ప్రవర్తన బాగుందని విచారించిన అనంతరం మీపై షీట్లను తోలగించడం జరిగిందని. ఇదే రీతిలో భవిష్యత్తులో ఎలాంటి సంఘవ్యతిరేక,చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడకుండా మీ వృత్తులను కోనసాగిస్తూ జీవితాన్ని గడుపుతారని మీపై నమ్మకం వుందని. అలాగే భవిష్యత్తులో ఇదే రీతిలో షీట్లను తోలగించడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్రనాయక్,అదనపు డిసిపి రవి, ఏసిపి దేవిడ్‌రాజు, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, సంజీవ్,మల్లయ్య పాల్గోన్నారు.

## అవినీతి సొమ్ముతో సంతోషంగా ఉండలేరు..

- అవినీతికి పాల్పడను అంటూ సంతకం చేసి ప్రతిజ్ఞ చేసిన కలెక్టర్ స్నేహ శబరీష్..



**హనుమకొండ ప్రతినిధి జనవరి 1 (జనం సాక్షి) :** ఉద్యోగులకు ఇవ్వాల్సిన సాలరీ కంటే రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువగానే ఇస్తోంది.. అయినా అవినీతికి పాల్పడతామంటే చర్యలు కఠినంగా ఉంటాయి.. అవినీతి సొమ్ము ఎంత సంపాదించినా సంతోషంగా ఉండలేరు అన్న విషయాన్ని గుర్తుంచుకోండి.. ఉన్న దాంట్లో సంతృప్తిగా బతకడం నేర్చుకోండి.. అని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రభుత్వ ఉద్యోగులను ఉద్దేశిస్తూ పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా అవినీతి వ్యతిరేక సంస్థ జ్వాల, లోక్సత్తా సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఉదయం కలెక్టరేట్ ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు ప్రభుత్వ ఉద్యోగుల అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బ్యానర్ పై జిల్లా కలెక్టర్ స్నేహ తొలి సంతకం చేసి అవినీతికి పాల్పడనంటూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. అవినీతికి వ్యతిరేకంగా కఠినంగా వ్యవహరిస్తున్నామని, అన్ని కార్యాలయాల్లో సీసీ కెమెరాలు పెట్టామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు జ్వాల సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు లోక్సత్తా వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సుంకరి ప్రశాంత్ మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చి 8 దశాబ్దాలు కావస్తున్నా అవినీతి మాత్రం తగ్గటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గురువారం బాధ్యతలు స్వీకరించిన హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ . రవి, ఎల్బీ కాలేజ్ ఎన్సిసి ఆఫీసర్ కెప్టెన్ ముంద్రాటి సదానందం ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ శ్రీనివాస్. లోక్ సత్తా ఒ జ్వాల సభ్యులు కృష్ణమూర్తి. పొట్లపల్లి వీరభద్ర రావు కామిడి సతీష్ రెడ్డి, బుద్దే సురేష్. శేషిదర్ రెడ్డి.శంకు కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నాయిని దంపతులు



**హనుమకొండ ప్రతినిధి జనవరి 1 (జనంసాక్షి) :** 2026 నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.హనుమకొండ జిల్లా ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో జిల్లా యంత్రాంగం చేపడుతున్న చర్యలను అభినందించారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయం మరింత బలోపేతం కావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- రూ.20కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి పట్టణం కేంద్రంలోని పలు కాలనీలలో చేపడుతున్న అభీవృద్ధి పనూలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 5 ఇంక్లైన్ కమాన్ దగ్గర 7 కోట్ల రూపాయలతో కమ్యూనిటీ హాల్, అంబేద్కర్ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. పెద్దకుంటపల్లిలో 2 కోట్ల రూపాయలతో అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జంగేడులో 50 లక్షల రూపాయలతో వైకుంఠ ధామం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రాంనగర్ కాలనీలో 50 లక్షల రూపాయలతో బొగ్గు లోడింగ్, అన్ లోడింగ్ కార్మికుల యూనియన్ సంక్షేమ భవనం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను మెరుగుపరచడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కమ్యూనిటీ హాల్, అంబేద్కర్ భవనం వంటి ప్రజా ఉపయోగకరమైన నిర్మాణాలు సామాజిక ఐక్యతకు దోహదపడతాయని, అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులతో కాలనీలలో పారిశుద్ధ్యం మెరుగుపడుతుందని తెలిపారు. వైకుంఠ ధామం నిర్మాణంతో అంత్యక్రియల సమయంలో కుటుంబాలకు సౌకర్యం కలుగుతుందని, కార్మికుల యూనియన్ సంక్షేమ భవనం ద్వారా కార్మికుల సమస్యలకు పరిష్కార వేదిక ఏర్పడుతుందని అన్నారు. అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూపాలపల్లి పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొంటూ, ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఏరియా సింగరేణి గనుల బొగ్గు ఉత్పత్తి 57శాతం




**శ్రీరాంపూర్(జనంసాక్షి):** ఏరియా బొగ్గు గనులు డిసెంబర్ నెలలో 57శాతం ఉత్పత్తి సాధించాయని ఏరియా సింగరేణి జిఎం శ్రీనివాస్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ డిసెంబర్ నెలలో భూగర్భ గనుల బొగ్గు ఉత్పత్తి లక్ష్య 25వేల టన్నులకు గాను లక్ష్య 18వేల టన్నుల ఉత్పత్తితో 95శాతం,ఉపరితల గనులు 4లక్ష్యల 65వేల టన్నులకు 2లక్ష్యల 15వేల టన్నులతో 46శాతం ఉత్పత్తి సాధించాయన్నారు.డిసెంబర్ నెలలో ఉపరితల గనులలో 26శాతం ఓబీ వెలికితీయడం,రోడ్,రైలు ద్వారా 3లక్ష్యల 50వేల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని తెలిపారు.డిసెంబర్ నెలలో ఉద్యోగులకు సర్వీస్ లింక్డ్ ప్రమోషన్స్ ఇవ్వడం జరగిందని,వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్పోర్ట్స్ నిర్వహించడం,అంతర్గత ఖాళీల భర్తీకి ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం,సింగరేణి సేవ సమితి ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ కోర్సులను ప్రారంభించడం,కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించడం జరగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం సత్యనారాయణ,డీజీఎం పర్సనల్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి వేతనాన్ని పాఠశాల విద్యార్థులకు కేటాయిస్తాం

- సర్పంచ్ జాడి మాణిక్య శంకరయ్య



**కాసిపేట జనవరి 01 (జనం సాక్షి) :** తన మొదటి వేతనాన్ని పాఠశాల విద్యార్థుల అవసరం నిమిత్తం కేటాయిస్తామని కోమటిచేను సర్పంచ్ జాడి మాణిక్య శంకరయ్య అన్నారు.గురువారం మండలంలోని కోమటి చేను పంచాయతీలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ జాడి మాణిక్య, శంకరయ్యలను ఘనంగా సన్మానించారు. ముందుగా విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులు బోరు నీరు తాగుతున్నారని, సర్పంచి దృష్టికి తీసుకురాడంతో వెంటనే స్పందించి విద్యార్థులకు తన మొదటి వేతనాన్ని పాఠశాలలో వాటర్ ప్యూరిఫైయర్ ( మంచి నీటి యంత్రాన్ని) అందిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. పాఠశాల బలోపేతమే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ గుమ్మడి శంకర్, దుర్గం సురేష్, దాసరి మల్లేష్ , దుర్గం గణేష్, యువజన విభాగం అధ్యక్షులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నెరడిగొండ జనవరి1(జనంసాక్షి):** ఎన్నో ఆశయాన్ని మోసుకోస్తున్న నూతన సంవత్సరాని స్వాగతం పలుకుతూ ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గురువారం రోజున హైదరాబాద్ లోని మాజీ మంత్రి బిఆర్ఎస్ నేత వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పులా బొకేలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## వెండి, బంగారం వర్తక సంఘం అధ్యక్షులుగా కోటగిరి అశోక్ ఎన్నిక



**నిర్మల్ బ్యూరో, జనవరి01 (జనంసాక్షి) :** నిర్మల్ వెండి, బంగారం వర్తక సంఘం అధ్యక్షుడిగా కోటగిరి అశోక్ ఎన్నికయ్యారు. గురువారం పట్టణంలోని సోఫినగర్ విశ్వకర్మ సంఘ భవన్‌లో ఉత్కంఠభరితంగా జరిగిన ఎన్నికల్లో ఆయన తన సమీప ప్రత్యర్థి శ్రీరామోజు భూపేష్‌పై 41 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా ఆదుముళ్ల నర్సయ్య ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులను సంఘ సభ్యులు శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కోటగిరి అశోక్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్న సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధి, వర్తకుల సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెండి, బంగారం వర్తక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా కృషి చేయాలి

● కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి, జనవరి 1 (జనంసాక్షి) :** ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో చివరి వ్యక్తి వరకు అందేలా ఉద్యోగులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు. గురువారం కలెక్టరేట్ లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఉద్యోగులు గత సంవత్సరం ఎలా విధులు నిర్వర్తించారో ఈ నూతన సంవత్సరం ఎలా విధులు నిర్వర్తించాలో సింహలోకనం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాల గురించి అవగాహన తెచ్చుకొని ఎలాంటి లోటు పాట్లు లేకుండా పథకానికి అర్హతలను బట్టి లబ్ధిదారులను గుర్తించాలని అన్నారు.సూర్యాపేట జిల్లాలో ముఖ్యమంత్రి ప్రారంభించిన సన్న బియ్యం, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలను అధికారులు అందరూ కలిసికట్టుగా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం ఏ సంక్షేమ పథకం ప్రవేశపెట్టిన



ఉద్యోగులందరూ కలిసికట్టుగా ఒక టీమ్ లాగా ఏర్పడి పథకం యొక్క ఆశయాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయాలని సూచించారు.అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను గుర్తించి వాటికి తక్షణమే పరిష్కరిస్తే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు.శాఖల అధికారులు, సిబ్బంది ఆలోచనలను ఆచరణలోకి తీసుకొచ్చేలా కార్యచరణ రూపొందించుకోని గందరగోళం లేకుండా సరైన దృష్టితో ముందుకెళ్లాలని సమాజంలో అన్ని వర్గాల వారిని సమానంగా గుర్తించాలని కోరారు. విధులలో అలసత్వంలో గాని,లక్ష్యాన్ని చేరుకునే విషయంలో గాని ఏమైనా తప్పులు జరిగితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. పరిపాలనలో ఉద్యోగులే బలం, బలగమని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో ఉద్యోగులు హార్డ్ వర్క్ చేసుకుంటూ అదనపు సమయం కేటాయించాలని అన్నారు.రైజింగ్ తెలంగాణ 2047లో భాగంగా సూర్యాపేట జిల్లాను ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చేలా ఉద్యోగులు కృషి చేసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అమలు చేయాలని ఆదేశించారు. ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించే ఉద్యోగ భాధ్యతతో పాటు ఆరోగ్యాన్ని, కుటుంబ సభ్యులను జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు.జనవరి 2026 మాసాన్ని రోడ్డు భద్రత మాసంగా గుర్తించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలని కలెక్టరేట్ కార్యాలయంలో రెండు వారాలపాటు హెల్మెట్ లేకపోతే ప్రవేశం లేదని, తదుపరి జరిమానా కూడా విధించడం జరుగుతుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు బాధ్యతగా హెల్మెట్, షీట్ బెల్ట్ ధరించాలని కోరారు.వివిధ సంఘాల డైరీలు, క్యాలెండర్లను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ కె.నరసింహ, అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, జడ్పి డిప్యూటీ సీఈవో శిరీష, ఆర్డీవో జయప్రకాశ్ రెడ్డి, ఆర్డీవోలు సూర్యనారాయణ, శ్రీనివాసులు, వేణుమాధవ్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ వైస్ చైర్మన్‌గా పూనెం చంద్రకళ



**టేకులపల్లి, జనవరి 1 (జనంసాక్షి) :** టేకులపల్లి మండలానికి చెందిన మహిళా జిల్లా కాంగ్రెస్ నాయకురాలు పూనెం చంద్రకళను తెలంగాణ రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ వైస్ చైర్మన్ గా నియామకం పట్ల టేకులపల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ,మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆమెను ఘనంగా సత్కరించి, సన్మానించారు. నియామకపు పట్ల ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గ, రాహుల్ గాంధీ, కే. సి. వేణుగోపాల్, రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు ఈ సందరరేగా కృతజ్ఞతలు తెలిపారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో పూనెం చంద్రకళని, మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షులు భూక్యా దేవానాయక్, మహిళ మండల అధ్యక్షురాలు కోరం మహాలక్ష్మి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బండ్ల రజిని,జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ రసమళ్ళ నరసయ్య, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఎనగంటి అర్జున్ రావు, పెగళ్లపాడు సర్పంచ్ కోరం హనుమంతు, మాజీ సర్పంచ్ బోడ సరిత, సుగుణ, రఫియా బేగం, పోడెం సుమలత, గుమ్మడి శశికళ, దొడ్డ రామయ్య, భూక్యా రవీందర్ సింగ్, భూక్యా గాంధి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీపీ కార్యాలయం చేవెళ్లలోనే ఏర్పాటు చేయాలి

**చేవెళ్ల, జనవరి 1 (జనంసాక్షి) :** అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గ కేంద్రంగా ఉన్న చేవెళ్ల పట్టణంలోనే డీసీపీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని భాజపా చేవెళ్ల మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అతెల్లి అనంత్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం చేవెళ్ల పట్టణం కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మొయినాబాద్‌లో డీసీపీ



కార్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు వస్తున్న ప్రతిపాదన ప్రజలకు ఇబ్బందికరంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. చేవెళ్ల డివిజన్‌కు సంబంధించిన అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఇప్పటికే చేవెళ్లలోనే కేంద్రీకృతమై ఉన్నాయని, అదే తరహాలో డీసీపీ కార్యాలయాన్ని కూడా ఇక్కడే ఏర్పాటు చేయడం సమంజసమని తెలిపారు. చుట్టుపక్కల మండలాలకు చేవెళ్లే ప్రధాన కేంద్ర బిందువుగా ఉండటంతో పాటు రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని, ప్రజలు న్యాయసేవలు, పోలీసు సేవలు సులభంగా పొందేందుకు ఇది అనుకూలమని అన్నారు. డీసీపీ కార్యాలయం చేవెళ్లలో ఏర్పాటు చేస్తే పరిపాలనా సమర్థత పెరగడమే కాకుండా ప్రజలకు సమయం, ఖర్చు కూడా ఆదా అవుతుందని స్పష్టం చేశారు. ఈ అంశంపై అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు తక్షణమే చొరవ తీసుకోవాలని కోరారు. డివిజన్‌కు సంబంధించిన అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఒకే ప్రాంతంలో ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు మరింత సౌలభ్యం కలుగుతుందని, అందువల్ల డీసీపీ కార్యాలయ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కుంచం శ్రీనివాస్ గుప్తా, కృష? గౌడ్, అశోక్, శ్రీకాంత్ రెడ్డి, బండారి చంద్ర శేఖర్ రెడ్డి, పాగ వెంకటేష్, గణేష్, కేశేపల్లి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 325 జర్నలిస్టు కుటుంబాల నివాస హక్కు కోసం రాజీలేని పోరాటం

● రాజ్యాంగపు నాలుగో స్తంభానికి గూడు లేదనటం భావ్యమా..

● నూతన సంవత్సరంలో మంత్రుల మనసులు మారాలని ఆకాంక్ష

● న్యాయం జరిగే వరకు ఉద్యమం ఆగదని టిడబ్ల్యూజేఎఫ్ స్పష్టం

**ఖమ్మం, జనవరి 1 (జనంసాక్షి) :** ప్రజాస్వామ్యానికి కాపలాదారులుగా నిలిచే జర్నలిస్టులకే నేడు నివాస భద్రత లేకపోవడం అత్యంత దురదృష్టకరమని, ఖమ్మంలోని 325 జర్నలిస్టు కుటుంబాల నివాస హక్కు సాధించే వరకు రాజీలేని పోరాటం కొనసాగుతుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఆయన జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడారు. నూతన సంవత్సరం కేవలం క్యాలెండర్ మార్పు మాత్రమే కాదని, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, భద్రత కోసం మరింత దృఢమైన ఉద్యమాలకు నాంది కావాలని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లాలో అర్హులైన 325 మంది జర్నలిస్టులకు 200 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేయడం సహించేది లేదని హెచ్చరించారు. ఇళ్ల స్థలాల అంశంలో పాలకులను, అధికారులను నిత్యం ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం సాగుతున్న పోరాటం రాజకీయ ప్రయోజనాల కోసం కాదని, వ్యక్తిగత లాభాల కోసం కూడా కాదని సంతోష్ చక్రవర్తి స్పష్టంగా తెలిపారు. ఇది సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టుల జీవన భద్రత, వారి కుటుంబాల భవిష్యత్తు కోసం సాగిస్తున్న న్యాయపోరాటమని అన్నారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమవకుండా కొనసాగితే ప్రశ్నించడం జర్నలిస్టు వృత్తి బాధ్యతేనని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కోశాధికారి అరవపల్లి నగేష్ జన్మదిన వేడుకలను కూడా నిర్వహించారు. ఈ సందరరేగా నగేష్ గారికి జిల్లా అధ్యక్షుడు నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఐక్యంగా, సంఘటితంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని టిడబ్ల్యూజేఎఫ్ నాయకత్వం స్పష్టం



చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నానబాల రామకృష?, కోశాధికారి అర్వపల్లి నగేష్, ఉపాధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, సుధాగాని కరుణాకర్, కప్పల మధు గౌడ్, కందరపోయిన నాగకృష, సంతోష్ , సతీష్ , కొదుమూరి భద్రయ్య, ఎలుగోటి వెంకట్, కరాటే వేణు, నాయిని స్వాతి, రాంబాబు, తుమ్మలపల్లి శ్రీనివాస్, షేక్ సోందుమియా, మల్లెల శిల్ప, కుంభం రవికుమార్, మణిదీప్, దిలీప్, తనుష్, వివేక్, నవీన్, అవినాష్, షకీల్, విగ్నేష్, నరేందర్, స్వరకుమార్, కాశీరాం, అఖిల్, రఫీ, భూక్య విగ్నేష్, అశోక్, సందీప్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలుర హాస్టల్ (బి)విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, జనవరి 1 (జనంసాక్షి) :** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన గ్రీటింగ్ కార్డ్స్ పై ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ 'బి' విద్యార్థులు తమ సృజనాత్మక ప్రతిభను చాటుకుంటూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు సంబంధించిన కొటేషన్స్ పొందుపరుస్తూ, స్వయంగా తయారు చేసిన అందమైన గ్రీటింగ్ కార్డులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి దంపతులకు, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి కి, జిల్లా అధికారులు గుడికందుల జ్యోతి, నారీ విజయలక్ష్మి, టీఎన్జీవోస్ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ లకు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు ఎంతో శ్రద్ధతో, కృషితో రూపొందించిన ఈ గ్రీటింగ్ కార్డులు వారిలోని ప్రతిభ, సృజనాత్మకతతో పాటు సామాజిక బాధ్యతను ప్రతిబింబించాయని ఈ సందరరేగా అధికారులు విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. జిల్లాలో హాస్టల్ సంక్షేమ అధికారులు మరియు సిబ్బంది విద్యార్థులకు అందిస్తున్న మార్గదర్శకత్వం, సూర్తిదాయక కార్యక్రమాలు హర్షనీయమని అధికారులు ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి, వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ గుడికందుల జ్యోతి, వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు, సూపర్నిడెంట్స్ రహీముద్దీన్, వెక్కిరాల శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్, ఆఫీస్ సిబ్బంది అస్లాం ఖాన్, శంకర్, రాకేష్,నెల్లూరి నాగేశ్వరరావు, వెంకటరెడ్డి, తిరుపతిరావు, నరేందర్, రమేష్, హనుమంతరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోచంపల్లి మున్సిపల్ డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల

**భూదాన్ పోచంపల్లి, జనవరి 1 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ 2వ సాధారణ ఎన్నికలు 2026 లో భాగంగా భూదాన్ పోచంపల్లి పురపాలక సంఘ పరిధిలోని 13 వార్డులకు సంబంధించి మొత్తం 15,839 మంది ఓటర్లతో కూడిన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను గురువారం మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి విడుదల చేశారు. ఈ డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను మున్సిపల్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాల్లోని నోటీసు బోర్డులపై ప్రజల పరిశీలనార్థం ప్రదర్శించినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో పేరు చేర్పు, తొలగింపు లేదా సవరణలకు సంబంధించి ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే, మున్సిపల్ కార్యాలయంలో లిఖితపూర్వకంగా సమర్పించాలని ఆయన సూచించారు.

## నేడు సూర్యాపేటలో ఎగ్జిబిషన్ ప్రారంభం

**సూర్యాపేట, జనవరి 1 (జనం సాక్షి) :** జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం వెనుక, జమ్మిగడ్డలో నేడు ఎగ్జిబిషన్ ను ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తుమ్మ అప్పిరెడ్డి, అమర్లపూడి బాలశౌరి, ఉమామహేశ్వరరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఎగ్జిబిషన్ ప్రారంభానికి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ , జిల్లా కాంగ్రెస్ నాయకులు కుంభం రాజేందర్ ,యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుమ్మరికుంట్ల వేణు, మాజీ కౌన్సిలర్ బైరు శైలేందర్ గౌడ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు కల్లూరి మురళీ కృష్ణ, మాద నవీన్ లు రానున్నట్లు వారు తెలిపారు.ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఎగ్జిబిషన్ నడుస్తుందన్నారు.ఈ ఎగ్జిబిషన్ లో నిత్యవసర వస్తువులతోపాటు ఇతర దుకాణాల సముదాయం కూడా ఉంటుందన్నారు. సువిశాలమైన ప్రదేశంలో, ఆహ్లాదకరమైన అనువైన వాతావరణంలో నిర్వహిస్తున్న ఎగ్జిబిషన్ ను పట్టణ,పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## హాలియా మున్సిపాలిటీ ఓటర్ల జాబితా సిద్ధం



**హాలియా, జనవరి 1 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేయబడిన హాలియా మున్సిపాలిటీ ఓటర్ల జాబితా ను మున్సిపల్ అధికారులు విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేయబడిన హాలియా మున్సిపాలిటీ ఓటర్ల జాబితా ను మున్సిపల్ అధికారులు విడుదల చేశారు. త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఓటర్ల జాబితాను విడుదల చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రామదుర్గా రెడ్డి తెలిపారు. గడచిన శాసనసభ నియోజకవర్గ నియోజకవర్గ ఓటర్ల జాబితా ఆధారంగా ఇట్టి డ్రాఫ్ట్ ను విడుదల చేశారు. హాలియా మున్సిపాలిటీలో మొత్తం ఓటర్లు 12,807 మంది ఉండగా.. ఇందులో పురుష ఓటర్లు 6270 మంది, మహిళా ఓటర్లు 6529 ఓటర్లు, ఇతరులు ఇద్దరు ఉన్నట్లు అధికారులు డ్రాఫ్ట్ లో దృవీకరించారు. 12 వార్డులకు ఓటరు జాబితాను సిద్ధం చేసినట్లు మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు. ఓటర్ జాబితా పై అభ్యంతరాల నేపథ్యంలో ఈనెల 5వ తేదీన అఖిలపక్ష పార్టీల సమావేశం నిర్వహించనున్నారు. జనవరి 06న జిల్లా స్థాయి సమావేశం నిర్వహించి 10వ తేదీన తుది జాబితాను విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆయా వార్డుల వారిగా ఓటర్లు తమ ఓటర్ జాబితాలను పరిశీలించి ఏవైనా అభ్యంతరాలు ఉన్నచో వెంటనే సంబంధిత కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు.

### మహిళా ఓటర్లే అధికం..

హాలియా మున్సిపాలిటీలో పురుష ఓటర్ల కన్నా మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. జాబితా ఆధారంగా హాలియా మున్సిపాలిటీలో పురుషుల కన్నా 259 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. గదిచిన ఎన్నికల్లో ఇబ్రహీంపేట తో కలిపి 12 వార్డులు ఉండగా గత సంవత్సరం ఇబ్రహీంపేట గ్రామాన్ని గ్రామపంచాయతీగా విభజించడంతో తిరిగి పునర్విభజన చేపట్టి 12 వార్డులుగా తయారు చేశారు.

## మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం

● భుజాలపైనే స్మశాన వాటికకు పార్థివ దేహం

**భూదాన్ పోచంపల్లి, జనవరి 1 (జనం సాక్షి) :** భూదాన్ పోచంపల్లి మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా, సుమారు ఒక కిలోమీటర్ దూరం వరకు పార్థివ దేహాన్ని భుజాలపైనే మోసుకెళ్లాల్సిన దారుణ ఘటన మున్సిపల్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గురువారం ఉదయం మున్సిపల్ పరిధిలోని గోరుకంటి రేణుక



ఆకస్మికంగా మృతి చెందింది. అంత్యక్రియల కోసం మున్సిపల్ కార్యాలయ పరిధిలోని స్వర్గపురి రథం పంపించాలని కుల పెద్దలు, స్థానికులు మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చారు. రథం పంపిస్తామని అధికారులు హామీ ఇచ్చినప్పటికీ, చివరి వరకు అందుబాటులోకి రాలేదు. అంత్యక్రియలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాక కూడా రథం రాకపోవడంతో బంధువులు మళ్లీ మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించారు. అయితే, డబ్బుల కోసమై అదే స్వర్గపురి రథాన్ని ఇతర గ్రామానికి పంపించినట్లు తెలిసింది. దీంతో ఎలాంటి మార్గం లేక పార్థివ దేహాన్ని భుజాలపైనే స్మశాన వాటికకు తరలించాల్సి వచ్చింది. మున్సిపల్ పరిధిలో ఎవరు మృతి చెందినా వారి అంత్యక్రియలకు స్వర్గపురి రథం పంపించడం అధికారుల బాధ్యత. కానీ, మెయింటెనెన్స్ పేరుతో ఇతర గ్రామాలకు వాహనాలను పంపుతూ, మున్సిపల్ పరిధిలోని నిరుపేద కుటుంబాలను పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బుకే ప్రాధాన్యం ఇస్తూ ప్రజల గౌరవాన్ని తుంగలో తొక్కుతున్నారని తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనపై వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ పరిధిలోని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లు

● అధికారులకు దిశ నిర్దేశం చేసిన మంత్రి తుమ్మల

**భద్రాచలం, జనవరి 1 (జనంసాక్షి) :** దక్షిణ అయోధ్యగా బాసిల్లుతున్న భద్రాచలం క్షేత్రంలో 2027 జూన్ 26 నుండి జూలై 07 వరకు గోదావరి పుష్కరాలు జరగనున్నాయి. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతంలోని గోదావరి నదిలో పవిత్ర స్నానాలు ఆచరించే ఒక ముఖ్యమైన పవిత్ర ఉత్సవం ఈ గోదావరి పుష్కర ఉత్సవాలు. కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది. ఇందుకు సంబంధించి దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్ తో ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అందుకు సంబంధించిన ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలపై సమీక్ష నిర్వహించారు. అదేవిధంగా దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాచలం రామాలయ అభివృద్ధి మాస్టర్ ప్లాన్ పై సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖల సమన్వయంతో అతి త్వరలో మరొక సమావేశం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం రంగం సిద్ధం చేసింది. భద్రాచల రామాలయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా 34 కోట్లతో భూ సేకరణ పూర్తి చేయగా ఆలయ మాడవీధుల విస్తరణ ప్రాకారాల నిర్మాణం ఆగమ శాస్త్రం ప్రకారం సంబంధిత ఆర్కిటిక్ ఇచ్చిన డిజైన్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం పొందిన తర్వాత రామాలయ క్షేత్ర అభివృద్ధికి అడుగులు పడతాయని ఇటీవల జరిగిన సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. మాస్టర్ ప్లాన్ నమోనా ప్రకారం ఆలయ పున నిర్మాణానికి దోహదపడుతుందని, దాని ప్రకారంగా అభివృద్ధి చేస్తే క్షేత్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. అలనాడు భక్త రామదాసు కాలంలో రామాలయం నిర్మాణం జరగగా పెరుగుతున్న భక్తుల సౌకర్యార్థం దశలవారీగా ఆలయ విస్తరణ పనులు చేపట్టగా రానున్న రెండేళ్లలో మరింత అభివృద్ధి చేసేందుకుగాను అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు, త ద్వారా భద్రాచల ఆలయ కీర్తి ధ్వనించేలా చేస్తామని అన్నారు. 2027 జూలై 23 నుంచి 12 రోజులపాటు జరిగే గోదావరి పుష్కరాలకు లక్షలాదిమంది భక్తులు వస్తారని అందుకు తగ్గట్టుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్నానం ఘట్టాలు ఏర్పాటు, వసతి కేంద్రాలు పూర్తి చేయడంతో పాటు మెడికల్ క్యాంపులు, పారిశుధ్యం, త్రాగునీరు, రవాణా సౌకర్యాలు సైతం దృష్టిలో పెట్టుకుని ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని సమావేశంలో తెలిపారు. 2003-2015 లో గోదావరి పుష్కరాల సమయంలో తానే మంత్రిగా ఉన్నానని తన అనుభవాలను అధికారులకు వివరించి, పారిశుధ్యం ఇతర విషయాలలో అప్రమత్తంగా ఉండేందుకు అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకొని పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేసేందుకు తాను దిశా




నిర్దేశం చేసినట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఏది ఏమైనా భద్రాద్రి రామయ్య ఆలయం పుష్కరాల ఏర్పాట్లను దృష్టిలో పెట్టుకొని తద్వారా ఈ క్షేత్రానికి మరింత శోభను సంతరించుకోవడానికి ఇప్పటికే ప్రభుత్వం దేవదాయ శాఖ, దేవస్థానం అందుకు పైన ఏర్పాట్లు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలు సందరరేగా చేపట్టాల్సిన ముందస్తు ప్రణాళికలపై దేవాదాయ శాఖ కమిషనర్ కు తన అనుభవాలను మంత్రి తుమ్మల వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరగనున్న పుష్కరాల నిర్వహణ ప్రభుత్వ ప్రతిష్ట మరింత పెంచేలా, అందరి మన్ననలు పొందేలా ఏర్పాట్లు చేస్తామని ఆయన అన్నారు.




# ఆధార్ యాప్ ద్వారా అడ్రస్ చేంజ్

**న్యూఢిల్లీ:** ఆధార్ కార్డులో చిరునామా మార్చుకోవాలంటే.. ఒకప్పుడు మీసేవ లేదు ఆధార్ సెంటర్లకు వెళ్లాల్సి వచ్చేది. అయితే ఇప్పుడు టెక్నాలజీ పెరగడంతో.. ఇంట్లో కూర్చునే అడ్రస్ మార్చేసుకోవచ్చు. ఇప్పుడు ఆధార్ యాప్ ద్వారా కూడా దీనిని అప్డేట్ చేసుకోవచ్చు. ఆధార్ కార్డులో చిరునామా



మార్చుకోవడానికి గుర్తింపు కార్డుగా.. రేషన్ కార్డు, ఓటర్ ఐడీ, బ్యాంక్ పాస్‌బుక్, పాస్‌పోర్ట్, ఎలక్ట్రిసిటీ బిల్లు మొదలైనవాటిలో ఎదో ఒకటి కావాలి. యాప్ స్టోర్ నుంచి ఆధార్ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోవాలి. యాప్ ఇన్‌స్టాల్ చేసుకున్న తరువాత.. ఆధార్ నెంబర్ ఓటీపీ నెంబర్ ద్వారా రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి. తరువాత కెమెరా స్క్రీన్‌లో.. మీ ముఖాన్ని చూపిస్తూ, గ్రీన్ లైట్ వచ్చేవరకు చూడాలి. అప్పుడప్పుడు కళ్ళుమూసి తెరవాలి. ఫేస్ డిటెక్షన్ పూర్తయిన తరువాత.. హెూమ్ పేజీకి వెళ్తారు. అక్కడ సర్వీసెస్ విభాగంలో.. మై ఆధార్ అప్‌డేట్ సెలక్ట్ చేసుకోవాలి. అక్కడ మీ దగ్గర ఏ డాక్యుమెంట్ అందుబాటులో ఉందో ఎంచుకుని.. కంటిన్యూ చేయాలి. డాక్యుమెంట్ అప్లోడ్ చేసిన తరువాత వివరాలను ఫిల్ చేయాల్సి ఉంటుంది. అయితే ప్రస్తుతం ఆధార్ కార్డులో ఉన్న చిరునామా కనిపిస్తుంది, కాబట్టి మీరు మార్చాలన్న కొత్త చిరునామా ఎంటర్ చేసి కంటిన్యూ చేయాలి. మీరు 'ప్రొసీడ్ టు ఫేస్ అథెంటికేషన్' క్లిక్ చేస్తే, మీ ముఖం మళ్లీ ధ ృవీకరించబడుతుంది. ఇవన్నీ పూర్తయిన తరువాత .. ఆన్‌లైన్‌లో 75 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది.

## కమర్షియల్ గ్యాస్ గుదిబండ

భారీగా పెరిగిన వాణిజ్య సిలిండర్ ధరలు


**న్యూఢిల్లీ:** 2026 సంవత్సరం మొదటి రోజు భారతదేశం అంతటా.. హెూటళ్ళు, రెస్టారెంట్లు, సర్వీస్ ఆపరేటర్లకు షాక్ తగిలింది. ఎందుకంటే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు.. ఎల్‌పీజీ కమర్షియల్ గ్యాస్ ధరను రూ.111 పెంచాయి. తాజా సవరణతో.. దేశ రాజధానిలో 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర రూ.1,691.50కి (గతంలో రూ. 1,580.50 గా ఉండేది) పెరిగింది. ముంబైలో కూడా ఇదే విధంగా రూ.1,531.50 నుంచి రూ.1,642.50కి పెరిగింది. కోల్‌కతాలో ధర రూ.1,684 నుంచి రూ.1,795కి పెరిగింది. చెన్నైలో అత్యధిక ధరలు (రూ.1,739.50 నుంచి రూ.1,849.50కి) నమోదయ్యాయి. ధరలు పెరగడం వల్ల.. రోజువారీ కార్యకలాపాలకు గ్యాస్‌పై ఎక్కువగా ఆధారపడే వ్యాపారాలకు నిర్వహణ ఖర్చులను గణనీయంగా పెంచే అవకాశం ఉంది. అయితే గృహ వినియోగం కోసం ఉపయోగించే 14.2 కేజీల సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పులు చేయలేదు.



# ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు..

## ఐటీసీ షేర్లు 9% డౌన్

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. మార్కెట్‌ను ముందుకు నడిపించే అంశాలేవీ లేకపోవడంతో సందడి వాతావరణం పెద్దగా కనిపించలేదు. సిగరెట్లపై ఫిబ్రవరి 1 నుంచి 40 శాతం జీఎస్టీ అమలౌతుందని కేంద్రం నిర?యం తీసుకోవడంతో ఐటీసీ షేర్లు 9 శాతం మేర కుంగాయి. ఏజీఆర్ బకాయిలపై కేంద్ర క్యాబినెట్ మారటోరియం ప్రకటన నేపథ్యంలో వొడాఫోన్ ఐడియా షేర్లు నేడు 8 శాతం మేర లాభపడ్డాయి. సెన్సెక్స్ ఉదయం 85,255.55 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 85,220.60) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభనష్టాల మధ్య ఓ మోస్తరు శ్రేణిలోనే చలించింది. చివరికి 32 పాయింట్ల నష్టంతో 85,188.60 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 16.95 పాయింట్ల లాభంతో 26,146.55 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 89.98గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఐటీసీ, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్



పెయింట్స్, బీఈఎల్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఎన్టీపీసీ, ఎటెర్నల్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్అండ్‌టీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 60.79 డాలర్లు, బంగారం 4317 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.

# పాన్-ఆధార్ లింక్ నుంచి క్రెడిట్ స్కోర్ వరకు..

**జనంసాక్షి:** 2025 ముగియడంతో.. 2026 ప్రారంభం నుంచి అనేక మార్పులు అమలులోకి వచ్చాయి. ఇందులో ముఖ్యంగా బ్యాంకింగ్ నిబంధనలు, ఇంధన ధరలు, వివిధ ప్రభుత్వ పథకాలు ఉన్నాయి. ఇవి జీతం పొందే వారిని, యువత, సాధారణ ప్రజలను ప్రభావితం చేస్తాయి. కొత్తగా వచ్చిన రూల్స్ గురించి వివరంగా.. పాన్ కార్డును.. ఆధార్ కార్డుతో లింక్ చేయడానికి 2025 డిసెంబర్ 31న చివరి తేదీగా



ప్రకటించారు. ఈ గడువును పెంచు తున్నట్లు కేంద్రం అధికారికంగా ప్రకటించలేదు. కాబట్టి నేటి నుంచి పాన్ - ఆధార్ లింక్ చేయడం కుదరదు. దీనివల్ల ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్‌ను ఫైల్ చేయలేరు. ట్యాక్స్ రిఫండ్‌ను అందుకోలేరు. అలాగే ఇతర బ్యాంకింగ్, షేర్ మార్కెట్ ట్రేడింగ్, ఇతర ఆర్థిక కార్యకలాపాల్లోనూ ఇబ్బందులు తప్పవు. ఇప్పటివరకు బ్యాంకులు ప్రతి 15 రోజులకు ఒకసారి సిబిల్ స్కోర్ అప్డేట్ చేసేవి. ఇప్పుడు క్రెడిట్ బ్యూరోలు ఇప్పుడు ప్రతి వారం కస్టమర్ డేటాను రిఫ్రెష్ చేస్తాయి. అంటే.. లోన్ చెల్లింపుల లేదా డిఫాల్ట్‌లు మీ క్రెడిట్ స్కోర్‌లో చాలా వేగంగా ప్రతిబింబిస్తాయి. 2026 సంవత్సరం మొదటి రోజు నుంచి ఎల్‌పీజీ కమర్షియల్ గ్యాస్ ధర రూ.111 పెరిగింది. తాజా సవరణతో.. దేశ రాజధానిలో 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర రూ.1,691.50కి (గతంలో రూ. 1,580.50 గా ఉండేది) పెరిగింది. కొత్త ధరలు ఈ రోజు నుంచే అమలులోకి వస్తాయి. మోసాలను అరికట్టడానికి బ్యాంకులు లావాదేవీలపై కఠినమైన తనిఖీలను, వాట్సాప్, టెలిగ్రామ్ వంటి మెసేజింగ్ యాప్‌లకు మరింత బలమైన సిమ్ ధ ృవీకరణ నిబంధనలను అమలు చేస్తాయి. భారత ప్రభుత్వం పథకం కోసం కొత్త రైతు ఐడీ వ్యవస్థను ప్రవేశపెట్టింది. ఈ డిజిటల్ ఐడీ.. రైతుల భూమి రికార్డులు, పంట సమాచారం, ఆధార్ %ం% బ్యాంక్ వివరాలు అనుసంధానించబడి ఉంటాయి.

## ఆర్థిక వ్యవస్థలో భారత్.. జర్మనీని అధిగమించాలంటే?

2025 చివరి నాటికి భారతదేశం జపాన్‌ను అధిగమించి.. ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఆర్థిక సమీక్ష ప్రకారం..ఇండియా జీడీపీ 4.18 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇక మన దేశం ముందున్న టార్గెట్ జర్మనీని అధిగమించడమే.అమెరికా, చైనా, జర్మనీ తర్వాత నాలుగవ స్థానంలో నిలిచిన భారత్.. ఇప్పుడు ప్రపంచంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటి. ఇప్పుడు నాలుగవ స్థానం నుంచి జర్మనీని అధిగమించి.. మూడో స్థానంలోకి చేరుకోవడానికి గట్టిగా క ృషి చేయాలి. దేశం మరింత సమ ృద్ధిగా మారాలి. 2030 నాటికి భారత్ తన లక్ష్యాన్ని చేరుకుంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.


లక్షలాది ఉద్యోగాలు అవసరం


జనాభా పరంగా.. భారతదేశం 2023లో దాని పొరుగు దేశమైన చైనాను అధిగమించి అత్యధిక జనాభా కలిగిన దేశంగా నిలిచింది. అయితే ప్రస్తుతం ఆర్థిక వ్యవస్థలో మాత్రం నాలుగవ స్థానంలో నిలిచింది. ప్రపంచ బ్యాంకు గణాంకాల ప్రకారం.. 2024లో భారతదేశ తలసరి జీడీపీ 2,694 డాలర్లుగా ఉంది. ఇది జపాన్ కంటే 12 రెట్లు, జర్మనీ కంటే 20 రెట్లు తక్కువ. ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. భారతదేశంలోని 1.4 బిలియన్ల జనాభాలో నాలుగో వంతు కంటే ఎక్కువ మంది 10-26 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు ఉన్నారు. కాబట్టి దేశం లక్షలాది మంది యువ గ్రాడ్యుయేట్లకు మంచి జీతంతో కూడిన ఉద్యోగాలను స ృష్టించాల్సిన అవసరం ఉంది.

# యూపీఐ రికార్డ్

## డిసెంబర్‌లో ఎన్ని కోట్లంటే..

భారతదేశంలో డిజిటల్ పేమెంట్స్ చేసేవారి సంఖ్య విపరీతంగా పెరిగింది. దీంతో ప్రతి నెలలో జరుగుతున్న యూపీఐ లావాదేవీలు ఎక్కువవుతున్నాయి. గత నెలలో (డిసెంబర్ 2025) కూడా యూపీఐ లావాదేవీలు భారీగా పెరిగాయని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) విడుదల చేసిన గణాంకాలు వెల్లడించాయి. డిసెంబర్ 2025లో జరిగిన మొత్తం యూపీఐ లావాదేవీలు 21.6 బిలియన్లు. వీటి విలువ రూ.27.97 లక్షల కోట్లు. గతేడాదితో పోలిస్తే లావాదేవీలు 29 శాతం పెరిగింది. కాబట్టి మొత్తం మీద ఇప్పటి వరకు నమోదైనవాటిలో ఇదే అత్యధికం కావడం గమనార్హం. నవంబర్‌లో జరిగిన లావాదేవీలు 20.47 బిలియన్లు.






## ఎయిరిండియా పైలట్ నిర్వాకం, ఆందోళనలో ప్రయాణికులు

**న్యూఢిల్లీ:** విమాన ప్రమాదాలు, ఇండిగో సంక్షోభంతో విమానాల రద్దు లాంటి అనేక ఇబ్బందులతో విమాన ప్రయాణ మంటేనే ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాల్సి పరిస్థితి ప్రయాణికులది. తాజాగా జరిగిన మరో సంఘటన విమాన ప్రయాణికుల గుండెల్లో రైళ్లు పరుగెట్టిస్తోంది. వాంకోవర్ విమానాశ్రయంలో ఎయిరిండియా పైలట్ బుక్ అయ్యాడు. స్టోరీ ఏమిటీ అంటే...బ్రిటిష్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, ఫెస్టివ్ మూడ్‌లో ఉన్న పైలట్ మద్యం సేవించి వాంకోవర్‌నుంచి ఢిల్లీకి బయలు దేరిన బోయింగ్ విమానంలో విధులకు సిద్ధ మవ్వడం. విమానంలో పైలట్ భద్రతా ప్రోటోకాల్ పరీక్షల్లో పట్టుబడ్డాడు. ఆల్కహాల్ వాసన వస్తున్నట్లు గమనించిన సిబ్బంది ఈ విషయాన్ని కెనడియన్ అధికారులకు నివేదించారు. వారు తక్షణమే పైలట్‌ను బ్రీత్ అనలైజర్ పరీక్షలో పట్టుబడ్డాడు. దీంతో అతని విధుల్లోకి తీసుకున్నారు. దీంతో విమానాన్ని రెండు గంటల పాటు నిలిపి వేశారు. విషయం తెలిసి ప్రయాణీకులు ఆందోళన పడ్డారు. 2025 డిసెంబరు 23న సంఘటన చోటు చేసుకుంది. పైలట్ వ్యవహారం బయటపడటంతో ఎయిరిండియా ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసింది. నలుగురు పైలట్లు రెండు షిఫ్ట్‌లతో నడిచే ఈ అల్ట్రా-లాంగ్-హాల్ విమానం స్థానిక సమయం సాయంత్రం 5 గంటలకు బయలు దేరింది. షెడ్యూల్ కంటే దాదాపు రెండు గంటలు ఆలస్యంగా బయలుదేరి, వియన్నాలో కొత్త సిబ్బందితో ఢిల్లీకి బయలుదేరింది. దీనిపై ఎయిరిండియా తీవ్రంగా స్పందించింది. పైలట్‌ను ఢిల్లీకి తరలించి, దర్యాప్తు చేపట్టింది. జీరో-టాలరెన్స్ తమ విధానమని, నిబంధనల ఉల్లంఘనను సహించబోమని ఎయిరిండియా తెలిపింది. ప్రయాణీకులు కలిగిన అసౌకర్యానికి విచారం వ్యక్తం చేసింది. అలాగే ఈ విషయాన్ని ఎయిర్‌లైన్ రెగ్యులేటరీ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్‌కి నివేదించింది. మరోవైపు పైలట్ విమానాశ్రయంలో అనుకోకుండా మద్యం తాగాడని కొందరు చెప్పగా, మరికొందరు బాటిల్స్‌ను సందర్శించగా అతనికి మద్యం వాసన వచ్చిందని చెబుతున్నారు.





# న్యూ ఇయర్‌లో విషాదం

## అగ్నికీలల్లో చారిత్రాత్మక వోండెల్కెర్క్ చర్చి


నూతన సంవత్సర వేడుకల సమయంలో నెదర్లాండ్స్ రాజధాని ఆమ్‌స్టర్‌డామ్‌లోని చారిత్రక చర్చి భారీ అగ్నిప్రమాదానికి గురైంది. ఒక్కసారిగా భారీ మంటలు వ్యాపించడంతో చర్చి భవనానికి తీవ్ర నష్టం జరిగినట్లు స్థానిక అధికారులు తెలిపారు. 19వ శతాబ్దం ఈ చర్చికి సంబంధించి 50 మీటర్ల (164 అడుగుల) టవర్ కూలిపోయింది.

పైకప్పు తీవ్రంగా దెబ్బతింది

గురువారం తెల్లవారుజామున చారిత్రాత్మక వోండెల్కెర్క్ (వోండెల్ చర్చి)లో సంభవించిన ఈ అగ్నిప్రమాదంలో ఉవ్వెత్తున అగ్ని కీలలు ఎగసిపడ్డాయి. కొన్ని గంటల్లోనే, 154 సంవత్సరాల పురాతన స్మారక చిహ్నంలో భాగమైన చర్చి టవర్ పూర్తిగా కూలిపోవడం తీవ్ర దిగ్భ్రాంతి రేపింది. మొత్తం నిర్మాణం కూలిపోయే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. అగ్నిమాపక సిబ్బందికి మంటలను అదుపు చేయడం కష్టంగా మారింది. న్యూ ఇయర్ సంబరాల్లో మునిగితేలుతున్న నగరం అంతటా తీవ్ర గందర గోళం ఏర్పడింది. అత్యవసర హెచ్చరికలు జారీ చేశారు. దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు లేదు. అయితే ఈ ప్రమాదానికి కారణాలు ఏంటి అనేదింకా తెలియరాలేదు.

వోండెల్కెర్క్ చర్చిని ఎప్పుడు నిర్మించారు

1872లో వోండెల్కెర్క్ చర్చ్ నిర్మితమైంది. దీనిని ప్రసిద్ధ డచ్ ఆర్కిటెక్ట్ పియరీ క్యూపర్స్ రూపొందించారు. 1970లో పునరుద్ధరించారు. 1977 వరకు రోమన్ కాథలిక్ చర్చిగా పనిచేసింది.



# మరో హిందువుపై దాడి



**ఢాకా:** బంగ్లాదేశ్‌లో మైనార్టీలుగా ఉన్న హిందువులే లక్ష్యంగా జరుగుతున్న దాడులు తీవ్ర ఆందోళన రేకెత్తిస్తున్నాయి. మొహమ్మద్ యూనస్ సారథ్యంలోని తాత్కాలిక ప్రభుత్వ వైఖరితో హిందువులకు రక్షణ కరువైందన్న వాదనలకు మరింత బలం చేకూరేలా మరో ఘటన చోటు చేసుకుంది. తాజాగా మరో హిందూ వ్యక్తిపై దాడి జరిగింది. హింసాత్మక ఘటనలకు పాల్పడుతున్న ఒక వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు కలిసి.. ఖోకాన్ దాస్ అనే వ్యక్తిని తీవ్రంగా గాయపరిచారు. ఖోకాన్ దాస్‌కు నిప్పంటించి హత్య చేసే యత్నం చేశారు. 50 ఏళ్లకు పైగా ఉన్న ఖోకాన్ దాస్.. ఇంటికి వెళుతున్న సమయంలో ఈ దారుణం చోటు చేసుకుంది. షరియత్ పూర్ జిల్లాలో డిసెంబర్ 31వ తేదీన జరిగిన ఈ ఘటన మరోసారి బంగ్లాదేశ్‌లో ఉంటున్న మైనార్టీ హిందువుల భవిష్యత్తుపై సవాల్ విసురుతోంది. బంగ్లాదేశ్‌లో ఇటీవల హింసాత్మక ఆందోళనలు మొదలైన తర్వాత హిందువులపై దాడి జరగడం ఇది నాల్గోసారి. డిసెంబర్ 24వ తేదీన కాళీమోహన్ ఏరియాలో అమృత్ మొండల్(29) అనే హిందూ యువకుడిపై దాడి జరగ్గా, డిసెంబర్ 18వ తేదీన దీపూ చంద్రదాస్ అనే 25 ఏళ్ల హిందూ యువకుడిని దారుణంగా హత్యచేశాయి అల్లరిమూకలు. డిసెంబర్ 29వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు మెమిన్‌సింగ్ జిల్లాలోని మెహ్రాబారీ ప్రాంతంలోని సుల్తానా స్వెట్టర్స్ లిమిటెడ్ వద్ద పరిశ్రమ వద్ద సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేసే 42 ఏళ్ల బజేంద్ర బిశ్వాస్ హత్యకు గురయ్యాడు. తోటి సెక్యూరిటీ గార్డ్ అయిన 29 ఏళ్ల నోమన్ మియా తన సర్వీస్ షాట్‌గన్‌తో కాల్చిచంపాడు.

## ఆ దేశాల్లో కానరాని సంబరాలు.. కారణమిదే..

ప్రపంచవ్యాప్తంగా అత్యధిక దేశాల్లోని ప్రజలు జనవరి ఒకటవ తేదీన నూతన సంవత్సర వేడుకలను జరుపుకుంటారు. ఆరోజు విందు వినోదాలతో వేడుకలు చేసుకుంటారు. అయితే అన్ని దేశాల్లోనూ జనవరి ఒకటి నూతన సంవత్సర ఆరంభం కాదు. కొన్ని దేశాల్లో తమ సంస్క ృతులు, ప్రాచీన క్యాలెండర్లు, చంద్రుని గమనం (లూనార్ సైకిల్) ఆధారంగా వేర్వేరు తేదీలలో కొత్త ఏడాదిని స్వాగతిస్తారు. నూతన సంవత్సర వేడుకలు వందల ఏళ్ల నాటి సంప్రదాయాలకు ప్రతిరూపాలు. చైనీస్ నూతన సంవత్సరం సాధారణంగా ఫిబ్రవరి 17 నుండి మార్చి 3 మధ్య వస్తుంది. ఏకంగా 15 రోజుల పాటు వేడుకలు జరుగుతాయి. ఆ రోజుల్లో డ్రాగన్ డ్యాన్స్‌లు, ఎరుపు రంగు లాంతర్లు, కుటుంబ విందులతో చైనా కళకళలాడుతుంది. ప్రతి ఏటా ఒక జంతువును 'రాశి' గా పరిగణించడం వీరి ప్రత్యేకత. కొరియాలో 'సోల్లాల్' పేరుతో మూడు రోజుల పాటు నూతన సంవత్సర వేడుక నిర్వహిస్తారు. 2026, ఫిబ్రవరి 17న ఇది మొదలుకానుంది. ఈ సందర్భంగా అక్కడి వారంతా 'టెక్‌గుక్' అనే రైస్ కేక్ సూప్‌ను సేవిస్తారు. ఇది తింటే వయస్సు ఒక ఏడాది పెరుగుతుందని వారు నమ్ముతారు.

దేశవ్యాప్తంగా వాటర్ ఫైట్

థాయిలాండ్‌లో ఏప్రిల్ 13 నుండి 15 వరకు 'సోంగ్‌క్రాన్' పేరిట నూతన సంవత్సర



వేడుకలు జరుగుతాయి. ఒకరిపై ఒకరు నీళ్లు చల్లుకుంటారు. దేశవ్యాప్తంగా వాటర్ ఫైట్ నిర్వహిస్తారు. ఇది చెడును కడిగివేస్తుందని వారు భావిస్తారు.

నిశ్శబ్ద స్వాగతం

బాలిలో 'న్యేపి' అనే నిశ్శబ్ద వేడుక జరుగుతుంది. 2026 మార్చి 19న జరగబోయే ఈ వేడుకలో భాగంగా 24 గంటల పాటు ద్వీపం మొత్తం నిశ్శబ్దంగా మారుతుంది. విమానాలు, ట్రాఫిక్, లైట్లు, శబ్దం ఏమీ ఉండవు. ప్రజలంతా ప్రశాంతంగా మెలగుతూ ధ్యానంలో కాలం గడుపుతారు.

## హిమాచల్ ప్రదేశ్‌లో భారీ పేలుడు

**సోలన్ జిల్లా:** హిమాచల్ ప్రదేశ్‌లో పేలుడు సంభవించింది. సోలన్ జిల్లాలోని నాలాగఢ్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఘటన చోటుచేసుకుంది. పేలుడు ధాటికి భవనాలు దెబ్బతిన్నాయి. పీఎస్‌లో ఇన్వెస్టిగేషన్ రూమ్ కిటికీ అద్దాలు కూడా ధ్వంసమయ్యాయి. పోలీసుల సమాచారం ప్రకారం.. 40 నుండి 50 మీటర్ల వరకు ఈ పేలుడు ప్రభావం చూపించింది. పేలుడు తీవ్రతకు రంధ్రం ఏర్పడింది. సమీపంలోని కొన్ని చెట్లు కూడా పాక్షికంగా దెబ్బతిన్నాయి. అయితే, పేలుడుకు గల కారణాలు తెలియరాలేదు. బద్ది ఎస్పీ వినోద్ ధీమాన్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ పేలుడు పోలీస్ స్టేషన్ వెనుక వైపు ఉన్న ఖాళీ స్థలంలో జరిగిందని.. అది పోలీస్ శాఖకు చెందిన స్థలం కాదని స్పష్టం చేశారు. ఆ ప్రాంతంలో చెత్తాచెదారం పేరుకుపోయిందని తెలిపారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని.. ఎవరు గాయపడలేదని ఎస్పీ తెలిపారు.



## స్విట్జర్లాండ్ న్యూఇయర్ వేడుకల్లో అపశృతి

బాణసంచా పేలి 40 మంది మృతి

బార్‌లోని బేస్‌మెంట్‌లోనే 400 మంది ఉన్నారని నివేదికలు ఇస్తున్నాయి. దీంతో మ ృతులు, క్షతగాత్రుల సంఖ్యపై స్పష్టత రావాల్సి ఉంది. అయితే బార్‌లో కాల్పులు, పేలుడు సంభవించినట్టు తొలుత కథనాలు వెలువడ్డాయి. కానీ ఈ ప్రమాదం కాల్పులు వల్ల జరగలేదని, బాణా సంచాపేలి ప్రమాదం జరిగినట్లు స్థానిక పోలీసులు మీడియా సమావేశంలో అనుమానం వ్యక్తం చేశారు. దురటనపై కేసు దర్యాప్తు ముమ్మరం చేస్తున్నట్లు వెల్లడించారు. స్విస్ వార్తా సంస్థ బ్లిక్ ప్రకారం..కేఫే సమయంలో కొవ్వొత్తులు బాణసంచా పేలి మంటలు చెలరేగడం వల్లే ప్రమాదం సంభవించి ఉండవచ్చని కథనాల్లో పేర్కొంది. సియోర్రెలోని క్రాన్ మోంటానా పర్యాటకానికి ప్రసిద్ధి. మరీ ముఖ్యంగా బ్రిటిష్ జాతీయులు ఇక్కడికి పోటెత్తుతుంటారు. రాజధాని బెర్న్ నుంచి రెండు గంటలకు ఇక్కడికి ప్రయాణం. అందునా లగ్జరీ బార్‌గా పేరున్న లె కాన్‌స్టెలేషన్‌కి రద్దీ ఎక్కువగా ఉంటుంది. 2012లో ఈ రీజియన్‌లోనే బస్సు ప్రమాదం ఆ దేశ చరిత్రలోనే అత్యంత ఘోరమైన విషాదం. తాజా దాడిలో మ ృతుల సంఖ్య భారీగా ఉండొచ్చని పరిస్థితిని బట్టి తెలుస్తోంది. సోషల్ మీడియాలో తాజా ప్రమాదానికి సంబంధించిన ద ృశ్యాలు వైరల్ అవుతున్నాయి.

# అంబరాన్ని అంటిన అల్ఫోర్స్ "మస్త్" నూతన సంవత్సర వేడుకలు

- అల్ఫోర్స్ విద్యాసంస్థలు 2026 సంవత్సరంలో సైతం అద్భుతమైన ఫలితాలు సాధిస్తుంది
- విద్యాసంస్థల అధినేత, వి.ఎన్.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.వి. నరేందర్ రెడ్డి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జనవరి 01(జనంసాక్షి):** విద్యార్థులు చక్కటి ప్రణాళికలతో విజయాలను నమోదు చేయాలని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే బాధ్యత చక్కగా నిర్వర్తించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కరీంనగర్ లోని కొత్తపల్లి లో గల అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ మైదానంలో అల్ఫోర్స్ విద్యా సంస్థల వారి ఆధ్వర్యంలో మస్త్ పేరుతో ఏర్పాటు చేసినటువంటి నూతన సంవత్సర వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి విద్యార్థులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి జోష్ నింపారు. వేడుకల ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి వేడుకలను అట్టహాసంగా ప్రారంభించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలు 2025 సంవత్సరంలో ఎన్నో విజయాలు నమోదు చేసిందని ప్రధానంగా ఐఐటీలో , నీట్‌లో అద్భుతమైన ఫలితాలను సాధించి కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా నిలిచినదని హర్షం వ్యక్తం చేస్తూ ఈ విజయంమ పరంపరను ఈ సంవత్సరం సైతం రెట్టింపు ఉత్సాహంతో భారతదేశ అత్యుత్తమ అధ్యాపకులచే, ప్రపంచ ప్రమాణాలను పాటిస్తూ కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా విద్యాసంస్థల అభివృద్ధికి అన్ని వేళల్లో అద్భుతమైన తోడ్పాటునం దిస్తున్నటువంటి తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు ముఖ్యంగా విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రణాళికను సిద్ధం చేస్తూ విజయవంతంగా అమలుపరుస్తున్నటువంటి ఉపాధ్యాయ వర్గానికి, అద్భుత ఫలితాలను నమోదు చేస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి రానున్న రోజుల్లో సైతం ఘనవిజయాలకు అల్ఫోర్స్ విద్యాసంస్థలు నిర్వచనం గా కొనసాగుతూ ఉండాలని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శిం చినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షిం చాయి, జోష్ నింపాయి. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవాలయాలను అభివృద్ధి చేసుకోవాలి

### తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ రిప్రెజెంట్ స్పోర్ట్స్ అఫైర్స్ న్యూఢిల్లీ ప్రభుత్వ సలహాదారులు జితేందర్ రెడ్డి



**మొయినాబాద్ జనవరి 1 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో దేవాల యాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని దేవాలయాలను అభివృద్ధి చేసుకున్నప్పుడే మానవునికి మనశ్శాంతి ప్రశాంతత లభిస్తుందని తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ రిప్రజెంటివ్ స్పోర్ట్స్ అఫైర్స్ ప్రభుత్వ న్యూఢిల్లీ సలహాదారులు మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి అన్నారు. గురువారం నూతన సంవత్సరం పురస్కరించుకొని మండల పరిధిలోని కనకమామిడి వెంకటేశ్వర స్వామిని కుటుంబ సభ్యులతో కలిసి ఆయన స్వామివారిని దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి పూజారులు ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం జితేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దేవాలయాల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు దేవాలయాల అభివృద్ధికి అధిక నిధులు ఇవ్వడం జరుగుతుం దని తెలిపారు. దేవాలయాల అభివృద్ధితోనే ప్రజలలో మనశ్శాంతి ప్రశాంతత నెలకొం టుందని అన్నారు. ప్రజలు దేవాలయాలకు సందర్శించినప్పుడే చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి క్రమశిక్షణతో ప్రశాంతత మనశ్శాంతి లభిస్తుందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాల క్రితం కనకామామిడి వెంకటేశ్వర స్వామి దేవాల యం పురాతనంగా ఉండేదని గుర్తుచేశారు. ఇప్పుడు భక్తులతో కిటకిటలాడటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మారుతున్న కాలా నికి అనుగుణంగా భక్తులలో కూడా సనాతన ధర్మం పెంపొందిం చుకొని దేవాలయాలను సందర్శించినప్పుడే మంచి ఆలోచన జ్ఞానం పెంపొందుతుందని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు బల్వంత్ రెడ్డి, గ్రామ సర్పం చ్ శ్రీదివ్య మురళీధర్ రెడ్డి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 1 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి. హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసంలో గురువారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన, టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సకల జన సంక్షేమ రాష్ట్రంగా సమగ్ర అభివృద్ధికి కేంద్రంగా ప్రజాస్వా మ్యం సూర్తే కి ఆదర్శంగా నాలుగు కోట్ల ప్రజల సహకారంతో నవ వసంతాన తెలం గాణ గొప్ప విజయాలను సాధించాలని కోరుకుంటూఓ నా తెలంగాణ ప్రజలకు కామారెడ్డి పట్టణ ప్రజలకు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, రాబోయే మున్సిపల్, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలుపించు కోనేలా కృషి చేయాలనీ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుక వెళ్లాలని అకాంక్షించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, కాంగ్రెస్ పథకాలు, అభివృద్ధి పనులు పొందుప రచడం సంతో షంగా ఉందని ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని అభినందిం చారు. కార్యక్రమంలో, తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ, ఉన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు చొరవ..
# పలు దేవాలయాలకు ధూప దీప నైవేద్యం పథకం నిధులు మంజూరు

**మంథని, (జనంసాక్షి) :** మంథని నియోజకవర్గంలోని 24 దేవాలయాలకు గురువారం(డిడిఎన్ఎస్) ధూప దీప నైవేద్యం పథకం మంజూరు చేశారు. మంథని నియోజక వర్గంలోని పెద్దపల్లి, జయశంకర్ భూపాల పల్లి జిల్లాలలోని పలు దేవాలయాలకు సంబంధించిన ధూప దీప నైవేద్యాలు పథకం మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కోరగా వెంటనే నియోజకవర్గంలోని 24 దేవాలయాలకు గురువారం(డిడిఎన్ఎస్) ధూప దీప నైవేద్యం పథకం మంజూరు చేశారు. మంజూరు చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మంథని నియోజకవర్గంలో చాలా పురాతన ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలుగా ఉన్న వాటిని అభివృద్ధి చేయాలని ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని, మంథని నియోజకవర్గంలోని ఇంకా దేవాలయాలు ధూప దీప నైవేద్యం మంజూరు లేక ఉన్నాయని వీటిని కూడా పరిశీలించి మంజూరు చేయాలని కోరుతున్నట్లు శ్రీధర్ బాబు తెలిపారు. మంథని నియోజకవర్గంలో ధూప దీప నైవేద్యం పథకం కింద 24 దేవాలయాలకు మంజూరు కృషిచేసిన మంత్రి శ్రీధర్ బాబుకు , రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు సంబంధించిన ధూప దీప నైవేద్య పథకం మంజూరైన గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు.



**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి శ్రీధర్ బాబు**

మంథని నియోజకవర్గ ప్రజలందరికీ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆనందంగా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ భగవంతుని మంత్రి శ్రీధర్ బాబు కోరారు.

## నూతన సంవత్సరంలో జిల్లా మరింత పురోగతి సాధించాలి

### అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్



**నిజామాబాద్ బ్యూరో, జనవరి 01(జనంసాక్షి):** నూతన సంవత్సరంలో నిజామాబాద్ జిల్లా అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ఆకాంక్షించారు. నూతన సంవత్సరంను పురస్కరించుకుని గురువారం ఆయా శాఖల అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు అదనపు కలెక్టర్ ను ఆయన ఛాంబర్లో న్యూ ఇయర్ విషెస్ తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రకటించారు. ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, అనుకున్న కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. జెడ్పి సీఈఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డీడబ్ల్యూఓ రసూల్ బీ, గిరిజన, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల అధికారులు నాగోరావు, నర్సయ్య, మార్కెటింగ్ శాఖ ఏ.డీ గంగవ్వ, కలెక్టరేట్లోని వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు పి.శ్రీనివాస్ రావు, భాస్కర్, బాలరాజు తదితరులు అదనపు కలెక్టర్ ను కలిసి న్యూ ఇయర్ గ్రీటింగ్స్ తెలిపారు.

# పకడ్బందీగా రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాల నిర్వహణ

- అదనపు కలెక్టర్ డి.వేణు
- జనవరి 1 నుంచి జనవరి 31 వరకు రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ
- రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్



**పెద్దపల్లి,జనవరి 01(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలో రోడ్డు భద్రత మాసో త్సవాల కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహిస్తామని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో అదనపు కలెక్టర్ డి.వేణు రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా జనవరి నెలలో విద్యార్థులు, యువతతో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం వల్ల ప్రమాదాలను నియంత్రించవచ్చని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలకు రోడ్డు భద్రత ప్రమాణా లపై అవగాహన కల్పించేందుకు కార్యాచరణ చేపట్టామని అన్నారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకం పై విస్తృత ప్రచారం కల్పిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఆర్.టి.ఓ కార్యాలయా నికి వచ్చే ప్రజలకు రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన నిర్వహిస్తు న్నామని అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే నష్టాలు ప్రచారం చేస్తున్నామని, డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్ చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఓ రంగారావు, సంబంధిత అధికారు లు, పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన

### బోధన్ సబ్ కలెక్టర్, ఏసిపిలు



**బోధన్, జనవరి 1 (జనంసాక్షి) :** ప్రతి ఏడాది జనవరి మాసంలో నిర్వహించే జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల పోస్టర్లను గురువారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో చేతుల మీదుగా బోధన్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆవిష్కరించారు. సబ్ కలెక్టర్‌తో పాటు బోధన్ ఏసిపి శ్రీనివాస్ చేతుల మీదుగా సైతం పోస్టను ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎంవీఐ శ్రీనివాస్ తో పాటు ఏఎంవీఐ మణికాంత్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మంథనిలో తితిదే ఆలయ నిర్మాణానికి స్థల పరిశీలన

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథనిలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయం నిర్మాణం కోసం స్థల పరిశీలన చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని లో టీ.టీ.డి దేవాలయం నిర్మాణం కోసం మంథని శివారులో అనువైన స్థలాలను పరిశీలించారు. అనంతరం లక్కేపూర్ శివాని గూడెం గుట్ట ప్రాంతాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. మంథని ప్రాంతంలో తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా మంచి దేవాలయం, కళ్యాణ మండపం నిర్మించేందుకు ప్రతిపాదన సమర్పణ కోసం అనువైన స్థలాలను పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆర్.డి.ఓ. సురేష్ ,తహసిల్దార్ ఆరిఫో ద్దిన్ , సంబం ధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## దివ్యాంగుల వివాహ ప్రోత్సాహక బహుమతి పథకానికి దరఖాస్తు స్వీకరణ

**ములుగు ప్రతినిధి, జనవరి 01 (జనంసాక్షి):** జిల్లా లోని దివ్యాంగులు- సకలాంగులు మరియు దివ్యాంగులు- దివ్యాంగుల వివాహం చేసుకున్న వారికి తెలంగాణ ప్రభుత్వము వివాహ ప్రోత్సాహక బహుమతిగా ప్రతి ఒక్కరికి రూ 1,00,000/- మంజూరు చేయబడును. వివాహం చేసుకున్న జంటలు వివాహం చేసిన తేదీ నుండి ఏడాది లోపు అను ప్రభుత్వ వెబ్‌సైట్ నందు ధరఖాస్తు చేసుకొని అన్ని ధృవీకరణ పత్రాలు మరియు సంబంధిత పత్రాలు జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ములుగు నందు సమర్పించవలెను. తద్వారా, అర్హులైన దరఖాస్తులను పరిశీలించి వారి అర్హతను బట్టి ప్రభుత్వ ఆమోదం పొందిన వెంటనే నగదు బ్యాంక్ అకౌంట్ జమ చేయబడును.

ఇతర వివరములకు జిల్లా సంక్షేమ అధికారి, ములుగు కార్యాలయము నందు సంప్రదించగలరని జిల్లా సంక్షేమ అధికారి టి రవి తెలిపారు.

# సింగరేణి పరిరక్షణకు

- మణుగూరు ఏరియా పీకే ఓసి డిప్ సైడ్ విస్తరణ గని సింగరేణికే కేటాయించాలి
- ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లిన సింగరేణి డ్రైవర్ ఈపి ఆపరేటర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి
- సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి పరిరక్షణకు మణుగూరు ఏరియా పీకే ఓ సి డిప్ సైడ్ విస్తరణ గని సింగరేణికే కేటాయించాలనీ కోరుతూ సింగరేణి డ్రైవర్స్ ఈ పి ఆపరేటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేంద్ర మాజీ మంత్రి సింగరేణి డ్రైవర్ ఈ. పి ఆపరేటర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి ద్వారా గురువారం నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు ఈ సందర్భంగా ఒక లేఖ కూడా అందజేసినట్లు సంఘం అధ్యక్షులు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి విలేకరులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియా మనుగడకు సింగరేణి పరిరక్షణకు పీకే ఓసి డిప్ సైడ్ సింగరేణి కె కేటాయించటం అత్యంత కీలకమని ఈ నేపథ్యంలో తమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ నాయకులు డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి ద్వారా తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ఒక లేఖను కూడా అందజేశామని ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని త్వరలోనే శుభవార్త వింటామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతోపాటు సింగరేణి పరిరక్షణకు మరికొన్ని కొత్త గనులు ప్రారంభించాలని ఆ దిశగా కేంద్రంతో మాట్లాడాలని మరియు సింగరేణి ఉద్యోగుల సొంత ఇంటి కల నెరవేర్చాలని, సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న 32,000 మంది కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాల పెంపు చర్యలు అనగా జీవో నెంబర్ 22 కానీ లేదా హైపవర్ కమిటీ వేతనాలు ఏదో ఒక అమలు చేసి కాంట్రాక్ట్ కార్మికుల జీవితాలలో కొత్త వెలుగు నింపాలని తమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కోరినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సంగం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, మాజీ మంత్రి డాక్టర్ ఎస్ వేణుగోపాలచారెడ్డి సింగరేణి డ్రైవర్స్, ఈపి ఆపరేటర్ల ఆధ్వర్యంలో పుష్ప గుచ్చం అందజేసి నూత న సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి డ్రైవర్స్ తీపి ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కట్కూరి శ్రీనివాసరెడ్డి ,ప్రధాన కార్యదర్శి ఐరన్ ఉదయ్ కుమార్, కూషన అశోక్, సాయి మణిదీప్, కట్కూరి రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## కందుల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



- రైతులకు బాసటగా నిలిచేందుకే ప్రభుత్వం కందులు కొనుగోలు
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు జనవరి 1(జనంసాక్షి):** రైతులకు బాసటగా నిలిచేందుకే ప్రభుత్వం కందులు కొను గోలు చేస్తుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి నాఫెడ్ మరియు సెర్ప్ సంస్థ ఆధ్వర్యంలో కందుల కొనుగొలు కేంద్రాన్ని స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంబిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ .... రైతులు పండించిన పంటలకు మద్దతు ధర అందిస్తూ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. రైతుల సంక్షేమంతో పాటు అభ్యున్నతిని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. మార్కెట్ కమిటిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు ధారాసింగ్, డీసీసీబీ జిల్లా వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, ది గ్రేన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్రాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి పటేల్ కిరణ్ కుమార్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బస్సు సౌకర్యాన్ని కల్పించండి




**మర్పల్లి జనవరి 01 (జనంసాక్షి):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన రెండు రోజులకే రాష్ట్రం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించింది. ఈ సదుపాయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారు. కానీ కొన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. మర్పల్లి మండల కేంద్రంకు 14 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎన్ హెచ్ 65 కి ఒక్క బస్సు కూడా లేకపోవడంతో మండల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. బస్సు సౌకర్యం లేక ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తే 50 నుంచి 60 రూపాయలు ఒకరికి చొప్పున తీసుకుంటున్నారు. బుదేరా వెళ్తే అటు నుండి హైదరాబాద్, సంగారెడ్డి సదాశివపేట, జహీరాబాద్, కర్ణాటకలోని బీదర్, తదితర పట్టణాలకు వెళ్లే సదుపాయం ఉంది. బస సౌకర్యాన్ని కల్పిస్తే ఇటు జహీరాబాద్ బీదర్ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వెళ్లి చదువుకునేందుకు విద్యార్థులకు ఇటు ఉద్యోగం చేసే వారికి ఎంతగానో ఉపయోగపడుతుంది. మండ లంలోని చాలా గ్రామాలు ప్రతిరోజు బుదేరా నుండి ఇతర ప్రాంతా లకు వెళుతుంటారు. అధికారులు నాయకులు స్పందించి బుదేరా మర్పల్లి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# వేడుకలకు వేదికలైన హైడ్రా చెరువులు

- హైడ్రా అభివృద్ధి చేసిన చెరువుల చెంత కైట్ ఫెస్టివల్
- చెరువుల అందాలను చూసి మురిసిపోతున్న నగర ప్రజలు

**హైదరాబాద్, జనవరి 01 (జనంసాక్షి) :** హైడ్రా అభివృద్ధి చేసిన చెరువులు ఉత్సవాలకు వేదికలౌతున్నాయి. గతేడాది బతుకమ్మ ఉత్సవాలకు అంబర్‌పేటలోని బతుకమ్మకుంట వేదికైతే.. కొత్త సంవత్సరంలో కైట్ ఫెస్టివల్‌కు మరి కొన్ని చెరువులు ముస్తాబయ్యాయి. మాధాపూర్‌లోని తమ్మిడికుంట, కూకట్‌పల్లిలోని నల్లచెరువు, పాతబస్తీలోని బమ్-రుక్న్ - ఉద్ - దౌలా చెరువులు ఇప్పుడు కైట్ ఫెస్టివల్‌కు వేదికలయ్యాయి. హైడ్రాతో వచ్చిన మార్పును చూసి నగర ప్రజలు మురిసిపోతున్నారు. ఆక్రమణలకు గురై.. చెరువు ఆనవాళ్లను కోల్పోయిన చెరువులు హైడ్రా చర్యలతో కొత్తగా కనిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చి బతుకమ్మకుంటను చెరువును ప్రారంభించడంతో పాటు.. బతుకమ్మ ఉత్సవాలలో కూడా పాల్గొన్నారు. అలావారం రోజులు బతుకమ్మ ఉత్సవాలతో బతుకమ్మకుంట అలరారింది. ఇప్పుడు హైడ్రా అభివృద్ధి చేసిన మరో మూడు చెరువులు కైట్ ఫెస్టివల్‌కు వేదికగా మారడం పట్ల నగర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**నాడు మురికి కూపాలు.. నేడు వేడుకలకు వేదికలు**

నగరంలో చెరువులు 60 శాతం వరకూ కనుమరుగయ్యాయి. మిగిలిన చెరువులు ఆక్రమణలకు గురయ్యాయి. మురుగు నీరు కలసి మురికి కూపాలుగా మారాయి.



చెరువు పరిసరాలకు వెళ్ళలేని పరిస్థితిని నగర ప్రజలు చూశారు. దోమలు, క్రిములు, కీటకాలతో రోగాలకు కేంద్రాలుగా మారాయి. ఇది హైడ్రా రాక ముందు పరిస్థితి. హైడ్రా వచ్చిన తర్వాత చెరువుల రూపురేఖలు మారాయి. చెరువుల అభివృద్ధి అంటే అందాలద్దడం కాదు.. చెరువుల్లో పేరుకు పోయిన వ్యర్థాలను తొలగించడం కూడా ఒక భాగమే అని హైడ్రా రుజువు చేసింది. మురుగునీటిని బయటకు తోడి.. పూడికను తొలగించి.. చెరువుల ఆక్రమణలను తొలగించింది. ఇలా వేల లారీల పూడికను తొలగించి.. వరద కట్టడికి నిలయాలుగా చెరువులను తీర్చిదిద్దింది హైడ్రా. చెరువుల చుట్టూ నివాస ప్రాంతాలుండడంతో చుట్టూ బండ్ నిర్మించి పాత్‌వేలుగా మార్చింది. పిల్లలు ఆటలాడుకునే స్థలంతో పాటు.. వ్యాయామం, విరామాన్ని అందించింది. చెరువువైపు వెళ్లడం కాదు.. చూడడానికి కూడా సాహసించలేని పరిస్థితి నుంచి ఇప్పుడవి పర్యాటక ప్రాంతాలకుగా మారాయి. ఉదయం, సాయంత్రం వాకర్స్‌తో, పిల్లల ఆటలతో ఆహ్లాదకర వాతావరణం చెరువుల చెంత నెలకొంది. ఇదే ఇప్పుడు వేడుకలకు వేదికలవ్వడానికి కారణమైంది.

**11వ తేదీ నుంచి కైట్ ఫెస్టివల్**

ఈ నెల 11వ తేదీ నుంచి మూడు రోజుల పాటు జరిగే కైట్ ఫెస్టివల్‌కు వేదికలైన చెరువులు ఆక్రమణలు వదిలించుకుని.. విస్తరణకు నోచుకున్నాయి. ఆక్రమణలకు గురై 14 ఎకరాలకు కుంచించుకుపోయిన మాధాపూర్‌లోని తమ్మిడికుంట చెరువును 30 ఎకరాలకు హైడ్రా విస్తరించింది. అలాగే కూకట్‌పల్లిలోని నల్ల చెరువు విస్తీర్ణాన్ని కూడా 16 ఎకరాల నుంచి 30 ఎకరాలకు పెంచింది. పాతబస్తీలోని బమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు తాగు నీటి అవసరాలను తర్చేలా 104 ఎకరాల మేర ఈ చెరువు విస్తరించి ఉందని చరిత్ర చెబుతోంది. కాలక్రమంలో చెరువు విస్తీర్ణం తగ్గుతూ హెచ్ ఎం డీ ఏ ఈ చెరువును 17.05 ఎకరాలుగా నిర్ధారించింది. చివరికి 4.12 ఎకరాలుగా మిగిలిపోయింది. ఇప్పుడీ చెరువును 17 ఎకరాలకు విస్తరించి నయనమనోహరంగా తీర్చిదిద్దింది. ఇటీవల గ్లోబల్ సమ్మిట్‌కు హాజరైన పర్యావరణవేత్తలు హైడ్రా అభివృద్ధి చేసిన చెరువులను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. హైడ్రాలాంటి వ్యవస్థ దేశవ్యాప్తంగా ఉండాలని అభినందించారు. హైడ్రా మొదట విడత చేపట్టిన 6 చెరువుల్లో బతుకమ్మకుంట ఇప్పటికే ప్రారంభం కాగా.. తమ్మిడికుంట, బమ్-రుక్న్-ఉద్-దౌలా, నల్లచెరువులు ప్రారంభానికి సిద్ధమై.. కైట్ ఫెస్టివల్‌కు వేదికలయ్యాయి. మాధాపూర్‌లోని సున్నం చెరువు, ఉప్పల్‌లోని నల్లచెరువు ఇంకా అభివృద్ధి దశలో ఉన్నాయి.

# జీవో - 252 సవరణపై అసెంబ్లీలో చర్చించాలి

## మేడ్చల్ జిల్లాలో ఎమ్మెల్యేలకు టీయూడబ్ల్యూజే - టీజేఎఫ్ వినతి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** జర్నలిస్టులను విభజిస్తూ అక్రిడేషన్లలో కోత విధించేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 252ను తక్షణమే సవరించాలన్న అంశాన్ని శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే శాసనసభ సమావేశాల్లో చర్చించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే-టీజేఎఫ్ మేడ్చల్ జిల్లా కమిటీ గురువారం జిల్లాలోని ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు సమర్పించింది. ఈ సందరరేగా మేడ్చల్ జిల్లా పరిధిలోని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ విప్ కేపీ వివేకానందలను కలిసి జర్నలిస్టుల సమస్యలను వివరించి వినతిపత్రాలు అంద జేశారు. జీవో-252 అమలుతో అర్హులైన జర్నలిస్టులకు అక్రిడే షన్ కార్డులు దక్కకుండా పోయే ప్రమాదం ఉందని, ముఖ్య ంగా నియోజకవర్గాలు, పట్టణ కేంద్రాల్లో పని చేస్తున్న అనేక మంది జర్నలిస్టులు తీవ్రంగా నష్టపోతారని నాయకులు ఎమ్మెల్యేలకు వివరించారు. జర్నలిస్టుల హక్కులు, ఆత్మగౌరవా నికి భంగం కలిగించే ఈ జీవోను సవరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలని వారు కోరారు. ఈ విషయాన్ని అసెంబ్లీ వేదికగా లేవనెత్తి చర్చిస్తామని ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు టీయూడబ్ల్యూజే నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కోలా వెంకటే శ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొలెపాక వెంకట్, నమస్తే తెలంగాణ జిల్లా స్టాఫర్ రామారావు, స్టాఫర్లు భరత్ కళ్యాణ్, జిల్లా ఉపాధ్యక్షులు , కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సైదులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితులకు జగ్గారెడ్డి ఆర్థిక సహాయం

## రెండు లక్షల చొప్పున ఐదు మంది క్యాన్సర్ పేషెంట్లకు తక్షణ సహాయం అందజేత



**హైదరాబాద్, జనవరి 01 (జనంసాక్షి) :** సంగారెడ్డి నియోజకవర్గం లో క్యాన్సర్ బారిన పడిన నిరుపేదలకు జగ్గారెడ్డి తన సహాయాన్ని కొనసాగిస్తున్నాడు. గతంలో క్యాన్సర్ బారిన పడ్డ వ్యక్తులకు చికిత్స కోసం లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేసిన విషయం తెల్సిందే. తాజాగా క్యాన్సర్‌తో బాధ పడుతున్న మరో ఐదు మందికి జగ్గారెడ్డి రెండు లక్షల చొప్పున తక్షణ ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా గుట్కా నమలడం కారణంగా అనారోగ్యం బారినపడ్డ క్యాన్సర్ పేషంట్ పట్ల కాస్త ఆగ్రహం వ్యక్తం చేశారు. గుట్కా, సిగరెట్ తాగడం వంటి దురలవాట్ల కారణంగా క్యాన్సర్ బారినపడి మీ కుటుంబాలకు అన్యాయం చేయొద్దని హితవు పలికారు. దురలవాట్లకు దూరంగా ఆరోగ్యంగా జీవించాలని ప్రజలను కోరారు.

# టీజీటీఏ డైరీని ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 01 (జనంసాక్షి) :** తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్(టీజీటీఏ) నూతన సంవత్సర డైరీ, కాలెండర్‌లను సీఎం రేంత్‌రెడ్డి ఆవిష్కరించారు. గురువారం తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి నేతృత్వంలో సీఎం రేవంత్‌రెడ్డిని టీజీటీఏ ప్రతినిధుల బృందం కలిసింది. ఈ సందర్భంగా టీజీటీఏ నూతన సంవత్సర డైరీ, కాలెండర్‌లను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్ర మంలో టీజీటీఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రాములు, మహిళా అధ్యక్షురాలు ఎం.రాధ, ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, సెక్రటరీ జనరల్స్ పూల్‌సింగ్ చౌహాన్, సీహెచ్.శ్రీనివాస్, కార్యదర్శి సరిత, తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ పరిధిలో వేడుకలు ప్రశాంతం

## ఇన్సిడెంట్ ఫ్రీ...యాక్సిడెంట్ ఫ్రీ న్యూ ఇయర్

**శేరిలింగంపల్లి, జనవరి 01 (జనంసాక్షి) :** సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో 2026 నూతన సంవత్సర వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ముగిశాయి. వేడుకలకు ఒకరోజు ముందే సైబరాబాద్ సిపి మార్పు జరిగిన నేపథ్యంలో ఈసారి నూతన సంవత్సర వేడుకలపై కొంత ఆసక్తి ఏర్పడడం, తదనుగుణంగా పోలీసులు సైతం కమిషనరేట్ పరిధిలో ఎక్కడికక్కడ పటిష్టమైన చర్యలు చేపట్టడంతో మొత్తానికి ఇన్సిడెంట్ ఫ్రీ, యాక్సిడెంట్ ఫ్రీ గా వేడుకలు ముగియడం విశేషం. సైబరాబాద్ పోలీసుల ముందస్తు పకడ్బందీ ప్రణాళికలు, నిరంతర నిఘా, క్షేత్రస్థాయి సమన్వయంతో అమలు చేసిన భద్రతా చర్యల ఫలితంగా నూతన సవత్సర వేడుకలు సజావుగా సాగాయని శేరిలింగంపల్లి వాసులు ప్రశంసిస్తున్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారుల నుండి స్పష్టమైన ఆదేశాలు అందిన దరిమిలా డిసెంబర్ 31న నూతన సంవత్సర వేడుకలలో భాగంగా సైబరాబాద్ సిపి డాక్టర్ ఎం. రమేష్ తన కార్యాలయం నుంచే అత్యున్నత స్థాయిలో నేరుగా భద్రతా ఏర్పాట్లను సమీక్షించి క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులకు ఎప్పటికప్పుడు అవసరమైన ఆదేశాలను జారీ చేయడం విశేషం. దీనికి తోడు సైబరాబాద్ జాయింట్ సిపి(ట్రాఫిక్) డాక్టర్ గజరావు భూపాల్, లా అండ్ ఆర్డర్ మరియు ట్రాఫిక్ విభాగాలకు చెందిన అన్ని జోన్ల డిసిపి లు రాత్రంతా క్షేత్రస్థాయిలోనే ఉండి విధులు నిర్వర్తించారు. ట్రాఫిక్ సజావుగా సాగడం, నిబంధనల కట్టుదిట్టమైన అమలు, ప్రజలు సురక్షితంగా వేడుకలు జరుపుకునేలా చేపట్టిన విస్తృత చర్యలు వేడుకల ప్రశాంతతకు నిదర్శనం. రోడ్డు ప్రమాదాలు, ఇతర అనుకోని సంఘటనలు జరగకుండా నివారించేందుకు డిసెంబర్ 31 రాత్రి నుంచి 2026 జనవరి 1 ఉదయం వరకు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై సైబరాబాద్ పోలీసులు ప్రత్యేక నిఘాలు ఏర్పాటుచేసి విస్తృత తనిఖీలను నిర్వహించారు. సైబరాబాద్ పోలీసులు కమిషనరేట్ పరిధిలో 55 బృందాలతో నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో మద్యం మత్తులో వాహనాలు నడిపిన 928



మందిని గుర్తించి వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేయడం జరిగింది. వాహనాల వారీగా చూస్తే... మద్యం మత్తులో పట్టుబడిన వారిలో 695 ద్విచక్ర వాహనాలు, 31 మంది త్రిచక్ర వాహనాలు, 199 ఫోర్ వీలర్, కార్లు మరియు ఇతర వాహనాలు, ముగ్గురు భారీ వాహనాల డ్రైవర్లు ఉన్నారు. నిందితుల డ్రైవింగ్ లైసెన్సులను స్వాధీనం చేసుకుని, మోటారు వాహనాల చట్టం?1988లోని సెక్షన్ 19 ప్రకారం సస్పెన్షన్ నిమిత్తం సంబంధిత ఆర్‌టీఏలకు పంపనున్నట్లు పోలీసులు ఉన్నతాధికారులు తెలిపారు. కేసులు నమోదైన వారిలో 419 మంది రక్తంలో ఆల్కహాల్ మోతాదు 100 మిల్లీగ్రాములు /100 మిల్లీలీటర్లకు మించి ఉండగా, 35 మంది వద్ద 300 మి.గ్రా/100 మి.లీ కు పైగా, మరో 5 మంది వద్ద అత్యంత అధికంగా 500 మి.గ్రా/100 మి.లీను మించిన స్థాయిలో నమోదైనట్టు పోలీస్ అధికారులు తెలిపారు. మియాపూర్, ఆర్‌సీ పురం, రాయదుర్గం, గచ్చిబౌలి, కుకట్‌పల్లి, మేడ్చల్, నార్సింగి, రాజేంద్రనగర్, కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా కేసులు నమోదయినట్టు సమాచారం.

# సీఎంను కలిసిన శంషాబాద్ జోనల్ కమిషనర్



**రాజేంద్రనగర్, జనవరి1(జనంసాక్షి):** నూతన సంవత్సరం సందర్భంగా శంషాబాద్ జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ కె. చంద్రకళ గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శంషాబాద్ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన గుజ్జుల మహేష్



**తలకొండపల్లి జనవరి 01 (జనంసాక్షి):** ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి,ని సెక్రటేరియట్‌లో తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. సీఎంకు పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


# సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి జనవరి 01(జనంసాక్షి):** నూతన సంవత్సరం సందర్భం గా గురువారం సీఎం రేవంత్ రెడ్డిని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయ ణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎంకు పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ సీఎం ఎంతో దూర దృష్టితో ఫ్యూచర్ సిటీని అద్భుతంగా నిర్మించి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారని,అందుకు ఎమ్మెల్యేలందరూ ప్రభుత్వ ఆలోచన లకు అనుగుణంగా పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించినట్లు తెలిపారు. మ పథకాలను పేద ప్రజలకు అందించి,నియోజకవర్గాల్లో ఎప్పుడు అందుబాటులో ఉండి ప్రజలు మెచ్చే పరిపాలనను ఎమ్మెల్యేలు అందించాలని సీఎం స్పష్టం చేసినట్లు ఆయన తెలిపారు.

# భూపాలపల్లిలో కారు కలకలం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో గుర్తు తెలియని వాహనం కలకలం రేపుతుంది. రెండురోజులుగా గుర్తు తెలియని కారు పార్కింగ్ చేసి వెళ్లడంతో చుట్టుపక్కల వారు ఆందోళన చెందుతున్నారు. గత రెండు రోజులుగా భూపాలపల్లి రెడ్డి కాలనీ ఎయిర్ టెల్ టవర్ ఉత్థాన సేవా సమితి ప్రాంతంలో ఓ కారు పార్క్ చేసి ఉంది. ఈ వాహనానికి నెంబర్ కూడా లేకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తుంది. ఈ వాహనం అనుమానాస్పదంగా ఉండడంతో కాలనీ వాసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా యాక్సిడెంట్ చేసి, భయంతో ఇక్కడ కారు పార్క్ చేశారా.. లేక వాహనం ఎక్కడైనా కొట్టుకొచ్చి పార్క్ చేశారా.. లేక ఏదైనా అక్రమ రవాణా చేసి, దాచి పెట్టారా.. అని అనేక అనుమానాలు స్థానికంగా వెల్లువెత్తుతున్నారు. నంబర్ ప్లేట్ లేని ఈ కారు ఎవరికి తెలియకుండా పార్కింగ్ చేయడం రెండు రోజులుగా ఎలాంటి ఆచూకి లభించక పోవడంతో అసలు ఈ కారు ఎక్కడిది.. ఎవరిది.. నంబర్ ప్లేట్ లేకుండా ఎందుకు ఉందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. దీనిపై సంబంధిత అధికారులు ఆరా



తీస్తే అసలు విషయం బయట పడే అవకాశాలున్నాయి. ప్రస్తుతం ఈ గుర్తు తెలియని వాహనం గత రెండురోజులుగా రెడ్డి కాలనీలో ఉండడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# ఎగ్జిబిషన్ సొసైటీ ప్రపంచ స్థాయికి ఎదగాలి

- హైదరాబాదును అత్యంత సేఫ్ సిటీగా తయారు చేస్తున్నాము
- ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ ప్రారంభ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్, జనవరి 01 (జనంసాక్షి) :** ప్రపంచీకరణ తర్వాత ప్రపంచం ఓ చిన్న గ్రామంగా మారిన నేపథ్యంలో ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ సొసైటీ ప్రపంచ స్థాయికి ఎదగాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం సాయంత్రం హైదరాబాద్ నాంపల్లిలో ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత పాలకులు ఎగ్జిబిషన్ సొసైటీని ప్రోత్సహిస్తామని అనేక హామీలు ఇచ్చారు కానీ అమలు చేయలేదు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం సొసైటీ ప్రెసిడెంట్ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సొసైటీని పెద్ద ఎత్తున విస్తరింపజేసి ఆదాయం సృష్టించుకుని, ఎగ్జిబిషన్ సొసైటీ ఆలోచనలను సఫలీకృతం చేయాలన్న పట్టుదలతో ఉన్నారని వివరించారు. నుమాయిష్ హైదరాబాద్ నగరానికే కాదు తెలంగాణ రాష్ట్రానికి ఒక పెద్ద ఉత్సవం అని అన్నారు. సమాజానికి మేలు చేయాలన్న ఆలోచనతో ఉస్మానియా పట్టభద్రులు పబ్లిక్ గార్డెన్స్ లో మొదట 1938లో ఎగ్జిబిషన్స్ సొసైటీని ప్రారంభించారని వివరించారు. ఎగ్జిబిషన్ సొసైటీకి చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, కాటేజ్ , చేతివృత్తుల ఉత్పత్తిదారు లు దేశం నలుమూలల నుంచి ఇక్కడ వచ్చి అమ్మకానికి పెట్టేవారు ఇది ఒక వ్యవస్థగా మొదలైంది అని తెలిపారు. ఇది కేవలం వ్యాపారం కాదు అనేక సంస్కృతుల మేలు




కలయిక విభిన్న చేతివృత్తుదారులు వారి ఉత్పత్తులు కలా నైపుణ్యం ప్రదర్శనకు ఒక పెద్ద కేంద్రంగా మారడం తో క్రమక్రమంగా ఎగ్జిబిషన్ సొసైటీ పబ్లిక్ గార్డెన్స్ నుంచి 1936లో ప్రస్తుతం నాంపల్లిలో ఉన్న ప్రాంతానికి మారింది అన్నారు. కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు ఉత్పత్తిదారులు ఈ ఎగ్జిబిషన్ సొసైటీ కి వస్తారు శ్రీ రాజగోపాలచారి 1949 జనవరి మొదటి తేదీన స్వాతంత్రం అనంతరం ప్రారంభించారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎగ్జిబిషన్ సొసైటీ ద్వారా వచ్చిన ఆదా యాన్ని విద్యార్థుల చదువు, చేతివృత్తుల వారికి సహాయం అందించడం ప్రధానంగా మహిళా సాధికారతను దృష్టిలో పెట్టుకుని కమలాని పాలిటెక్నిక్ కళాశాలలు స్థాపించడం వంటి గొప్ప పనులు ఈ సొసైటీ చేయడం అభినంద నీయం అన్నారు. లాభాపేక్ష లేకుండా పూర్తి నాణ్యతతో 19 విద్యాసంస్థలను సొసైటీ నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. హైదరాబాద్ వాసుల ప్రేమ, ఆప్యాయత, వాతావరణం, శాంతి భద్రతలు వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజలు హైదరాబాద్ నగరంలో స్థిరపడడానికి ఆసక్తి చెబుతున్నారని ఇక్కడ ఉన్న విద్య, వ్యాపారం కోసం వచ్చిన వారు ఇక్కడే స్థిరపడుతు న్నారని హైదరాబాద్ నగరం పెద్ద ఎత్తున విస్తరిస్తుందని డిప్యూటీ సీఎం వివరించారు. అన్ని వర్గాలు, మతాలు, ప్రాంతాల వారు వారికి కావలసిన విధంగా హైదరాబా దులో బతికే ఏర్పాటు చేసుకునే సౌకర్యం ఉందని డిప్యూటీ సీఎం అన్నారు. గ్లోబల్ సిటీగా ఎదుగుతున్న హైదరాబాద్ను అత్యంత సేఫ్ నగరంగా రూపొందించాలని ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. కాలుష్యరహితంగా, 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్తు సరఫరా, పూర్తి శాంతి భద్రతలతో కూడిన నగరంగా హైదరాబాదును రూపొం దించే ఆలోచనలో ప్రజా ప్రభుత్వం ఉందని తెలిపారు అందులో సొసైటీ సభ్యులు భాగం కావాలని విజ్ఞప్తి చేశారు. లండన్‌లోని థీమ్స్ ఉన్నది అభివృద్ధి ద్వారా పరిసర ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందాయో అదేవిధంగా మూసి నదిలో మంచినీరు ప్రవహింపచేసి పునర్జీవనం కోసం రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని, మూసి పరిసర ప్రాంతాలను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని డిప్యూటీ సీఎం అన్నారు. వాతావరణ కాలుష్యం మూలంగా ఢిల్లీ నగరంలో వారం రోజులు ఉండే పరిస్థితి లేదు ఆ పరిస్థితి హైదరాబాద్ మహానగరంలో తలెత్తకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు.రాక్స్, శ్రీజీఎబ, పార్కుల తో కూడిన నగరం హైదరాబాద్ ఇవి భవిష్యత్తు తరాలకు భద్రంగా అందించాలని ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. నగరంలోని డీజిల్ బస్సులను దశల వారీగా బయటకు పంపి బ్యాటరీ బస్సులను ప్రవేశపెడుతు న్నామని, ప్లాస్టిక్ రహిత నగరంగా హైదరాబాదును మార్చుతామని ఇటీవల సీఎం ప్రకటించిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. నగరం కాలుష్య కారకమై న ఇండస్ట్రియల్ పార్కులను అవుటర్ రింగ్ రోడ్డు బయట కు తరలించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు.

# సమిష్టిగా రోడ్డు ప్రమాదాలను నియంత్రిద్దాం

- ట్రాఫిక్ రూల్స్ వాహనదారుల, ప్రజలు పాటించాలి
- పెద్ద ఎత్తున అవగాహన ప్రజలకు కల్పించాలి
- జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం పోస్టర్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి, జనవరి 01(జనంసాక్షి):** ములుగు జిల్లాలో సమిష్టిగా అందరం కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పిలుపునిచ్చారు. ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ట్రాఫిక్ రూల్స్ పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తన ఛాంబర్లో జాతీయ రోడ్డు మాసోత్సవం సందర్భంగా రవాణా శాఖ ఆధ్వర్యం లో ప్రచురించబడిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలకు సంబంధించిన ఫ్లెక్సీ, పోస్టర్లు, కరపత్రాలను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి ఒకటి నుంచి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం జరుగుతుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు రవాణా శాఖ అధికారులు వివిధ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సామాజిక బాధ్యతగా ట్రాఫిక్ రూల్స్ అందరు పాటించేలా పెద్ద ఎత్తున అవేర్నెస్ తీసుకురావాలని పేర్కొన్నారు. ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలని తద్వారా వారి తల్లిదండ్రులకు వివరించేలా చూడాలని చెప్పారు. ఇందుకు ప్రైవేట్ స్కూల్స్ యజమాన్యాలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించా రు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యముగా, అతివేగము, డ్రంకన్ డ్రైవ్, మొబైల్ ఫోను మాట్లాడుతూ వాహనదారులు వాహనాలు నడపవద్దని సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో అధికారులు విద్యార్థులను విస్తృతంగా భాగస్వాములు చేయాలని పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని బ్లాక్ స్పాట్స్ వద్ద తగిన ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు రవాణా శాఖ పోలీస్ శాఖ సంయుక్తంగా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వాహనాల్లో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని చెప్పారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, ఆర్టీఓ శ్రీనివాస్, ఏఎం విఐ వినోద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ సమస్యపై అసెంబ్లీలో ప్రశ్నిస్తాం

- జీవో 252 సవరణకు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తాం
- జర్నలిస్టులను విడదీసే రెండు కార్డుల విధానం సరికాదు
- మాజీ మంత్రి హరీష్ రావు



హైదరాబాద్ (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 252ను వెంటనే సవరించాలని కోరుతూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టీయూడబ్ల్యూజే ప్రతినిధులు మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావును హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు హరీష్ రావు గారి దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. గతంలో ఉన్న జీవో 239 ప్రకారం సుమారు 23 వేల మందికి అక్రిడిటేషన్ కార్డులు లభించేవని, కానీ నూతన జీవో 252 వల్ల దాదాపు 13 వేల మంది జర్నలిస్టులు కార్డులు కోల్పోయే ప్రమాదం ఉందని వివరించారు. ముఖ్యంగా డెస్క్, బ్యూరో జర్నలిస్టులంటూ విభజించి, రెండు కార్డుల విధానాన్ని తీసుకురావడం వల్ల జర్నలిస్టుల మధ్య విభజన రేఖలు గీసినట్లవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి హరీష్ రావు గారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జర్నలిస్టుల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియాను గౌరవించాల్సింది పోయి వారిని అణచివేసేలా కొత్త నిబంధనలు తేవడం దుర్మార్గం. డెస్క్ జర్నలిస్టులకు వేరు రిపోర్టర్లకు వేరు అంటూ రెండు కార్డుల విధానం తీసుకురావడం జర్నలిస్టుల మధ్య చిచ్చు పెట్టడమే. వార్తను ప్రజల వరకు చేర్చడంలో డెస్క్ జర్నలిస్టుల పాత్ర కూడా కీలకం. అలాంటి వారికి అక్రిడిటేషన్ ఇవ్వకుండా కేవలం గుర్తింపు కార్డు ఇచ్చి చేతులు దులుపుకోవాలనుకోవడం వారిని కించపరచడమే. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా 23 వేల మందికి అక్రిడిటేషన్లు ఇచ్చి గౌరవించుకున్నాం. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సంఖ్యను 13 వేలకు కుదించాలని చూడటం అంటే.. దాదాపు 10 వేల మంది జర్నలిస్టులకు అన్యాయం చేయడమే. జర్నలిస్టుల సంఖ్యను తగ్గించి ప్రభుత్వం ఏం సాధించాలనుకుంటోంది. కొత్త జీవో వల్ల జర్నలిస్టులు హెల్త్ కార్డులు, బస్ పాస్ సౌకర్యాలను కోల్పోయే ప్రమాదం ఉంది. జర్నలిస్టుల ఆరోగ్యం పట్ల, వారి ప్రయాణ సౌకర్యాల పట్ల ప్రభుత్వానికి పట్టింపు లేకపోవడం శోచనీయం. గతంలో జర్నలిస్టులకు 5 లక్షల ప్రమాద బీమా కల్పించి, ప్రీమియం కూడా ప్రభుత్వమే చెల్లించేది. కానీ ఇప్పుడు ఆ ప్రీమియం చెల్లించడంలో కూడా ప్రభుత్వం అలసత్వం వహిస్తూ అన్యాయం చేస్తుంది. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర వెలకట్టలేనిది. అందుకే కేసీఆర్ గారు జర్నలిస్టులను కంటికి రెప్పలా కాపాడుకున్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా జర్నలిస్టులకు ఆర్థిక సాయం అందించి, వారి కుటుంబాలకు అండగా నిలిచిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. జర్నలిస్టులకు అన్యాయం చేసే ఈ జీవోపై ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని కచ్చితంగా ప్రశ్నిస్తానని హరీష్ రావు గారు యూనియన్ నాయకులకు హామీ ఇచ్చారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం, జీవో 252 సవరణ కోసం ౹జచిఏ చేస్తున్న పోరాటానికి తన పూర్తి మద్దతు ఉంటుందని, ప్రభుత్వానికి తగు సూచనలు చేసి జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చూస్తానని ఆయన భరోసా ఇచ్చారు. హరీష్ రావు గారిని కలిసి వినతిపత్రం సమర్పించిన వారిలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, కోశాధికారి పి. యోగనంద్, తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. రమణ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి యార నవీన్ కుమార్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్, చిన్నపత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిజిగిరి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే హైదరాబాద్ నగర అధ్యక్షులు రాకేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్ తదితరులు ఉన్నారు.

### రెండు కార్డుల విధానం సరికాదు: బి జెపి ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 252ను వెంటనే సవరించాలని కోరుతూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ౹జచిఏ ప్రతినిధులు భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డిని హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మహేశ్వర్ రెడ్డి దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. గతంలో ఉన్న జీవో 239 ప్రకారం సుమారు 23 వేల మందికి అక్రిడిటేషన్ కార్డులు లభించేవని, కానీ నూతన జీవో 252 వల్ల దాదాపు 13 వేల మంది జర్నలిస్టులు కార్డులు కోల్పోయే ప్రమాదం ఉందని వివరించారు. ముఖ్యంగా డెస్క్, బ్యూరో జర్నలిస్టులంటూ విభజించి, రెండు కార్డుల విధానాన్ని తీసుకురావడం వల్ల జర్నలిస్టుల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఈ విషయమై అసెంబ్లీలో చర్చిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి ని కలిసి వినతిపత్రం సమర్పించిన వారిలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, కోశాధికారి పి. యోగనంద్, తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. రమణ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి యార నవీన్ కుమార్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్, చిన్నపత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిజిగిరి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే హైదరాబాద్ నగర అధ్యక్షులు రాకేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్ తదితరులు ఉన్నారు. మండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ రమణ ను కలిసి వినతి అక్రిడిటేషన్స్ లో కోత పెడుతూ తీసుకు వచ్చిన జీ.ఓ 252 ను సవరించాలని కోరుతూ, మండలిలో చర్చించాలని ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎల్ రమణకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గురువారం నాడు ఎం ఎల్ ఏ క్వార్టర్స్ లో రవాణా, నాయకులు కలిసి వినతిపత్రం ఇచ్చారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, కోశాధికారి పి. యోగనంద్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బొకేలు వద్దు.. బ్లాంకెట్లు ఇవ్వండి



- చలి నుంచి పేదలను రక్షించవచ్చు : మంత్రి సీతక్క పిలుపు
- నూతన సంవత్సరంలో మానవత్వమే గొప్ప కానుక

హైదరాబాద్ (జనంసాక్షి) : సచివాలయంలో సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ ఆధ్వర్యంలో సెర్ప్ డైరెక్టర్లు, సిబ్బంది మంత్రి సీతక్కను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పూల బొకే కాకుండా తెలంగాణ నేతన్నలు తయారు చేసిన దుప్పటిని మంత్రి సీతక్కకు దివ్య దేవరాజన్ ప్రజెంట్ చేశారు. సెర్ప్ డైరెక్టర్లు, సిబ్బందిని మంత్రి సీతక్క అభినందించారు. అనంతరం ఆమె తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సెర్ప్ డిపార్ట్‌మెంట్ ద్వారా పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని తెలిపారు. నూతన సంవత్సరాన్ని ఆర్భాటాలతో కాకుండా మానవత్వంతో ప్రారంభించాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ఈ సంవత్సరం నుంచి బొకేలు కాకుండా శాలువలు, దుప్పట్లు ఇవ్వాలని సూచించారు. అలా అందే దుప్పట్లు పేద విద్యార్థులు, చలితో వణికే పిల్లలకు ఉపయోగపడతాయని చెప్పారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రికి తెలియజేయగా ఆయన కూడా ఎంతో సంతోషం వ్యక్తం చేశారని వెల్లడించారు. చలికాలంలో నిరాశ్రయులు, వృద్ధులు, కూలీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తుచేస్తూ, బొకేలు క్షణాల్లో వాడుక లేకుండా పోతే ఒక దుప్పటి మాత్రం పేదవాడికి రక్షణగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. "బొకేలు వద్దు? బ్లాంకెట్లు ఇవ్వండి" అంటూ ఆమె పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంలో మానవత్వమే గొప్ప కానుక అని స్పష్టం చేశారు. సెక్రటేరియట్ ముందు శాలువలు, దుప్పట్లు సులభంగా లభించేలా టెస్కో ద్వారా ప్రత్యేక సెంటర్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. పేదల చిరునవ్వే నిజమైన నూతన సంవత్సర శుభాకాంక్ష అని, చిన్న సహాయం కూడా పెద్ద మార్పుకు దారి తీస్తుందని ఆమె అన్నారు.

# భారీగా పెరిగిన ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయలు ధరలు



న్యూఢిల్లీ, జనవరి 1 (జనంసాక్షి) : విమానాల్లో వినియోగించే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరలను ప్రభుత్వరంగ చమురు కంపెనీలు భారీగా తగ్గించాయి. విమానయాన రంగానికి ఊరట కల్పిస్తూ ఏటీఎఫ్ ధరలో 7.3 శాతం మేర కోత పెట్టాయి. అదే సమయంలో కమర్షియల్ సిలిండర్ ధరలను రూ.111 చొప్పున పెంచాయి. నెలవారీ మదింపులో భాగంగా అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా చమురు సంస్థలు ఈ ధరల సవరణ చేపట్టాయి. పెరిగిన ధరలు నేటినుంచే అమల్లోకి రానున్నాయి. ధరల సవరణ తర్వాత దిల్లీలో ఏటీఎఫ్ ధర కిలో లీటరుకు రూ.7,353.75 తగ్గి రూ.92,323.02కి చేరింది. అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లలో వరుసగా మూడుసార్లు ఏటీఎఫ్ ధరలను పెంచుతూ వచ్చాయి. చమురు కంపెనీల తాజా నిర్ణయంతో విమానయాన సంస్థలపై ఆర్థికంగా భారం తగ్గనుంది. విమానాలు నడిపేందుకు అయ్యే మొత్తం ఖర్చులో ఏటీఎఫ్‌దే 40 శాతం వాటా. స్థానిక ట్యాక్సుల కారణంగా ఏటీఎఫ్ ధర దేశంలోని ఒక్కో నగరంలో ఒక్కోలా ఉంటుంది. మరోవైపు 19 కేజీల కమర్షియల్ సిలిండర్ ధరను చమురు కంపెనీలు రూ.111 చొప్పున పెంచాయి. తాజా నిర్ణయంతో దిల్లీలో కమర్షియల్ సిలిండర్ ధర రూ.1,691.50కి చేరింది. గత రెండు నెలలుగా ఈ ధరలను చమురు కంపెనీలు తగ్గించుకుంటూ వచ్చాయి. ధరల పెంపు నిర్ణయంతో హోటళ్లు, రెస్టరంట్లపై భారం పడనుంది. అదే సమయంలో ఇంట్లో వాడే ఎల్పీజీ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పూ లేదు. చివరిసారిగా 2025 ఏప్రిల్‌లో రూ.50 చొప్పున పెంచాయి. అంతర్జాతీయ ధరలు, రూపాయి మారకం విలువ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ఐఓసీ, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం ఏటీఎఫ్, ఎల్పీజీ ధరలను ప్రతినెలా ఒకటో తేదీన సవరిస్తుంటాయి.

# ముంబైలో భారీగా బంగారం స్వాధీనం

- ఇద్దరు విదేశీ మహిళల వద్ద 32.79 కేజీల బంగారం పట్టివేత



ముంబై, జనవరి1 (జనంసాక్షి) : నగరంలోని ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా బంగారాన్ని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. విదేశాల నుంచి వచ్చిన ఇద్దరు మహిళా ప్రయాణికుల నుంచి దాదాపు 32.79 కేజీల బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఈ బంగారం విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.19.15 కోట్లు ఉంటుందని కస్టమ్స్ అధికారులు వివరించారు. ఆఫ్రికన్ దేశాల నుంచి ఈ ఇద్దరు మహిళలు వచ్చారని చెప్పారు. వీరిద్దరు వేర్వేరుగా విదేశాల నుంచి వచ్చారన్నారు. ఛత్రపతి శివాజీ విమానాశ్రయంలో దిగిన వీరు.. తీరు అనుమానాస్పదంగా ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రయాణికులను అదుపులోకి తీసుకుని.. తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. సదరు మహిళల లోదుస్తులతోపాటు లగేజీలో భారీగా బంగారం దాచినట్లు గుర్తించామని కస్టమ్స్ అధికారులు వివరించారు. వీరిద్దరిని అరెస్ట్ చేశామన్నారు. వీరిపై కేసు నమోదు చేసి.. విచారిస్తున్నామని కస్టమ్స్ అధికారులు చెప్పారు.

# పబ్బులపై ఈగిల్ టీమ్‌ల దాడులు

### డ్రగ్స్ వాడిన డిజెల అరెస్ట్

హైదరాబాద్, జనవరి1 (జనంసాక్షి) : భాగ్యనగరంలో డ్రగ్స్ వినియోగంపై ఈగల్ టీమ్ కఠిన చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో పబ్బులపై నిర్వహించిన ఆకస్మిక సోదాల్లో డ్రగ్స్ వినియోగాన్ని గుర్తించారు. సిటీలోని నాలుగు ప్రముఖ పబ్బుల్లో ఈగల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఐదుగురు డీజేలు డ్రగ్స్ తీసుకొని మ్యూజిక్ ఆపరేట్ చేస్తున్నట్లు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. అధికారుల విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. బఫెలో వైల్డ్ వింగ్స్, షెర్లాక్ ఇల్యూషన్, వేవ్ పబ్‌లలో పనిచేస్తున్న డీజేలు డ్రగ్స్ ప్రభావంలో మ్యూజిక్ నిర్వహిస్తున్నారని అధికారులు నిర్ధారించారు. ఈ ఘటనలో శ్రీధర్, డేవిడ్, తన్వీర్ సింగ్, మణిభూషణం, రవికృష్ణ అనే ఐదుగురు డీజేలను పోలీసులు అరెస్ట్ చేశారు. పబ్బుల్లో యువతను ఆకర్షించే విధంగా డీజేలు డ్రగ్స్ వినియోగిస్తూ మ్యూజిక్ ప్లే చేస్తున్నారని తెలిపారు. పబ్బుల సంస్కృతిలో డ్రగ్స్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భాగ్యనగరంలో డ్రగ్స్ రహిత వాతావరణం కల్పించడమే లక్ష్యంగా తమ సోదాలు కొనసాగుతాయని ఈగల్ అధికారులు స్పష్టం చేశారు. పబ్బుల నిర్వాహకుల పాత్రపై కూడా విచారణ చేపడుతున్నట్లు సమాచారం. ఈ ఘటన నేపథ్యంలో నగరంలోని పబ్‌లపై అధికారులు మరింత నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# మనీలాండరింగ్ కేసులో ఇడి దాడులు

- అండర్ అండర్ వరల్డ్ డాన్ ఇందర్జీత్ సింగ్ ఇంట్లో సోదాలు
- భారీగా లెక్క చూపని బంగారం, వజ్రాలు, నగదు పట్టివేత



న్యూఢిల్లీ, జనవరి1 (జనంసాక్షి) : మనీలాండరింగ్ కేసుకు సంబంధించి స్వర్వప్రియ విహార్ ప్రాంతంలో ఉన్న అండర్ వరల్డ్ డాన్ ఇందర్జీత్ సింగ్ యాదవ్, అతని అనుచరుల ఇండ్లపై ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో కళ్లు చెదిరేలా డబ్బులు, బంగారు నగలు బయటపడ్డాయి. లెక్కల్లో చూపించని రూ.5 కోట్ల నగదు, రూ.8 కోట్ల విలువైన బంగారు, వజ్రాలు ఉన్న సూట్‌కేసు, 35 కోట్ల రూపాయల విలువైన ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు అధికారులు. ఈ మొత్తం కలిపి సుమారు రూ.48 కోట్ల రూపాయల వరకు ఉంటుందని ఈడీ తెలిపింది. ప్రస్తుతం అమన్ కుమార్, ఇందర్జీత్ సింగ్ పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. కొంతమంది రాజకీయ నాయకుల అండతో ఇంద్రజీత్ ప్రైవేట్ ౧÷నాన్షియర్లు, బిల్డర్లు, కాంట్రాక్టర్లను బెదిరిస్తూ డబ్బులు కూడబెట్టినట్లు సమాచారం. ఇందర్జీత్ సింగ్ జంఇ కేంద్రంగా కార్యాకలాపాలు కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సోదాల సందర్భం గా డబ్బును లెక్కించడానికి బ్యాంక్ అధికారులు కౌంటింగ్ మిషన్ తెప్పించినట్లు తెలుస్తుంది. సందర్జీత్ యాదవ్, అతని అనుచరులపై హర్యానా, యూపీ రాష్ట్రాల్లో 15 కి పైగా ఎఫ్ఐఆర్ లు నమోదయ్యాయి. అక్రమ ఆయుధాలు కలిగి ఉన్నాడన్న కారణంగా ఆయుధాల చట్టంతో పాటు ఇతర కేసులు నమోదు చేసి, చార్జిషీట్లు కూడా దాఖలు చేశారు అధికారులు. ప్రస్తుతం ఈ డబ్బుల, నగలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పటిష్ట చర్యలు

- ట్రాఫిక్ పోలీసుల విస్తృత ఏర్పాట్లు
- పలువురిపై కేసులు నమోదు



హైదరాబాద్, జనవరి1 (జనంసాక్షి) : సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో 2026నూతన సంవత్సర వేడుకలుఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఇన్సిడెంట్ ఫ్రీ/ యాక్సిడెంట్ ఫ్రీగా ప్రశాంతంగా ముగిశాయి. సైబరాబాద్ పోలీసుల ముందస్తు పకడ్బందీ ప్రణాళికలు, నిరంతర నిఘా, క్షేత్రస్థాయి సమన్వయంతో అమలు చేసిన భద్రతా చర్యల ఫలితంగా నూతన సవత్సర వేడుకలు సజావుగా సాగాయి. డిసెంబర్ 31 న్యూ ఇయర్ సందర్భంగా సైబరాబాద్ సీపీ డాక్టర్ యం. రమేష్ తన కార్యాలయం నుంచే అత్యున్నత స్థాయిలో నేరుగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులకు ఎప్పటికప్పుడు తగు ఆదేశాలు జారీ చేశారు. సైబరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్) డాక్టర్ గజరావు భూపాల్, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ విభాగాలకు చెందిన డీసీపీలు రాత్రంతా క్షేత్రస్థాయిలోనే ఉండి విధులు నిర్వర్తించారు. ట్రాఫిక్ సజావుగా సాగడం, నిబంధనల కట్టుదిట్టమైన అమలు, ప్రజలు సురక్షితంగా వేడుకలు జరుపుకునేలా విస్తృత చర్యలు చేపట్టారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర అనుకోని సంఘటనలు జరగకుండా నివారించేందుకు డిసెంబర్ 31 రాత్రి నుంచి 2026 జనవరి 1 ఉదయం వరకు మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై సైబరాబాద్ పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. సైబరాబాద్ పోలీసులు 55 బృందాలతో నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో మద్యం మత్తులో వాహనాలు నడిపిన 928 మందిని గుర్తించి వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేశారు. వాహనాల వారీగా చూస్తే..మద్యం మత్తులో పట్టుబడిన వారిలో 695 ద్విచక్ర వాహనాలు, 31 మంది త్రిచక్ర వాహనాలు, 199ఫోర్ వీలర్ వాహనాలు, 3 భారీ వాహనాల డ్రైవర్లు ఉన్నారు. నిందితుల డ్రైవింగ్ లైసెన్సులను స్వాధీనం చేసుకుని సంబంధిత ఆర్‌టీఏలకు పంపనున్నట్లు పోలీసులు తెలిపారు. మియాపూర్, ఆర్‌సీ పురం, రాయదుర్గం, గచ్చిబౌలి, కుకట్‌పల్లి, మేడ్చల్, నార్సింగి, రాజేంద్రనగర్, కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా కేసులు నమోదయ్యాయి. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగాసైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల విస్తృత ప్రణాళికలు కారణంగా సైబరాబాద్ పరిధిలో ఎక్కడా పెద్ద రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోలేదని పోలీసులు వెల్లడించారు. న్యూ ఇయర్ సందర్భంగా వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో సైబరాబాద్ పోలీసులు, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులసమన్వయంతో డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి ఉచిత షటిల్ సేవలను ఏర్పాటు చేశారు. సమీప మెట్రో స్టేషన్లు, నిర్దేశిత క్యాబ్ పికప్ పాయింట్లకు ఈ సేవలు అందించడంతో వేడుకల ప్రాంతాల్లో రద్దీ గణనీయంగా తగ్గింది. ఫలితంగా కీలక రహదారి మార్గాల్లో రాత్రి 2 గంటల వరకు ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గింది. మద్యం సేవించి వాహనాలు నడపడంపై 'జీరో టాలరెన్స్' విధానంలో భాగంగాప్రత్యేక దృష్టితో డ్రంక్ డ్రైవింగ్ చర్యలు ఏడాది పొడవునా కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజా భద్రతా దృష్ట్యా రోడ్లపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రమాదకరమైన చర్యలకు దూరంగా ఉండాలని సైబరాబాద్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.



# రెండు తెలుగు రాష్ట్రాలు బాగా అభివృద్ధి చెందాలి

### తిరుమలలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

తిరుమల (జనంసాక్షి) : రెండు తెలుగు రాష్ట్రాలు కూడా బాగా అభివృద్ధి చెందాలని శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్ధించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఉదయం తిరుమల లో కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మీరు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలి ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలి తెలంగాణ రైజింగ్, రాష్ట్రం సుభిక్షంగా, సంతోషంగా ఉండాలి, ఆర్థికంగా బాగా అభివృద్ధి చెందాలని వెంకటేశ్వర స్వామిని వేడుకున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.

# గచ్చిబౌలిలో యువకుడు అనుమానాస్పద మృతి

హైదరాబాద్, జనవరి1 (జనంసాక్షి) : గచ్చిబౌలిలో యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. బుధవారం రాత్రి కొండాపూర్ శ్రీరాం నగర్ కాలనీ నుంచి బోటానికల్ గార్డెన్ వైపు.. పాలపిట్ట పార్క్ సమీపంలోని రహదారిపై శంకర్ (19) అనే యువకుడు నిర్జీవంగా పడి ఉన్నాడు. అదే రహదారిపై వెళ్తున్న వాహనదారులు వెంటనే స్పందించి.. అతడి జేబులోని సెల్ ఫోన్ ద్వారా అతని స్నేహితులకు సమాచారం ఇచ్చారు. స్నేహితులు వెంటనే పాలపిట్ట పార్క్ వద్దకు చేరుకుని శంకర్‌ను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అతడు అప్పటికే మరణించినట్లు వైద్యులు వెల్లడించారు. శంకర్ సోదరుడు పోలీసులను ఆశ్రయించాడు. అతడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శంకర్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని.. పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. పాలపిట్ట పార్క్ సమీపంలో సీసీ ఫుటేజ్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారు. అతడి మృతి గల కారణాలను పోలీసులు అన్వేషిస్తున్నారు. మృతుడు శంకర్.. నగరంలోని ఒక ప్రైవేట్ కాలేజీలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నట్లు పోలీసులు గుర్తించారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370